నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
శనివారం 06-12-2025 పేజీలు : 27





# నేడే భారత్-దక్షిణాఫ్రికా మధ్య
# ఉత్కంఠ పోరు

● విశాఖ వేదికగా క్రికెట్ సందడి
● ఇరుజట్ల మధ్య వార్
● అమీ తుమీ తేల్చుకునేందుకు సిద్ధమవుతున్న జట్లు
● భారత్ కు కలిసి రానున్న విశాఖ గ్రౌండ్
● గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సౌత్ ఆఫ్రికా
● హాట్ కేకుల్లా అమ్ముడుపోయిన టిక్కెట్లు
● సిపి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు



2వ పేజీలో

## చీటింగ్ కేసులో స్నేహ మ్యాక్స్ ప్రతినిధుల అరెస్టు..



- సొసైటీ పేరుతో భారీ మోసం
- మాయ మాటలతో బాధితులకు శఠగోపం
- మోసపోయిన 2,504 మంది డిపాజిటర్లు..!
- సిపి ఆదేశాలతో వేగవంతమైన దర్యాప్తు
- ఎట్టకేలకు నిందితులకు అరదండలు

3వ పేజీలో

## భీమిలి హై స్కూల్ లో
## గంటా ఆగ్రహం..!

⇨ ఎస్.ఎం.సి. చైర్మన్ ను మార్చండి: గంటా
⇨ పిల్లల విషయంలో ఇంత బాధ్యతా రాహిత్యమా?



6వ పేజీలో

## గెడ్డ ను మింగేసిన మహా ఘనుడు..?

■ ఋషి కొండ ఓమివారి పాలెం లో వెలుగు చూసిన బాగోతం ■ ప్రభుత్వ గెడ్డ వాగు లో అక్రమ నిర్మాణం ■ పుష్కలంగాటౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలు ■ జీవీఎంసీ నియమ నిబంధనల కు తూట్లు ■ జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారుల కు డబ్బులు ఇస్తే చాలు.. ■ 8 వార్డు లో కొనసాగుతున్న అడ్డగోలు నిర్మాణాలు ■ గడ్డవాగు ను మింగేసిన అక్రమ దారుడు అనుమతులు లేకుండా అనధికార నిర్మాణం ■ చోద్యం చూస్తూ కూర్చున్న సిసిపి, ఏసిపి..!



6 లో

## నేడు స్థాయి సంఘ సమావేశం

– 257 అంశాలతో అజెండా – పలు అభివృద్ధి పనులతో పాటు రెవెన్యూ, పబ్లిక్ హెల్త్ అంశాలు

విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్: జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం శనివారం జరగనుంది. మేయర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జీవీఎంసీ ప్రధాన కార్యాలయ స్థాయి సంఘ సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. ఇందులో చర్చించి ఆమోదించేందుకు 257 అంశాలతో అజెండాను తయారు చేశారు.వీటిలో పలు అభివృద్ధిపనులతో పాటు సర్వీస్, రెవెన్యూ, పబ్లిక్ హెల్త్ అంశాలు ఉన్నాయి.

# నేడు భారత్ - దక్షిణాఫ్రికా మధ్య ఉత్కంఠ పోరు...

**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా ఆఖరి సమరానికి సిద్ధమైంది.శనివారం సాగర తీరం విశాఖ వేదికగా జరిగే డిసైడర్ మ్యాచ్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. రాంచీలో గెలిచి రాయ్‌పూర్‌లో ఓడిన భారత్.. వైజాగ్‌లో మళ్లీ విజయఢంకా మోగించాలని భావిస్తోంది.రెండో వన్డేలో 358 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయిన భారత్.. తప్పిదాలపై ఫోకస్ పెట్టింది.ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఖరి మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది.మరోవైపు తొలి వన్డేలో తృటిలో చేజారిన విజయాన్ని రెండో వన్డేలో సౌతాఫ్రికా అందిపుచ్చుకుంది. ప్రణాళికపరంగా ఆడి సిరీస్ రేసులో నిలిచింది. ఆఖరి వన్డేలోనూ సమష్టి ప్రదర్శనతో విజయం సాధించి టీమిండియాకు మరో పీడకలను మిగల్చాలనే పట్టుదలతో సఫారీ టీమ్ ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లన్నీ అమ్ముడయ్యాయి. ఆఖరి వన్డేలోనూ టీమిండియా తుది జట్టులో మార్పులు చేసే అవకాశం లేదు. శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ అందుకున్నాడు. అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. దాంతో రిషభ్ పంత్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాలను యశస్వి జైస్వాల్ జైస్వాల్ చెలరేగాల్సి ఉంది. రుతురాజ్ కూడా తన జోరును కొనసాగిస్తే భారత్‌కు తిరుగుండదు. తెలుగు తేజం, లోకల్ భాయ్ నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం ఇస్తారా లేక బెంచ్‌కే పరిమితం చేస్తారా? అనేది చూడాలి. ఒకవేళ నితీష్ ఆడించాలనుకుంటే వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడుతుంది.తొలి రెండు వన్డేల్లో సుందర్ అంచనాలను అందుకోలేకపోయాడు. కేఎల్ రాహుల్





అందిపుచ్చుకోలేకపోయాడు.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు.అయితే మూడో వన్డేలో అతనికి ఆఖరి అవకాశం దక్కనుంది.ఒకవేళ జైస్వాల్‌ను తప్పించాలనుకుంటే రుతురాజ్ గైక్వాడ్‌ను ఓపెనర్‌గా ఆడించాల్సి ఉంటుంది. ఆ సాహసం గంభీర్ చేయకపోవచ్చు. ఇప్పటికే బ్యాటింగ్ ఆర్డర్‌లో చేసిన ప్రయోగాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విరాట్ కోహ్లీ సూపర్ ఫామ్‌లో ఉండగా.. రోహిత్ శర్మ, సూపర్ ఫామ్‌లో ఉండగా.. రవీంద్ర జడేజా ఫినిషర్ పాత్ర పోషించాల్సి ఉంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ సత్తా చాటాలి. రెండో వన్డేలో విఫలమైన భారత పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా , ప్రసిధ్ కృష్ణ మెరుగ్గా బౌలింగ్ చేయాలి. ఫీల్డింగ్ కూడా మెరుగుపడాలి. అప్పుడే భారత్‌కు విజయం సాధ్యమవుతుంది. ఇదిలా ఉండగా మూడో వన్డే కోసం క్షణాల్లో టికెట్ల అమ్మకాలు పూర్తయ్యాయి. రోహిత్ - కోహ్లీ కాంబో కోసం ప్రేక్షకులు వేచి చూస్తున్నారు.కోహ్లీ వరుస సెంచరీలతో విశాఖ వన్డే పై అంచనాలు పెరుగుతున్నాయి.



విశాఖ కోహ్లీకి కలిసొచ్చే గ్రౌండ్. మంచి రికార్డులు ఉన్నాయి. కాగా, రెండు జట్లు ప్రాక్టీసు మొదలు పెట్టాయి. సిరీస్ డిసైడర్ గా నిలిచే మ్యాచ్ కావటంతో మరింతగా ఆసక్తి నెలకొంది. సాగర తీరాన మరోసారి బౌండరీల హోరు ఖాయంగా కనిపిస్తోంది. ఇక, ఈ మ్యాచ్ కోసం టీమిండియాలో ముగ్గురిని తప్పించి.. వారి స్థానంలో మరో ముగ్గురికి అవకాశం దక్కనుంది.విశాఖ కేంద్రంగా శనివారం జరిగే భారత్ - సౌతాఫ్రికా మ్యాచ్ కు భారీ స్పందన కనిపిస్తోంది. భారత్ స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలో దిగుతుండడంతో స్టేడియం కిక్కిరిసిపోనుంది. ఇక ఈ క్రమంలోనే ఈ మ్యాచ్?కు టికెట్లు హాట్? కేకుల్లా అమ్ముడయ్యాయి. సాధారణంగా భారత్?లో క్రికెట్ మ్యాచ్?కు ఉండే క్రేజ్ వేరు. అందులోనూ విరాట్ కోహ్లీ అడుతున్నాడంటే మ్యాచ్ స్టేడియంలో చూడాల్సిందే అని అనుకునే ఫ్యాన్స్ వేలల్లో ఉంటారు. అలాగే చిన్న బ్రేక్ తర్వాత విరాట్ ఈ సిరీస్?లో ఆడుతున్నాడు. తొలి రెండు వన్డేల్లోనూ రెండు సెంచరీలు బాది ఊపుమీద కనిపిస్తున్నాడు. దీంతో విశాఖ వన్డేకు భారీ క్రేజ్ ఏర్పడింది. రాంచి వన్డేలో విరాట్ సెంచరీ బాదిన తర్వాత టికెట్ అమ్మాకాల్లో జోరు పెరిగింది. అయితే ఈ మ్యాచ్ కు సంబంధించి టికెట్లను ఏసీఏ పలు విడతల్లో టికెట్ అమ్మకాలు జరిపింది. ఈ నేపథ్యంలోనే నవంబర్ 28న తొలి విడతగా టికెట్ సేల్ ప్రారంభించింది. అయితే ఈ విడతలో టికెట్ అమ్మకాలు అనుకున్న స్థాయిలో జరగలేదట. చాలా వరకు మిగిలిపోయాయట. అయితే నవంబర్ 30న రాంచీలో విరాట్ సెంచరీతో అదరగొట్టిన తర్వాత, విశాఖ వన్డే టికెట్ సేల్స్ జోరు పెరిగింది.డిసెంబర్ 1, 03న మరోసారి ఆన్?లైన్?లో టికెట్లు విక్రయానికి అందుబాటులోకి రాగా, అప్పుడు నిమిషాల్లోనే అన్ని అమ్ముడయ్యాయి. నిమిషాల్లో సోల్డ్ ఔట్ అయినట్లు తెలిపారు. ఇందులో రూ.1200 నుంచి రూ.18000 వేల రేంజ్?లో టికెట్లు ఉన్నాయి. ఈ గ్రౌండ్ లో కోహ్లీ ఇప్పటిదాకా 7 వన్డే మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 97.83 యావరేజ్?తో విరాట్ మూడు సెంచరీ నమోదు చేశాడు. వాటితోపాటు ఓ మ్యాచ్?లో 99 పరుగులు, ఇంకొక వన్డేలో 65 రన్స్ స్కోర్ చేశాడు. దీంతో.. ఇప్పుడు రో- కో మేనియా తో మ్యాచ్ కోసం అభిమానులు వేచి చూస్తున్నారు. కాగా, తొలి రెండు మ్యాచ్ ల్లో విఫలమైన జైశ్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్ ను తప్పించి వారి స్థానంలో జురెల్, నితీష్, తిలక్‌ను తీసుకోనున్నట్లు తెలుస్తుంది.



## భారీ బందోబస్తు ఏర్పాట్లు..
## - సిపి డా.శంఖబ్రత బాగ్చి

ఏ.సి.ఎ-వీ.డీ.సీ.ఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇండియా - సౌతాఫ్రికా దేశాల మధ్య 3 వ వన్ డే క్రికెట్ మ్యాచ్ జరగనున్న సందర్భంగా విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి అధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.క్రీడాకారులు వచ్చే ఎయిర్పోర్ట్ వద్ద నుండి ఇరు జట్లు బస చేయు హెూటళ్ల వద్ద, వారు నగరంలో ప్రయాణించు ప్రతీ మార్గాల వద్దా నిరంతర ఏ.ఎస్.సి, ఏ.సి, ఆర్.ఓ.పి లతో తనిఖీలు నిర్వహిస్తూ, రూట్ బందో బస్తులతో పటిష్ట భద్రత కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు.ఎటువంటి అపశ్రుతులూ జరగకుండా స్టేడియం చుట్టూ బారికేడింగ్ ఏర్పాటు చేసి,స్టేడియంలోనికి వెళ్లే అన్ని గేట్ల వద్దా ఏసిపి స్థాయి అధికారులను నియమించి,ప్రతి ఒక్కరినీ తనిఖీ చేస్తూ, వారి టికెట్స్ ను పరిశీలించి, ఎటువంటి గుంపులూ ఏర్పడకుండా క్యూ లైన్ నందు లోపలకి ప్రవేసించే ఏర్పాట్లు చేయడం జరిగింది..స్టేడియం వద్ద మూడు అంచల భద్రతతో పలు సెక్టార్లు గా విభజించి స్టేడియం లోపలా, వెలుపలా, చుట్టూ ఉన్న బహుళ అంతస్థుల పైన, రూఫ్ టాప్ లపైన పూర్తి భద్రత ఏర్పాటు చేసి, జన సామర్ధ్యం ఎక్కువుగా ఉండే ప్రతి చోటా ఎటువంటి అవాంతరాలు లేకుండా బందో బస్తు ఏర్పాట్లు చేశారు.సుమారు 10 గంటల పై సమయం జరిగే ఈ అంతర్జాతీయ వన్ డే క్రికెట్ మ్యాచ్ నకు సుమారు 1500 మంది అధికారులు, సిబ్బందితో పూర్తి భద్రత, పర్యవేక్షణతో బందోబస్తూ ఏర్పాటు చేశారు.మ్యాచ్ జరుగుతున్న సమయం లో స్టేడియం నందు ఎటువంటి దొంగతనాలు ఇతర అపశృతులు లేకుండా ఉండేందుకు క్రైమ్ సిబ్బందితో పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది, మ్యాచ్ సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ నిలిచిపోకుండా పూర్తి ఎర్పాట్లు చేయడమైనది.మ్యాచ్ టిక్కెట్ పై వారు వెళ్ళవలసిన స్టాండ్ , గేట్ నెంబర్లు, టికెట్ యొక్క డినామినేషన్, సీట్ నెంబరు ఉంటుంది. వాటి ఆధారంగా ప్రేక్షకులు వారి వారి స్థానాలకు వెళ్ళవలెను.మ్యాచ్ సందర్భంగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కలర్ జెరాక్స్ తీసిన టిక్కెట్స్ ను అమ్మి మోసగిస్తారు. అటువంటి గుర్తు తెలియని వ్యక్తులు వద్ద కలర్ జెరాక్స్ తీసిన టిక్కెట్స్ కొనుక్కుని మోసపోవద్దని మనవి చేస్తున్నారు.మ్యాచ్ సందర్భంగా బయట నుండి తీసుకువచ్చే ఎటువంటి తినుబండారాలు , వాటర్ బాటిల్స్ స్టేడియంలో కి అనుమతించబడవని తెలిపారు. ప్రేక్షకులుకు కావాల్సిన తినుబండారాలు, వాటర్ బాటిల్స్ స్టేడియంలో లభ్యమవుతాయన్నారు.స్టేడియం మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, ప్రేక్షకులు ఎవరైనా ఎటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా, పరిధి దాటి ఆటగాళ్లతో సెల్ఫీలు తీసుకున్నా, సెల్ఫీలు తీసుకోవటానికి ప్రయత్నించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని వెల్లడించారు.క్రికెట్ మ్యాచ్ వేళలు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 11 గంటల వరకు ఉంటుందన్నారు. ప్రేక్షకులు సుమారు మూడు గంటల ముందు నుండి స్టేడియం లోకి అనుమతించబడతారని చెప్పారు.నగర ప్రజలు, మ్యాచ్ ను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులు పోలీసు వారికి సహకరించాలని, మ్యాచ్ వీక్షించడానికి సరైన టికెట్స్ లేదా ఎంట్రీ పాస్ కలిగి ఉండి మాత్రమే రావాలని, తమ టికెట్స్ తో తమకు నిర్దేశించిన గేట్ల ద్వారా రెండు గంటల ముందుగా స్టేడియంలోనికి ప్రవేశించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com



## ఎంపిపిఎస్ పాఠశాలలో మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్

**– ప్రధానోపాధ్యాయుడు బి హెచ్ రామకృష్ణ**



**ఆరిలోవ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని నిర్వహించిన మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగ్ పదో వార్డులో గల ఎస్. జి. నగర్ లో ఉన్న ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బిహెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తకాలజ్ఞానంతో పాటు, దేశభక్తిని, సమాజం పట్ల గౌరవాన్ని క్రమశిక్షణ గా మెలగాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయనతోపాటు ఉపాధ్యాయులు త్రివేణి, డి దుర్గా, కె ఎస్ కృష్ణ, వివిఎస్ జయ, అరుణ, దేవి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కు విశేష స్పందన

**– తూర్పు డాక్టర్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు**



**ఆరిలోవ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ ప్రైవేటీపరం చేయడానికి వ్యతిరేకిస్తూ 13 వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్, 17 వ బూత్ కన్వీనర్, తూర్పు నియోజకవర్గ డాక్టర్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు సారథ్యంలో ఇంటింటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ ఎర్ని దుర్గ నగర్ లో నిర్వహించారు. వారితో పాటు బూత్ కన్వీ నర్ అధ్యక్షుడు ప్రసంగి వాసు బూత్ కన్వీనర్, పిట్ట మహేష్, బీసీ విభాగం అధ్యక్షుడు బేత దుర్గారావు, వార్డు పరిశీలకులు శ్రీనివాస్ పాత్రుడు, స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీ బెహరా జగదీష్, అనిల్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి 2వ వార్డులో కోటి సంతకాలు కార్యక్రమం లో సిరమ్మ



**పద్మనాభం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఈ రోజు భీమిలి నియోజకవర్గం, తగరపువలస మూడు కోవెల దరి అనీల్ నీరు కొండ పోవు రహదారి వద్ద భీమిలి 2 వ వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర రెడ్డి అధ్వర్యంలో జరుగు కోటి సంతకాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తన తండ్రి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య , వైద్యం ప్రజలకనీస హక్కు అని , ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని అన్నారు. మెడికల్ కాలేజీలకు వ్యతి రేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజు,,జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బింగీ హరికిరణ్ రెడ్డి ,,వార్డు ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, భీమిలి నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి,, చెట్ల ఎల్లయ్య రెడ్డి,, గుండాసి మధు నాయుడు,,కదిరి ఏళ్ళజీ ,ఆర్.ప్రభాకర్ నాయుడు,,చిల్ల సూర్యనారాయణ రెడ్డి,, తేడ్లపు అప్పలరాజు, తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.వైసీపీ ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు, కార్య కర్తలు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మ్యాచ్ ఏర్పాట్లు పరిశీలించిన ఏసీఏ

**సీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్..సెక్రటరీ సానా సతీష్**

- **బద్రత పై పోలీసు అధికారులతో సమీక్ష**
- **మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు**





**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

నేడు విశాఖ వేదికగా జరగనున్న భారత్ – సౌతాఫ్రికా మధ్య మూడో వన్డే ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా క్రికెట్ మ్యాచ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో పూర్తి చేయటం జరిగిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ తెలిపారు. శనివారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే మ్యాచ్ కి సంబంధించిన ఏర్పాట్లును ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, వైస్ ప్రెసిడెంట్ , ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, , ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రే, ఏసీఏ సి.ఎ.వో జై కిషన్ లతో శుక్రవారం సాయంత్రం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. స్టేడియం మొత్తం తిరిగి ఏర్పాట్లు ను స్వయంగా సమీక్షించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత పరంగా తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకోవటంతో పాటు తగు సూచనలు, సలహాలు అందించారు. స్టేడియం లోపల, వెలుపల ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రేక్షకులకు అవసరమైన తాగునీరు, శౌచాలయాలు, వైద్య సౌకర్యాలతోపాటు అగ్నిమాపక భద్రత వంటి కనీస వసతులు సరిగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. వీఐపీ, వీవీఐపీ గ్యాలరీలు, ప్రముఖుల రాకపోకలు, వారి భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. మ్యాచ్ నిర్వహణలో పాల్గొనే ఏసీఏ సిబ్బంది, ఇతర ఏజెన్సీలు , పోలీసు యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయం ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన పోలీసు భద్రత విశాఖపట్నంలో జరగనున్న క్రికెట్ మ్యాచ్‌ను విజయవంతంగా, ఒక పండగ వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ సమగ్ర ఏర్పాట్లు మ్యాచ్‌ను చూసేందుకు వచ్చే వేలాది మంది క్రీడాభిమానులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన అనుభవాన్ని అందిస్తాయని స్పష్టం చేశారు. అన్ని శాఖ అధికారులు విజయవంతం చేయాలని కోరారు.

# చీటింగ్ కేసులో స్నేహ మ్యాక్స్ ప్రతినిధుల అరెస్టు..

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

స్నేహ మ్యాక్స్ భారీ ఆర్థిక మోసాన్ని విశాఖ సిటీ పోలీసులు ఛేదించారని డీసీపీ –1 మణికంఠ తెలిపారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కేసులో ప్రధాన నిందితులను అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈకేసు లో పోలీసులు "స్నేహా మ్యాక్స్( స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్)కి సంబంధించిన బినామీ సంస్థల పేరిట నిర్వహించబడిన భారీ ఆర్థిక మోసాన్ని కనుగొనడం జరిగిందన్నారు. యాజమాన్యం అధిక వడ్డీ ఇస్తామని హామీ ఇవ్వడం ద్వారా ప్రజల నుండి డిపాజిట్లు సేకరించి, ఆ మొత్తాలను వ్యక్తిగత ప్రయోజనాలకు, బినామీ కంపెనీలకు మళ్లించి, విశాఖపట్నం , ఇతర జిల్లాల్లో విస్తారంగా స్థిరాస్తులు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ప్రధాన బాధితులు ఎస్సీ, ఎస్టీ సమాజ సభ్యులు, ఇతర మధ్యతరగతి డిపాజిటర్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలు, పే బ్యాక్ టు సొసైటీ నినాదం నమ్మి తమ జీవన పొదుపులను పెట్టుబడి చేస్తారని చెప్పారు. డిపాజిటర్ల నుండి వచ్చిన వేర్వేరు ఫిర్యాదుల ఆధారంగా, స్నేహా మ్యాక్స్ యాజమాన్యం, సంబంధిత సంస్థలపై విశాఖపట్నం నగరంలోని వేర్వేరు పోలీస్ స్టేషన్లలో అనేక ఎఫ్ ఐ ఆర్ లు నమోదు అయ్యావని పేర్కొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలు ప్రచారం చేస్తూ, అధిక వడ్డీ వాగ్దానాలు చేసి, ముఖ్యంగా ఎస్సీ సభ్యులను ఏజెంట్లు , సిబ్బంది ద్వారా పెట్టుబడులకు ప్రోత్సహించారని వెల్లడించారు. కానీ, ఆ డిపాజిట్లను సహకార ప్రయోజనాల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలు, బినామీ పెట్టుబడులు, అక్రమ ఆస్తుల కొనుగోలుకు మళ్లించారని నిర్ధారించారు. విచారణ నివేదిక ప్రకారం స్నేహ మ్యాక్స్ కి మొత్తం 2,504 మంది డిపాజిటర్లు ఉన్నారన్నారు. చెల్లించవలసిన మొత్తం డిపాజిట్లు: రూ. 55. 10 కోట్లు గా గుర్తించామన్నారు. అక్రమ రుణాలు, నిబంధనలకు వ్యతిరేకంగా నిధులను మళ్లించడం కారణంగా విశాఖపట్నం మ్యాక్స్ ఖాతాల నుండి హైదరాబాద్, పన్నూరు మ్యాక్స్ ఖాతాలకు అలాగే అనేక బినామీ సంస్థలకు సుమారు రూ. 56. 10 కోట్లు మళ్లించబడినట్లు బయటపడిందన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కటికల శివ భాగ్యరావు,అధ్యక్షురాలు కె. స్వర్ణలత,వారి కుమారులు కె. శ్రీకాంత్, కె. క్రాంతి కుమార్ అలాగే డైరెక్టర్లు,సీఈఓ. పున్నారావు లు ప్రధాన నిందితులుగా పేర్కొన్నారు. ప్రుధ్వి కన్స్ట్రక్షన్స్, యునైటెడ్ పబ్లికేషన్స్, స్నేహ ప్రియా ఫైనాన్షియల్ సర్వీసెస్,వీటిని ఎస్. ధనుంజయ శరత్, గుమ్మడి మనోరంజన్ ఇతర బినామి లు గా నిర్వహించారని చెప్పారు.

# దేవాదాయ శాఖ అధికారిపై ఏసీబీ కేసు

ANTI-CORRUPTION BUREAU

**విశాఖ సిటీ, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో వరసపెట్టి అవినీతి అధికారుల కు ఏసీబీ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. అనేకమంది ఎసిబి వలలో చిక్కుతున్నా అవినీతి అధికారుల్లో మార్పు కనబడటం లేదు. అందుకలదు ఇందులేదని సందేహా వలదు ఎందెందు వెతికినా అందెనెందు కలదని. మొన్న రెవెన్యూ... నిన్న సివిల్ సప్లై... నేడు దేవాదాయశాఖ ఇలా ఒకటేంటి ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి నిలయాలుగా మారిపోతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో వేల రూపాయలు జీతం తీసుకొని కూడా వారి ఆలోచన తప్పుదారి పడుతుంది. ఈ కోవకు చెందిన వారే శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఈవో పి వి వి సత్యనారాయణ మరొక ఆరుగురి సిబ్బంది. వీరి అవినీతిపై విచారణ జరిపిన అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. వీరిపై గతం నుండి వీరిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ టి చంద్రకుమార్ అభియోగదారులపై విచారణ చేసి అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదుకు ఎసిబి అధికారులకు సిఫార్సు చేశారు. అవినీతికి పాల్పడిన పీవీవి సత్య నారాయణ మరో ఆరుగురు ఉదోగులపై ఏసీబీ కేసు నమోదు నేపథ్యంలో దేవాదాయ శాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్ వారిపై శాఖ పరమైన చర్యలకు ఉపక్రమించారు.




## నెల్లిమర్ల పోలీసు స్టేషన్ పరిధిని విభజించే సూచిక బోర్డులు ఏర్పాటు



**నెల్లిమర్ల, డిసెంబరు 5, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల పోలీసుస్టేషన్ పరిధిని విభజించే సూచిక బోర్డులను గురువారం ఎస్ఐ బి.గణేష్ ఏర్పాటు చేశారు. విజయనగరం టూటౌన్ పరిధిని విభజించే సూచిక బోర్డును వేణుగోపాలపురం కాలనీ వద్ద, గుర్ల పోలీసు స్టేషన్ పరిధిని విభజించే సూచిక బోర్డును మొయిద నారాయణ పట్నం బ్రిడ్జి వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. అలాగే విజయనగరం రూరల్ స్టేషన్ పరిధిని విభజించే సూచిక బోర్డు కొండ వెలగాడలో, శ్రీకాకుళం జిల్లా రణస్థలం పోలీసు స్టేషన్ పరిధిని విభజించే సూచిక బోర్డు వల్లూరు వద్ద ఏర్పాటు చేశారు.

## కూటమి నేతలారా!! ఇది విన్నారా!!!

# నగర పాలక సంస్థలో చిత్ర విచిత్రం

- కార్యాలయంలో ఇన్ ఫార్మర్లు
- ఆ కార్పొరేటర్ ఆజ్ఞ లేనిదే ఫైలు కదలదు
- ఎమ్మెల్యే, మంత్రి ఉన్నా.. లేనట్లేనని.. నగర ప్రజల ఆవేదన




**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 5: మేజర్ న్యూస్ :** ఓ మాజీ ఎమ్మెల్యేకి ముఖ్య అనుచరుడు ఆయన. నగర పాలక సంస్థలో కీలకనేత. వార్డుస్థాయి నాయకుడైనప్పటికీ, అన్ని సెక్షన్ లను తన గుప్పిట్లో పెట్టుకొని పెత్తనం చెలాయించే సమర్ధుడు. అందరూ ఆయన నీడ కింద పని చేయాల్సిందే. ఏ పని జరగాలన్నా , చేయాలన్నా, ఏ ఫైలు కదలన్నా, కావాలన్నా ఆయన అనుమతి ఉండాల్సిందే. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆయన హవా కొనసాగించాల్సిందే. కొన్ని సందరాల్లో అధికారులకు, ఉద్యోగులకు ఆయనే దిశానిర్దేశం చేస్తాడు. మాట వినకపోతే పదునైన హెచ్చరికలతో బెదిరిస్తాడు. తాను అనుకున్న విధంగానే కూటమి నేతలను నగర పాలక సంస్థ కార్యాలయానికి రాకుండా కట్టడి చేయడంలో సఫలీకృతులయ్యాడు. ఇదెక్కడో రాయలసీమ జిల్లాల్లో జరుగుతున్న తతంగం కాదు. విజయనగరం జిల్లా కేంద్రంలో నగర పాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారం. ఇంత జరుగుతున్నా కూటమి నేతలకు చీమ కుట్టినట్టైనా లేదు. టీడీపీ, జనసేన, బిజెపి నేతలు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏం జరుగుతుందో పట్టించుకోవడం లేదు. గత అయిదేళ్లలో భ్రష్టుపట్టిన నగర పాలన కూటమి ప్రభుత్వంలోనైనా మహర్ధశ పడుతుందని ఆశించిన నగరవాసులకు నిరాశే ఎదురవుతోంది. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏం జరుగుతుందో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు తొంగి చూడటం లేదు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఉన్నా.. లేనట్లేనని.. నగరవాసులు చెప్పుకుంటున్నారు. దీంతో ఆ కార్పొరేటర్ హవాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, జూనియర్ అసిస్టెంట్లను ఇన్ ఫార్మర్లుగా పెట్టుకున్నారు .కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలను ఎప్పటికప్పుడు ఆయనకు ఇన్ ఫార్మర్లు చేరవేస్తుంటారు. ఉద్యోగం కన్నా కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలపైనే వారు ఎక్కువగా ద ృష్టి పెడుతున్నారు. అంతేకాకుండా ఆ నేత అండదండలతో కార్యాలయాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని కొంతమంది ఉద్యోగులు బరితెగింపుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో ఉన్న వీరి వెనుక ఆ కీలక నేత సపోర్ట్ ఉందనేది కాదనలేని నిజం.

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

### – ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**నెల్లిమర్ల, డిసెంబరు 5, మేజర్ న్యూస్ :** విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు వెల్లడించారు. మండలంలోని సతివాడ మోడల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్కి ఆయన ముఖ్య అదితిగా హాజరయ్యారు. కార్యక్రమానికి టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ హాజరయ్యారు. బంగార్రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇవ్వడానికి చర్యలు చేపడుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.పద్మావతి, పేరెంట్స్ కమిటీ చైర్మెన్, సభ్యులు పాల్గొన్నారు.

## అద్వితీయం కలశ జ్యోతి మహోత్సవం



**భోగాపురం, డిసెంబర్ 5: మేజర్ న్యూస్ :** అద్వితీయం.. అనర్వచనీయం కళశజ్యోతి మహోత్సవం. భోగాపురం మండలం ఆర్.అండ్ ఆర్.కాలనీ బొల్లింకల పాలెంలో కనకదుర్గ అమ్మవారి కలశజ్యోతి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుభవాని మునకాల చంద్రరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భవానీలు, భక్తులు జ్యోతులు సమర్పిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందారు. గురు భవానీలు కొయ్య ఎర్రయ్య రెడ్డి, పులపాల మల్లేశ్వరరావు, బైరెడ్డి దుర్గయ్య రెడ్డి, గొర్రెల గణేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్త్ సమ్మిట్కి హాజరైన కిమిడి నాగార్జున



**చీపురుపల్లి డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్లో నిర్వహిస్తున్న ఎర్త్ సమ్మిట్ 2025 కార్యక్రమంలో శుక్రవారం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సాంకేతికత, నూతన ఆర్థిక పరిష్కారాలపై దృష్టి సారిస్తూ, నాబార్డ్ ఐఏఎమ్ఏఐ తో కలిసి గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్లో నిర్వహిస్తున్న 'ఎర్త్ సమ్మిట్ 2025- ఎంపవరింగ్ అగ్రికల్చర్, రూరల్ టెక్ అండ్ హ్యూమానిటీ'లో నాగార్జున పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగంలో మరింత రాణించాలి



**పూసపాటిరేగ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసమే కాకుండా వ్యాపార రంగాల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని కోనాడ కూడలి క్యాబ్ ఫ్యాషన్స్ వస్త్ర దుకాణాన్ని ఎమ్మెల్యే లోకం నాగమాధవి చేతులు మీదుగా శుక్రవారం ప్రారంభించారు. యువత వస్త్ర వ్యాపారానికి ముందుకు రావడంపై ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యువత ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా వివిధ వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. ఎంతోమంది వివిధ వ్యాపారాల్లో స్థిరపడడమే కాకుండా ఆర్థికంగా వ్యాపార రంగాల్లో ఎదిగిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వస్త్రారా వ్యాపారాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించగా, వస్త్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా కొనుగోలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు కోట్ల రఘు, జన సైనికులు పాల్గొన్నారు.

## అనధికారిక లేఅవుట్లు, భవనాల క్రమబద్ధీకరణపై విస్తృత ప్రచారం చేయండి

### నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆదేశం






**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** అనధికార లేఅవుట్లు, భవనాల క్రమబద్ధీకరణ పథకం పట్ల ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్,ప్రణాళిక కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కార్యాలయంలో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయనగరం బొబ్బిలి నుండి వచ్చిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్తో క్రమబద్ధీకరణ పథకం అవసరాన్ని, ఆవశ్యకతను వివరించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ చామంతి లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ సందేహాలను నివృత్తి చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ భవన, లేఔట్లు క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రణాళిక కార్యదర్శులు, సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ మరింత కృషి చేయాలని చెప్పారు. ఎల్.ఆర్.ఎస్., బి.పి.ఎస్ దరఖాస్తులు ఎక్కువగా వచ్చే విధంగా చూడాలన్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా) ప్రణాళిక అధికారి వాణి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణి, డిటిసిపిఓ నాగలత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, డిసెంబర్ 05 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరపున 7 వరాలను ప్రకటించింది. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి చీమల రాంబాబు , బొబ్బిలి నియోజకవర్గ దివ్యాంగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలి

## - ఎమ్మెల్యే రాజు



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** వడ్డాదిలో శ్రీ కేఏడి జడ్పీ హైస్కూల్ ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు హామీ ఇచ్చారు. హెచ్ఎం ప్రసన్న కళ అధ్యక్షతన శుక్రవారం హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. హైస్కూల్లో మరుగుదొడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం విద్యాసాయం అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికపై దృష్టి సారించాలి అన్నారు. తాను కూడా చోడవరంలోని ప్రభుత్వ పాఠశాలలో నేలపై కూర్చుని చదువుకున్నానని గుర్తు చేస్తారు. వడ్డాది హైస్కూల్లో వచ్చే ఏడాదికి మెరుగైన ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, పద్య పఠనం, సందేశాలు, ఇంగ్లీష్ స్పీచ్ అందరినీ అలరించాయి. హెచ్ఎం ప్రసన్న కళ హైస్కూల్ ప్రగతిని వివరించారు. ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ, సర్పంచ్ కోరుకొండ కామ లక్ష్మి, వైస్ ఎంపిపి దొండా లలిత, హైస్కూల్ స్థల దాత కుమారుడు కోవెల జనార్ధనరావు, ఎంపీటీసీలు ఇంటి అప్పారావు, కోరుకొండ లీలావతి, ఎండిఓ శివప్రసాద్, ఎంఈఓలు పి.గీత, బుద్ద కాశీ, ఎస్సై ఏ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని 62 ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పండుగ వాతావరణంలో తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించారు.

# లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలసిన లోతుగెడ్డ



**కొత్తూరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం పర్యటన కు గురువారం విచ్చేసిన విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు దేశం నేతమరియు మండల పరిషత్ వైస్ ప్రసిడెంట్ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిశారు. లోకేష్ తో తులసి కి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పరిచయం చేశారు.

# మత్స్యకారులకు ప్రభుత్వం 50 కేజీల బియ్యం మంజూరు

**- మొంథా తుఫాన్ కారణంగా వేటకి వెళ్లని మత్స్యకారులకు చేయూత**

**- మత్స్యకారుల వినతికి స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు**

**- 4030 మంది కుటుంబాలకు ప్రయోజనం**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా ప్రభుత్వం "వేటకు వెళ్లరాదని ప్రకటించడంతో మత్స్యకారులు 5రోజులు పాటు వేటకు వెళ్లలేదు, జీవన భృతిని ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించింది. దీనితో వారందరికీ 50 కేజీల బియ్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అయితే అర్హత ఉన్న వారు, జాబితాలో లేని వారికి కూడా ఇవ్వాలని వారంతా గౌరవ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు గారికి వినతని అందజేశారు. మంత్రి స్పందించి అర్హులందరికీ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీనితో నియోజకవర్గంలో 11 మత్స్యకార గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. 4030 మంది కుటుంబాలకు లబ్ధిదారులకు చేకూరుతుందని. మంత్రి వర్యులు ప్రత్యేక చొరవతో వారందరికీ 50 కేజీలు మంజూరు అయింది. బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మా వినతని పరిగణలోకి తీసుకొని మంజూరు చేయడం పట్ల గౌరవ మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపిన మత్స్యకార కుటుంబాలు.

# విద్యార్థుల పెంపకంలో తల్లిదండ్రులదే కీలక పాత్ర

## : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష




**పలాస, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** విద్యార్థుల పెంపకంలో వారి తల్లిదండ్రులదే కీలక పాత్ర అని, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సూచించారు. పలాస మండలం బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ కుటుంబం మొదటి బడి అని, తల్లిదండ్రులు గురువులు తో సమానమని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో శ్రమతో చదివిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య వ్యత్యాసం పెరిగిపోతుందని ప్రేమ ఆప్యాయతలు సన్నగిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని వారికి క్రమశిక్షణ, విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలు, సంస్కారం, మంచి నడవడిక నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది అని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు, పాఠశాల అభివృద్ధి, ఉపాధ్యాయుల పనితీరు వంటి అంశాలపై చర్చించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని ఎమ్మెల్యే శిరీష పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన పాఠాలు బోధించాలని ఆమె సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పనిచేస్తే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, ఈ లక్ష్యం సాధించేందుకు కలిసి పనిచేద్దాం అని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో, దువ్వాడ కృష్ణ మూర్తినాయుడు, మల్లా శ్రీనివాసరావు, కుత్తం లక్ష్మణ్, వంకల కూర్మారావు, పార్వతి, అవగాన దశరథ, ఆనంద్, సుదర్శన్ రావు, మురళీకృష్ణ, కుర్మా రావు, యాదగిరి, సింహచలం, అప్పారావు, తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి, ఎంపీడీఓ వసంత కుమార్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అరసవల్లి రథసప్తమికి పటిష్ఠ ఏర్పాట్లు

## - ఏడు రోజుల ప్రత్యేక కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష




**శ్రీకాకుళం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి మహోత్సవ ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం పటిష్ఠమైన క్యూలైన్ల ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏడు రోజుల పాటు ప్రతిరోజు ఆస్థాన సేవ, తిరువీధి, స్వామి అలంకరణ, లక్షపుష్పార్చన, సూర్య నమస్కారాలు వంటి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల భద్రత దృష్ట్యా క్యూలైన్లలో సీసీ కెమెరాలు, స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, వాలంటీర్లు, పోలీస్ శాఖ పర్యవేక్షణ తప్పనిసరని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు, దాతలు సమకూర్చే ఆహార పదార్థాల నాణ్యతను పర్యవేక్షించేందుకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలని ఆదేశించారు. సమావేశంలో నమూనా శకటాలు, దేవాదాయ శాఖ తరుపున ఏర్పాట్లు, దాతల టిక్కెట్ల కేటాయింపు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎగ్జిబిషన్ స్టాల్లు, ఫుడ్ కోర్టులు, సైనేజ్ బోర్డులు, ఇన్విటేషన్ పంపిణీ, పార్కింగ్ ప్రాంతాల నిర్వహణకు సంబంధించి అధికారులను నామినేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్ కుమార్, డీఆర్ఓ లక్ష్మణ మూర్తి, శ్రీకాకుళం ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, డీఎంహెచ్ఓ అనిత, సుడా ఈఈ సుగుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం డబ్బులు రైతులు ఖాతాలో జమ అవుతాయి

## : జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఖాన్



**రణస్థలం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ ఖాన్ పైడిబీమవరం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా తల్లీ తండ్రులు సమావేశం నందు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహణ అవశ్యకత, ముఖ్య ఉద్దేశ్యం పై చర్చించారు. పాఠశాల లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. అనంతరం మండలం లోని వల్లభరావుపేట, సంచాం మరియు కొండములగం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల సిబ్బంది తో ధాన్యం సేకరణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే రైతులు మిల్లర్లకు ధాన్యం అందించాలని, ప్రభుత్వం వెంటనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక రెవెన్యూ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ రణస్థలం

# గెడ్డ ను మింగేసిన మహా ఘనుడు..?

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

జీవీఎంసీ జోన్ టూ లో అక్రమ నిర్మాణాల జోరు మరింత పెరిగింది.నిబంధనల కు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తుంటే అడిగే నాథుడు కరువయ్యాడు.అధికారులు నిర్మాణదారులతో లాలూచీ పడటం తో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు ఏడా పెడా పెరిగిపోతున్నాయి.సంబంధిత అధికారుల దృష్టికి వచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదు.లంచాలకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్మాణాలకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. జీవీఎంసీ జోన్ టూ లో టౌన్ ప్లానింగ్ లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించేవి కొన్ని బవంతలులైతే,రెసిడెన్షియల్ ప్లాన్ అని చెప్పి కమర్షియల్ బిల్డింగ్ లు కట్టే వారితో పాటు ప్లాన్లు లేకుండా నిర్మించే వాళ్ళు ఇక్కడ ఎక్కువగా ఉంటే సాక్ష్యత్యు గెడ్డలు సైతం మింగేసి అక్రమ నిర్మాణాలు కట్టేసిన కబ్జా దారులు పెరిగి పోయారు.జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు మత్తులో జీవీఎంసీ నియమ నిబంధనలకు పాతర వేస్తూ అక్రమ భవన నిర్మాణ దారులకు తమదైన శైలిలో అండదండలు అందిస్తున్నారు.అసిస్టెంట్ సిటీ ప్లానర్,బిల్డింగ్ ఇన్స్పెక్టర్ జీవీఎంసీ ఆదాయానికి స్వయంగా గండి కొడుతున్నారు.ఉన్నతాధికారుల సహకారంతో వీరు మరింత రెచ్చిపోతున్నారు.వీరు ఆడిందే ఆట,పాడిందే పాట గా మారింది పరిస్థితి. జోన్ టూ లో ప్రస్తుతం వీరి హవా నడుస్తోంది.ఎవరిని లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దండిగా జేబులు నింపుకుంటున్నారు.బయటకు అడుగుపెడితే జేబులు నిండందే వెనక్కి తిరిగి వెళ్లే వ్యక్తులు కాదని వీరి పై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు.జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో భారీగా అవినీతి నడుస్తున్న జీవీఎంసీ కమిషనర్ దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ గెడ్డలో అక్రమ నిర్మాణం..!

విశాఖ జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో చిన్న రుషికొండ.. ఓమివారిపాలెం గ్రామంలో ప్రభుత్వ గడ్డ వాగు ను కబ్జా చేసి దర్జాగా అక్రమ భవనం నిర్మిస్తున్నారు. నాలుగు అంతస్తుల భవనాన్ని అధికారుల అండదండలు తో కడుతున్నారు. మూడంతస్తుల అక్రమ భవనం సరవేగంగా నిర్మిస్తున్నారని స్థానికంగా బహిరంగంగా ఆరోపణలు వచ్చిపడుతున్నాయి.కనీసం టౌన్ ప్లానింగ్ కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.స్థానిక సచివాలయం సిబ్బంది పుష్కలంగా ముడుపులు ముట్టడం తో గెడ్డ వాగు భూమి ని కబ్జా చేసి అనధికార నిర్మాణం చేస్తున్నారు.ఇప్పటికైనా జీవీఎంసీ ప్రధాన కమిషనర్ దృష్టి సారించి గెడ్డ వాగు లో కట్టిన నిర్మాణం ను తొలిగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# భీమిలి హై స్కూల్ లో గంటా ఆగ్రహం..!

**భీమిలి, డిసెంబర్ 5, మేజర్న్యూస్:** "విద్యా రంగంలో సానుకూల ఫలితాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతగానో తపన చెందుతున్నారు.. హైస్కూల్ లో 316 మంది, జూనియర్ కాలేజీలో 666 మంది విద్యార్థులుంటే 10 శాతం మంది తల్లిదండ్రులు కూడా రాకపోవడం విచారకరం. ఆ మాత్రం వారిలో చైతన్యం తీసుకు రాలేకపోతే ఎలా? గైర్హాజరైన స్కూల్ కమిటీ చైర్మన్ స్థానంలో బాధ్యత గల వ్యక్తిని తీసుకోండి.." అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి హైస్కూల్, జూనియర్ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తల్లిదండ్రుల హాజరు పలుచగా ఉండడం పట్ల తీవ్ర అసంతృప్తి.. ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి తల్లి, తండ్రి ఇద్దరూ వచ్చిన వారు ఎంతమంది అని ప్రశ్నించగా, కేవలం ఒక జంట మాత్రమే నిలబడ్డారు. వెయ్యి మంది విద్యార్థులున్న క్యాంపస్ లో 50 మంది తల్లిదండ్రులు రాలేదని, పిల్లల కోసం ఒక పూట కేటాయించకపోవడాన్ని ఏ రకంగా చూడాలి అని ప్రశ్నించారు. నిబద్ధతతో నడిపించాల్సిన కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టూడెంట్స్.. టీచర్స్.. పేరెంట్స్.. ముగ్గురి సమన్వయంతోనే మీటింగ్ ఆశయం నెరవేరుతుందని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులు స్కూల్ కి వచ్చి పిల్లల చిన్నచిన్న విజయాలను మెచ్చుకుంటే వారు మరింత ఉత్సాహంగా చదువుతారని పేర్కొన్నారు. తన పిల్లలను దూరప్రాంతంలో చదివించినా, పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ ను ఎప్పుడూ మిస్ కాలేదన్నారు. లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యత తీసుకున్న తర్వాత కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా యూనిఫారాలను అందించడం జరిగిందని తెలిపారు.

### ఉత్తమ పౌరులను అందించే బాధ్యత గురువులదే

విద్యార్థులకు మంచి మార్కులు తీసుకురావడంతో పాటు సమాజానికి ఉత్తమ పౌరులను అందించే బాధ్యత కూడా గురువులదేనని గంటా పిలుపునిచ్చారు. స్కూల్లో పిల్లల నడవడిక.. ప్రవర్తన.. తెలుసుకోవడం ద్వారా వారు చెడు మార్గంలో వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. వందేళ్ల చరిత్ర గల భీమిలి హైస్కూల్ ను ప్రభుత్వ నిధులు సహా సీఎస్ఆర్, దాతల సహాయం తీసుకుని మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యారంగాన్ని పటిష్టం చేయడంలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది టీచర్లను నియమించామని, ఏఐ ల్యాబ్స్.. నాణ్యమైన భోజనం.. మౌలిక వసతులు.. కల్పించామన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖకు రావడం వల్ల భవిష్యత్ లో స్థానిక విద్యార్థుల ఉద్యోగ భద్రతకు భరోసాగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో పి.రామారావు, ప్రిన్సిపాల్ ప్రసాద్, హెడ్ మాస్టార్ పొన్నగంటి రమణ, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గొలగాని నరేంద్ర, అనిల్ ప్రసాద్, గాడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థలో మార్పుకు అనుగుణంగా సూచనలు ఇవ్వండి

**- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 8వ జోన్ పెందుర్తి పరిధిలో సమగ్ర శిక్ష జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల బృహత్ సమావేశానికి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి మంచి ఆలోచనతో ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల బృహత్ సమావేశం నిర్వహించాలని ఆదేశాల మేరకు పెందుర్తి పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులే కాకుండా ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, దాతలు పాల్గొని పాఠశాల అభివృద్ధితో పాటు పిల్లల భవిష్యత్తు కార్య చరణ పై చర్చించడం జరిగిందని మేయర్ తెలిపారు. పాఠశాలలో రాజకీయాలు ఉండకూడదని పాఠశాల ఉన్నతకి ప్రతి ఒక్కరు కృషితో, విద్యా వ్యవస్థలో మార్పుకు అవసరమయ్యే తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిల్లలకు అవసరమయ్యే పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ, యూనిఫామ్స్, షూస్ మొదలైన వాటి తో పాటు తల్లికి వందనం పథకాలను కూడా ప్రతి ఏటా అందిస్తున్నారని తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో ఎటువంటి రాజకీయాలు తావులేకుండా మంచి విద్యా బోధన అందించేందుకు కృషి చేయాలన్నారు. పిల్లలను మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎంతోమంది మంచి ఉన్నత స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పాఠశాలలో విద్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా పాఠశాల కమిటీ సూచనలు పాటించి పిల్లలకు బంగారు బాట వేయాలన్నారు. పాఠశాలలో పిల్లలకు అవసరమయ్యే మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, పూర్వపు విద్యార్థులు, పలువురు దాతలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ గా కేజీబీవీ
## పి.టి.ఎం.లో గంటా శ్రీనివాసరావు



**ఆనందపురం, డిసెంబర్ 5, మేజర్న్యూస్:** ఆనందపురం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుతానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. స్కూల్ ఆవరణలో శుక్రవారం జరిగిన పేరెంట్ - టీచర్స్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో ఏం కావాలనేది స్కూల్ దశలో నిర్ణయించుకుని ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, గురువులు, స్కూల్, ఊరు, జిల్లా, రాష్ట్రం గర్వపడేలా ఉన్నత స్థానానికి చేరుకుని, మంచి పేరు తెచ్చుకోవాలని హితబోధ చేశారు. విద్యార్థినులకు అవసరమైన మౌలిక సౌకర్యాలను సొంత ఖర్చులతో సమకూరుస్తున్న ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ను గంటా అభినందించారు. కేజీబీవీ విద్యార్థిని మాట్లాడుతూ తాను బాగా చదువుకుని ఐ.ఎ.ఎస్. అవుతానన్నారు. అంతకు ముందు స్కూల్ ప్రాంగణంలో బుద్ధుడు, మదర్ థెరిస్సా విగ్రహాలను ఆవిష్కరించారు. స్కూల్ లో అభివృద్ధి పనులు పరిశీలించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నాగమణి, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాడు వెంకటప్పుడు, కురుమిన లీలావతి, బమ్మిడి ఉమా పాండ్రంగి అప్పలరాజు, గండ్రెడ్డి సోమినాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, మహంతి శివాజీ, అంగటి రాము తదితరులు పాల్గొన్నారు.

## పర్యావారణ పరిరక్షణకు అందరూ కృషిచేయాలి

**- విశాఖ బీచ్ శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు**



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 5, మేజర్న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సేవ్ సాయల్ క్యాంపై న్ దాసరి శ్రీనివాసరావు అన్నారు. గాయత్రి విద్యా పరిషత్,డిగ్రీ, పీజీ ఋషికొండ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు శుక్రవారం పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ ఏరివేతతో పాటు విశాఖ బీచ్ వద్ద ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమాన్నినిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ బీచ్ ఎంతో అందమైందని బీచ్ ను పర్యాటకులు సందర్శిస్తున్న నేపథ్యంలో బీచ్ లో ఎక్కడ బడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తబుట్టల్లో వేయాలని కోరారు. డిసెంబర్ 5 న జాతీయ సాయిల్ డే గా పరిగణిస్తున్న నేపథ్యంలో మొక్కలు పెంచే ప్రకృతి పోషకులు మట్టి కుండీల్లోనే మొక్కలు నాటాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత నగరంగా ప్రభుత్వం ప్రకటించిందని ఈ నినాధాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీడీ ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మినారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ పై వైసీపీ కుట్రలు



**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్న్యూస్:** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా రంగంలో సంస్కరణలు వేగంగా జరుగుతున్నాయని వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గో పాల్ అన్నారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతు విద్య రంగాన్ని ప్రభుత్వం పటిష్టం చేస్తుంటే కమ్యూనిస్టులు ఎందుకు భయపడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులను రోడ్లపైకి లాగాలనే వైసిపి, కమ్యూనిస్టులు కుట్రలు సాగవన్నారు.విద్యార్థులు బలపడడితే వైసిపి గల్లంతవుతుందనే భయంతోనే కుట్రలు జరుగున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు.... విద్య రంగం లో విప్లవ మైన మార్పులు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు




## సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ



**మునగపాక, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో జిల్లా పరిషత్ నిధిలోతో గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు, త్రాగునీరుకి ప్రాధాన్యత ఇస్తున్నామని జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ అన్నారు, మున గపాక బైపాస్ నుండి చెరువు కాలువ అమ్మ పాల్ సెంటర్ వెళ్లే రోడ్డు ను ఐదు లక్షలతో శుక్రవారం సిమెం ట్ రోడ్ నిర్మా ణానికి జడ్పిటిసి పెంట కోట స్వామి సత్యనారాయణ భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రైతులు దాడి చంద్రరావు, వెలగ శ్రీను,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న హోం మంత్రి అనిత

**పాయకరావుపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పట్టణంలోని సమయమంతుల రెడ్డి జెడ్‌పిహెచ్ స్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మంత్రి అనిత ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరిగాయని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు చదివిన ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలు చదవడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. శనివారం 'నో బ్యాగ్ డే'ను టీచర్లు తప్పక అమలు చేయాలని సూచించారు. పిల్లలు శనివారం ఉల్లాసంగా గడపాలని,విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు ముఖ్యమని పేర్కొన్నారు. మంచి వాతావరణంలోనే విద్య ఫలదీకరణం అవుతుందని,ప్రతి వ్యక్తికి చదువు,సంస్కారం అవసరమని అన్నారు. ఆడ,మగ పిల్లలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని, మగపిల్లల నడవడిక పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. చెడు అలవాట్లు,జల్సాలకు బానిసైతే భవిష్యత్ నాశనం



అవుతుందని హెచ్చరించారు. అదేవిధంగా నక్కపల్లి ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో హాకీ క్రీడాకారులు రాణిస్తున్నారని ప్రశంసించారు. తాను కూడా ఒక టీచర్ అని, తనకు ఆదర్శం చంద్రబాబు నాయుడు అని తెలిపారు. పాయకరావుపేట మెయిన్ రోడ్‌ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదో తరగతి చదువుతున్న ఆడ,మగ విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 10వ తరగతి విద్యార్థుల ఫీజును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. చివరిగా విద్యార్థులు మంచి చదువుతో మహోన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి అనిత ఆకాంక్షించారు.

### వైఎస్ఆర్ పార్టీని వీడి జనసేనలో చేరికలు కండువవేసి ఆహ్వానించిన

# ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**అచ్చుతాపురం, డీసంబర్ 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం వెల్చురు పంచాయతీ కి చెందిన సుమారు 120 కుటుంబాలు వైస్సార్సీపీ ని వీడి యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ గారి సమక్షంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిదెల్ల శ్రీనివాస్.. మాజీ ఉప సర్పంచ్ అనకాపల్లి నాగరాజు. వార్డ్ మెంబర్ లు అన్నం చంటి.. కుప్పా రత్నం.. పక్కుర్తి. కొండయ్య అన్నం శేషు. చింతలపూడి అప్పలరాజు. కుప్ప అప్పలరాజు. సింగంపల్లి అప్పలరాజు. చూచుకొండ దేవుడు. వాన శెట్టి మాధవరావు. అన్నం తాతమ్మ.. లాలం ప్రసాద్. జోరేగల అప్పారావు. పిల్లి నాగేశ్వరరావు. పిల్లి లావరాజు.. మాజీ వార్డు సభ్యులు మరియు సీనియర్ నాయకులు తదితరులు సుమారు. 250 మంది జనసేన పార్టీలో చేరారు... గతంలో ఎలమంచిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా. రాంబిల్లి కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్గా. వెల్చూర్ పంచాయతీ ఉపసర్పంచిగా. రాంబిల్లి మండల కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా.. అచ్చుతాపురం రాంబిల్లి టిప్పర్ యూనియన్ కోశాధికారిగా వివిధ పదవులు నిర్వహించిన శ్రీనివాస్ శుక్రవారం తన అనుచరులతో జనసేన తీర్థం



పుచ్చుకున్నారు.. స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చేస్తున్నటువంటి అభివృద్ధిని.. జనసేన అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి.. ప్రజా శ్రేయస్సు. పేద ప్రజల పట్ల పవన్ కళ్యాణ్ ఆలోచనలు. బడుగు బలహీనవర్గాల పట్ల పవన్ కళ్యాణ్ చూపిస్తున్నటువంటి పనితీరుకు ఆకర్షితులై.. పవన్ కళ్యాణ్ గారి విజన్ నచ్చి..జనసేనలో జాయిన్ అవుతున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.. వెల్చూరు పంచాయతీ పరిధిలో కూడా అనేక సంవత్సరాలుగా కొన్ని సమస్యలు అలాగే ఉండిపోవడంతో శాసనసభ్యులు విజయ్ కుమార్ కి వివరించి అభివృద్ధి చేయమని కోరడమైనది.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో చిన్నారావు



**అచ్చుతాపురం, డీసంబర్ 5, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం 6.. 12..25 ఉదయం 10..30 గంటలకు అచ్యుతాపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచు లకు ఎంపీటీసీలకు మండల అధ్య క్షులు మండల ప్రజా పరిషత్ అచ్యుతాపురం వారి అధ్యక్షతన జరుపటికి నిర్ణయించడం అయిన దని స్థానిక ఎంపీడీవో చిన్నారావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# ఘనంగా 'మెగా పిటిఎం 3.0'

### ఆస్తులు, అంతస్తుల కంటే చదువే ముఖ్యం, చదువు లేకపోతే సమాజంలో బ్రతకడం కష్టం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పల పాఠశాలలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు వారు భవిష్యత్తు కోసం ఎన్నో చూచనలు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం రోజుకు కనీసం 10 నిమిషాల సమయాన్ని కేటాయించి, వారి చదువుపై శ్రద్ధ వహించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన "తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం - మెగా పిటిఎం 3.0" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ. ఆస్తులు, అంతస్తుల కంటే చదువు చాలా ముఖ్యమని, చదువు లేకపోతే సమాజంలో రాణించడం కష్టమని అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన కొత్తలో ఎన్టీఆర్ "ఏం కావాలో కోరుకో" అని అడిగితే, తన కోసం ఏమీ అడగకుండా నర్సీపట్నానికి డిగ్రీ కాలేజీ కావాలని కోరానని గుర్తు చేసుకున్నారు. నాడు విద్యావకాశాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు నర్సీపట్నంలోనే ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్ వంటి అన్ని రకాల విద్యాసంస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలతో మాట్లాడి, వారు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఉపాధ్యాయులతో చర్చించాలని సూచించారు. మన ప్రాంతానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి కష్టపడి చదివి, నేడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికే డీజీపీ స్థాయికి ఎదిగారని, ఆణిముత్యాల్లాంటి పిల్లలు పల్లెటూర్లలోనే ఉంటారని, వారిని సానపెడితే వజ్రాలుగా మారుతారని స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ స్టాల్స్ ను గౌరవ స్పీకర్ గారు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను ఆయన ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, 24వ వార్డు కౌన్సిలర్ దనిమి రెడ్డి మధు, తాసిల్దార్ ఎల్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశం ఎంతో ఉపయోగకరం

### మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీమంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు .శుక్రవారం మండలంలో గల సిరసపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశమునకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పిల్లలచే నిర్వహించబడిన సంస్కృతి కార్యక్రమాలు తో పాటు పిల్లల చేత ఏర్పాటు చేయబడిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఆసక్తిగా తిలకించి, విద్యార్థులతో ముచ్చటించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండుసార్లు ఈ కార్యక్రమం నిర్వహించాలని ఉద్దేశంతో ఈ సమావేశం పెట్టడం జరుగుతుందని, దీనితోపాటు స్కూలు సమస్యలను కూడా తెలుసుకోవచ్చు అని అన్నారు. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు బాధ్యత వహించి పిల్లల్ని సంరక్షించడమే కాకుండా మంచి నడవక, విద్యాబుద్ధులు, అన్ని రంగాల్లో ఉత్తమంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని అని అన్నారు. అలాగే తల్లిదండ్రులకు స్కూలు అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని, విద్యార్థులను క్రమశిక్షణ తప్పినప్పుడు ఉపాధ్యాయుల దండించడం వలన తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో వాగ్వాదం దిగుతున్నారని ఇది సమంజసం కాదని విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు పురాణాల ఇతిహాసాలు గురించి వివరించాలని, యోగ, మెడిటేషన్ మరియు వివిధ రంగంలో రాణించే విధంగా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయులు కూడా యోగా నేర్చుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పిల్లలకి కూడా యోగ బోధించే అవకాశం ఉంటుందని, అలాగే అతి త్వరలో అన్ని స్కూళ్లలో యోగా చెప్పే విధంగా చర్యలు తీసుకుంటామని అతి త్వరలోనే ఆచరణలోకి వస్తుందని అన్నారు. రాబోయే పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కోరారు. సమగ్ర బాలల పరిరక్షణ పథకం కింద బాల్య వివాహాల అరికట్టాలని, మన అందరి ధ్యేయం బాల్యవివాహాలు లేని కుటుంబం అని తల్లితండ్రులు చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్ కి దీటుగా గవర్నమెంట్ స్కూల్ ని నిర్వహిస్తున్నామని అన్నారు. స్కూలు యొక్క లోటుపాట్లు తల్లిదండ్రులను అడిగి సలహాలు తీసుకుని, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న కరపత్రాలను ఆవిష్కరించారు.






## ముస్తాబు కార్యక్రమం బాగుంది

### – జిల్లా కలెక్టర్‌ను అభినందించిన ముఖ్యమంత్రి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో భామినిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగంలో జిల్లాలో జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర రెడ్డి వినూత్నంగా ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమాని హర్షం వ్యక్తం చేసి అభినందించారు. అలాగే ఈ కార్యక్రమం రాష్ట్రంలో అన్ని జిల్లాలో అమలు చేస్తామని అన్నారు.

## పరిసరాల పరిశుభ్రత.. మన అందరి బాధ్యత

### – ఎంపీడీవో అర్జునరావు పిలుపు – మక్కువలో ఫ్రైడే.. డ్రై డే కార్యక్రమం



**మక్కువ, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యతని, పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.అర్జునరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం మక్కువ మేజర్ పంచాయితీలో ఫ్రైడే.. డ్రై డే కార్య క్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసరావుతో కలిసి మక్కువ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం వలన దోమల వ్యాప్తిని నిరోధించవచ్చని సూచించారు. రోడ్లపై చెత్త వేయరాదనీ, ప్రతీ ఇంటి వారు తడి చెత్త, పొడి చెత్త డస్ట్ బిన్ లు ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి , ప్లాస్టిక్ రహిత మక్కువగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ అంటేనే ఒక బ్రాండ్

### – వస్త్ర ప్రపంచాన్ని సామాన్య ప్రజలకు సైతం అందుబాటులోకి తీసుకురావడం సంతోషదాయకం

### – సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





**పార్వతీపురం, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** సిఎంఆర్ అంటేనే ఒక బ్రాండ్ అని, పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి ఈ షాపింగ్ మాల్ రావడం సంతోషదాయకం అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం పట్టణం మెయిన్ రోడ్ లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కనే నూతనంగా ఏర్పాటుచేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ను శుక్రవారం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేను సీఎంఆర్ యాజమాన్యం, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ తెలిసిన బ్రాండ్ అంటే ఏదైతే ఉందో అదే సిఎంఆర్ షాపింగ్ మాల్ అని, అటువంటి షాపింగ్ మాల్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో ప్రతి ఏడాది పండగలకు విజయనగరం, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు వెళ్లి సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో వస్త్రాలు కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా మన ప్రాంతానికే సీఎంఆర్ షాపింగ్ మాల్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, సిఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌశల్ క్విజ్ విజేతలకు అభినందనలు



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన కౌశల్ సైన్స్ క్విజ్ పోటీల్లో మండల పరిధిలోని రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విజేతలుగా నిలవడంతో శుక్రవారం ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) ప్రధానోపాధ్యాయులు వంగిపురం శ్రీనివాసరావు తదితరులు అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ రగతి చదువుతున్న కే.సాయిశరత్, అదే విధంగా 8వ తరగతి చదువుతున్న కె.ప్రసన్నలు జిల్లాస్థాయిలో నిర్వహించిన కౌశల్ సైన్స్ క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో పదోతరగతి చదువు తున్న కే సాయిశరత్ ప్రథమస్థానంలో నిలవడం జరిగిందన్నారు. అదేవిధముగా ఎనిమిదవ తరగతి చదువుతున్న కె.ప్రసన్న ద్వితీయ స్థానం రావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగిపురం శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలవడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి విద్యార్థులను ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వంగిపురం శ్రీనివాసరావు పాటు ఉపాధ్యాయులు బెహరా సంతోష్ కుమార్ తదితరులు అభినందించారు. ఈసందరరేగా జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో నిర్వహించిన కౌశల్ సైన్స్ క్విజ్ పోటీల్లో రావివలస పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే భవిష్యత్తు కలలు సహకారం చేసుకోవాలి

### – జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంజుల వీణ



**మక్కువ, డిసెంబర్ 5, (మేజర్ న్యూస్) :** విద్యార్థుల తలరాతలను మార్చి, వారి భవిష్యత్తును బంగారు బాట వేసేందుకు చదివే మూలమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.మంజుల వీణా అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, విద్యార్థి దశనుంచే భవిష్యత్తులో తమ కలలను సాకారం చేసుకోనేల కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. చరవాణీ లకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఇప్పటినుంచే దిశా నిర్దేశం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు డాక్టర్ పి.మల్లేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ.. ఒకరు మృతి



**సీతానగరం డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** మండలంలో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొనీ ఒకరు మృతి చెందిన సంఘటన నెలకొన్నది సీతా నగరం పోలీస్ అందించిన వివరాలు ప్రకారం విజయ నగరం డిపో చెందిన ఆర్టీసీ బస్సు పార్వతిపురం నుండి బొబ్బిలి వైపు వెళుతుండగా గుచ్చిమి సమీపము వద్ద సీతానగరం నుండి పార్వతీపురం వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అయితే మృతుడు వివరాలు తెలియలేదు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాన్ని పార్వతీపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని మృతుడు వివరాలు ఎవరికైనా తెలిస్తే సమాచారాన్ని ఎస్సై ఎం.రాజేష్ 9441518382కి తెలియజేయవలసిందిగా కోరారు.

## ఉల్లిభద్ర పాఠశాలకు ఆర్‌ఓ ప్లాంట్ అందజేత




**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరు నిమిత్తం ఏలూరుకు చెందిన ఎన్ ఆర్ఐ సుధీర్ పట్టా అంద జేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు ప్రాథ మిక ఉన్నత పాఠశాలకు ఏలూరుకు చెందిన ఎన్ ఆర్ ఐ సుధీర్ పట్టా ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను అందజేయడం అభినందనీయమని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మరడాన తవిటి నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఏగేటి శంకర్రావు తదితరులు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎన్ ఆర్ ఐ సుదీర్ పట్టాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వెంకటనాయుడు, బి మన్మధరావు, కె.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి : మున్సిపల్ చైర్మన్ శరత్





**బొబ్బిలి, డిసెంబర్,05 (మేజర్ న్యూస్) :** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి నియోజక వర్గ శాసన సభ్యులు బేబి నాయన ఆదేశములతో శుక్రవారం ఉదయం 11.00 గంటలకు బొబ్బిలి పట్టణ పరిధిలో గల పొట్టి శ్రీరాములు పురపాలకొన్నత పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వంవారి ఆదేశముల మేరకు నిర్వహించిన మెగా తల్లితండ్రులు-ఉపాధ్యాయులు 3.0 కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శరత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి విద్యార్థులకు ఉచితంగా విద్య, పాఠ్య పుస్తకములు, యూనిఫారంలు, మధ్యాహ్న భోజనాలును అందిస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని, మంచి విద్యాబోధన చేసే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఇక్కడ ఉన్నారని వారిని వినియోగించుకొని విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలని, అలాగే విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు చదివి వారి యొక్క తల్లిదండ్రులు మరియు బొబ్బిలి పట్టణం గర్వ పడేలా ఉన్నత శిఖరాలను అందుకోవాలని మరియు పాఠశాల 10 వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి మెరుగైన ర్యాంకులు సాధించుటకు తమవంతు కృషి చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ మరియు మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాములవలసలో మెగా పేరెంట్స్ డే వేడుకలు



**తెర్లాం, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెగా పేరెంట్స్ డే వేడుకలు శుక్రవారం పాములవలస ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు శుక్రవారం ఈ వేడుకలలో సర్పంచ్ ప్రతినిధి చెప్ప ఈశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను బడికి పంపించే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. పైగా ఇంటిదగ్గర పిల్లలకు క్రమశిక్షణ సత్ప్రవర్తన పెద్దలపట్ల గౌరవాలు కలిగే విధంగా వారిని చైతన్యపరచాలన్నారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు దార్లపూడి రామ మోహన్ మాస్టర్ మాట్లాడుతూ పిల్లలు బడికి రావాలంటే ముందుగా తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలన్నారు. ఇతరత్రా పనులు పిల్లలకు చెప్పకుండా బాధ్యత వహించి తమ పిల్లలను స్కూలుకు వచ్చే విధంగా వారికి వెన్నంటే ఉండి సహకరించాలన్నారు. అలాగే వివిధ రకాలు పనులు ఉన్నా పిల్లలకు అప్పగించకుండా పాఠశాలలో ఇచ్చిన వర్కులు ఇంటిదగ్గర చేయించే విధంగా చూడాలన్నారు. తమ పిల్లలకు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని మీరు వారికి ఎలాంటి ప్రోత్సాహాన్ని కలిగిస్తే అంత మేరకు వారు చదువుకొని విద్యావంతులు అవుతారని ఆయన తమ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పొదిలాపు పార్వతి మధ్యాహ్న భోజన నిర్వాహకులు రావి పల్లె రమణమ్మ రాగాల దివ్య పాఠశాల పారిశుధ్య కార్మికురాలు దీసరి పద్మ తల్లిదండ్రులు పిల్లలు ఉన్నారు.

## పిల్లల్లో నైతిక విలువలు పెంచి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వ కృషి : చింతల





**రామభద్రపురం,డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** విద్యార్థి దశ నుంచి పిల్లల్లో నైతిక విలువలు పెంచి, సంస్కారవంతమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వం క్రుషి చేస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,స్థానిక మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ చింతల రామక్రిష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన మెగా పిటియమ్-3 తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల సంయుక్త సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా పేదలకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం క్రుషి చేస్తుందని, అందులో భాగంగానే ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వం మెగా పిటియమ్ సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా కీలకమని అవగాహన కల్పించేందుకు కృషి చేయడం చాలా హర్షణీయమని, విద్యాశాఖామాత్యులు లోకేష్ బాబు అభినందనీయుడని తెలిపారు.

**మండల విద్యాశాఖాధికారి :** ఏ.తిరుమలప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క ప్రవర్తన,ఉత్తమ ఫలితాలు సాధనకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల పాత్ర,పరీక్షల కోసం సన్నద్ధం కావడానికి 100రోజుల ప్రణాళికపై వివరించారు. సామాజిక సేవా కార్యకర్త, కలాం ఫౌండేషన్ ఏపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు మాట్లాడుతూ పిల్లలకు నైతిక విలువలు, సంస్కారవంతమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో చాగంటి కోటేశ్వరరావును విద్యాశాఖ సలహాదారుగా నియమించిందని, విద్యార్థి దశలోనే సామాజిక భాద్యతను గుర్తెరిగేలా విద్యార్థులు తయారు కావాలని కోరారు.

ప్రధానోపాధ్యాయుడు వై.గోపాలనాయుడు అధ్యక్షతన, ప్రముఖ కవి రచయిత దానా మాష్టారు వ్యాఖ్యాతగా వ్యవహరించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు,యస్ఐ వెలమల ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయుడు చింతల చిన్నమ్మతల్లి, విద్యార్థి ప్రతినిధులు మాట్లాడారు. పండగ వాతావరణంలో జరిగిన సమావేశంలో పాఠశాల అభివృద్ధితో పాటు ప్రయోగశాలలను, మధ్యాహ్న భోజన పథకం పనితీరును అతిథులు పరిశీలించారు.

ఆరవ తరగతి విద్యార్థుల ఉపాన్యాసం, సాంస్కృతిక కార్యక్రమాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రదర్శన పలువురుని ఆకట్టుకున్నాయి. యస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ జి.వేంకటరావు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గొర్లె అప్పారావు,పిఏసియస్ ఛైర్మన్ చొక్కాపు విజయలక్ష్మి,పెద్దగెడ్డ ఛానల్ ఛైర్మన్ పూడి రామినాయుడు, మార్కెటింగ్ కమిటీ సభ్యుడు మూడడ్ల క్రిష? స్థానిక పంచాయతీ వార్డు మెంబర్ మజ్జి రమేష్,గ్రామ పెద్దలు కనిమెరక వెంకటి, కనిమెరక నాగేశ్వరరావు,పెదపల్లి సూరి, నల్ల భాస్కరరావు,గనివాడ సత్యం, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మైనర్‌పై హత్యచారయత్నం

## పరారీలో యువకుడు

## విజయనగరం కార్పొరేషన్ టిడ్కో ఇళ్ల వద్ద ఘటన



**నెల్లిమర్ల, డిసెంబరు 5, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలం సారి పల్లి ఇండస్ట్రీయల్ ఏరియా విజయనగరం కార్పొరేషన్ కు చెందిన టిడ్కో హౌసింగ్ కాలనీ లోని మొదటి లైన్ సి2 బ్లాక్‌లో ఈనెల 2న మైనర్‌పై హత్యచారయత్నం జరిగింది. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం విజయనగరం బిసికాలనీకి చెందిన మైనర్ (17)ను విజయనగరం అయ్యన్నపేట లాల్ బహుదూర్ కాలనీకి చెందిన చెర్రీ అలియాస్ కృష్ణ వర్ధన్ (21) మైనర్ ని విజయనగరం రైల్వేస్టేషన్ వద్ద బైక్ ఎక్కించికుని చెర్రీ ఇంటికి తీసుకెళ్లి కూల్ డ్రింక్ తాగించాడు. అక్కడ నుంచి పూల్ బాగ్ మీదుగా సారిపల్లి ఇండస్ట్రీయల్ ఏరియా డిటిసి సమీపంలోని విజయనగరం కార్పొరేషన్ కు చెందిన టిడ్ కో ఇళ్లు మొదటి లైన్ సి2 బ్లాక్ లోకి తీసుకెళ్లి హత్యాచార యత్నానికి ప్రయత్నించాడు. దీంతో ఆమె ప్రతిఘటించి తన వద్ద ఉన్న సెల్ ఫోన్ నుంచి కుటుంబ సభ్యులకు మెసేజ్ చేశారు. హుటాహుటిని మైనర్ కి చెంది తల్లిదండ్రులు, తమ్ముడు ఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో చెర్రి మైనర్ కుటుంబ సభ్యులను బెదిరిస్తూ మీరు తనను ఏమి చేయలేరని మీ దిక్కు ఉన్నచోట చెప్పుకోవాలని హెచ్చరించి అక్కడ నుంచి పరారయ్యాడని పోలీసులు తెలిపారు. పరారైన యువకుడిని గాలిస్తున్నామని, కేసు నమోదు చేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## వందరోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలి

### ఎంపీడీవో రామకృష్ణ



**బాడంగి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 50 మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని, ప్రతి కుటుంబానికి 100 రోజులు ఉపాధి హామీ పథకం ద్వారా పని అందించాలని సూచించారు. రోజువారీ సగటు వేతనం రూ.307 వచ్చేలా పనులు ప్రణాళిక చేయాలని ఎఫ్ఏఎస్, టీఏఎస్ అధికారులను ఆదేశించారు.రైతులకు ఉపయోగకరమైన ఫార్మ్ పాండ్లు, రింగ్ ట్రెంచ్, బౌండరీ ట్రెంచ్, కంపోస్ట్ పిట్స్ వంటి పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట ఎస్టిమేట్లు సిద్ధం చేసి పనులు ప్రారంభించాల్సిందిగా పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. సమావేశంలో ఏపీఓ సాయిరామ్, ఈసీ హరి నారాయణ పాల్గొన్నారు.

## భోగాపురం మోడల్ స్కూల్లో మెగా సందడి

– రాష్ట్ర జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ – ఫలించిన ప్రిన్సిపల్ పార్వతి ప్రణాళికలు




**భోగాపురం, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** ఆ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు.. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులు.. క్రమశిక్షణతో కూడిన విద్య.. ప్రత్యేకమైన సమగ్ర ప్రణాళికలు ఇవన్నీ విద్యా ప్రగతికి మార్గ దర్శకాలు. భోగాపురం ఏపీ మోడల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశం పండుగ వాతావరణం కనిపించింది. ప్రిన్సిపల్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి చంద్రమౌళి, సమగ్ర శిక్ష ఏ.ఎస్.ఓ సూర్యరావు, టీచ్ టూల్ సాల్ట్ కోఆర్డినేటర్ రమేష్ పాఠశాలను సందర్శించారు. విద్యా ప్రగతిలో గురువులతో పాటు తల్లిదండ్రులు కూడా కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో గత విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యార్థులు సాధించిన మెరుగైన ఫలితాల సమగ్ర నివేదికను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సంఘం వెంకటలక్ష్మి, తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యం

**ఎమ్మెల్సీ చిరంజీవి రావుతో కలిసి సహ పలికి భోజనాలు చేసిన కుర్రోతు**



**పూసపాటిరేగ, డిసెంబరు 5, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు అన్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తో కలిసి బంగార్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి రావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువచ్చింది రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. విద్యా వ్యవస్థకు ఎన్నో సమూల మార్పులను తీసుకువచ్చి రాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చిరంజీవి రావు తెలిపారు. మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలంటే అది చంద్ర బాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి పథకం అమలు అయ్యేలా చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అదేవిధంగా పాఠశాల విద్యకు మరింత ప్రాధాన్యత ఇచ్చి నాణ్యమైన రుచికర పదార్థాలతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడం ద్వారా విద్య మరింత మెరుగుపడుతుందన్న ఆశాభావాన్ని బంగారు రాజు వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ చిరంజీవి రావు తో కలిసి బంగారు రాజు విద్యార్థులతో సహపంక్తి భోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంత రావు, తెదేపా నాయకులు తమ్మి నాయుడు, శంకర్రావు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతోనే అన్నీ సాద్యం మాజీ జడ్పీటీసీ కరెడ్ల




**లక్కవరపుకోట-డిశంబర్-5(మేజర్ న్యూస్)** విద్యతోనే సమాజం అన్నీ పొందగలదని విద్య లేనివారు వింత పశువుగా పేర్కొంటూ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు తెలిపారు. ఆయన శుక్రవారం మెగా పేరెంట్స్డే సందర్భంగా కల్లేపల్లి-రేగ హైస్కూలు, రంగరాయపురం ప్రాథమిక పాఠశాలల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యపై ప్రసంగించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లుపై విద్యార్థులకు వివరించారు. ఎన్టీఆర్ , చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతంగా రాష్ట్రంలో అమలు అవుతున్నాయని తెలిపారు. ఏది సాదించాలన్నా విద్య అనేది ప్రాథమిక మెట్టుని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి జెక్కాన కన్నబాబు, హెచ్ఎం సాంబశివరావు, మాజీ సర్పంచ్ యడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రావాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ఎరుకుల పాకలు గ్రామ ప్రజలు పింఛన్లుపై వినతి



**బాడంగి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎరుకుల పాకలు గ్రామానికి చెందిన 11 మంది అర్హులైన పింఛన్ దారులకు 2022లో ప్రభుత్వ పింఛన్లు రద్దు కావడంతో కుటుంబాలు నిరుపేద గిరిజనులు కష్టాల్లో ఉన్నాయని ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ పాలవలస గౌరు మరియు గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే బేబీనాయన నిర్వహించిన ప్రజాదర్బాల్లో వినతిపత్రం అందించారు 2006 నుంచి పింఛన్లు పొందుతున్న 60-65 ఏళ్ల నిరుపేదలకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రాజకీయ కారణాలతో గత ప్రభుత్వం కక్ష సాధింపుల్లో భాగంగా పింఛన్లు నిలిపివేశారని వారు తెలిపారు. ప్రభుత్వం దయతో స్పందించి వెంటనే పునరుద్ధరించాలని వినతి పత్రం అందించినట్లు పాలవలస గౌరు తెలిపారు.

# విద్యార్థులు ముందుగానే లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**- లోకేష్తోనే విద్యా వ్యవస్థ పటిష్టం - గత ప్రభుత్వంలో పార్టీ రంగులు, ప్రహరీ గోడల నిర్మాణాలు తప్ప ఒరిగిందేమీ లేదు**

**- రెల్లివలసలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఎమ్మెల్సీ చిరంజీవి రావు వెల్లడి**





**పూసపాటిరేగ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి ప్రక్షాళన చేసింది విద్యా శాఖ మంత్రి నారా లోకేష్తోనే సాధ్యమవుతోందని ఎమ్మెల్సీ చిరంజీవి రావు అన్నారు. మండలంలోని రెల్లివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశం ప్రధానోపాధ్యాయుడు బలివాడ శంకర్రావు అధ్యక్షతన జరగగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్సీ చిరంజీవి రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యా వ్యవస్థను పటిష్టం చేసి ప్రక్షాళన విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు తోనే సాధ్యమవుతోందన్నారు. విద్యార్థులు ముందుగానే తన ముందున్న లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అప్పుడే వారి భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఒక్క విద్యతోనే కాకుండా క్రీడలు, యోగాలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రభుత్వ విద్యుత్ తోనే విద్యార్థులు రాణిస్తారని, విద్యార్థులు ఎలా చదువుతున్నారన్నది తల్లిదండ్రులు కూడా వెళ్లి అడిగి తెలుసుకునే స్వేఛ ఉంటుందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు మెలుకువలతో కూడిన విద్య కానీ క్రమశిక్షణ గాని ఉండదన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలకు ఆ పార్టీ రంగులు, ప్రహరీ గోడల నిర్మాణాలు తప్ప పాఠశాలకు సరిపడా ఉపాధ్యాయులు లేరని, లోకేష్ విద్యా శాఖ మంత్రిగా రావడంతో 16 వేల ఉపాధ్యాయుల పోస్టులు పాఠశాలకు నియమించిన విషయాన్ని ఎమ్మెల్సీ చిరంజీవి రావు గుర్తు చేశారు. చివరికి గత ప్రభుత్వంలో కోడిగుడ్లు కూడా ఆ పార్టీ నాయకుడు పేరును ముద్రించుకున్న విషయాన్ని ఎమ్మెల్సీ గత ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఆర్థికంగా ఎంతో కుదేలైందని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజలు మరలా తప్పు చేస్తే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం వైకుంఠపాళీగా మారిపోతుందని గుర్తించుకొని మరో 15, 20 ఏళ్లు కూటమి ప్రభుత్వ అధికారంలో ఉంటేనే మరింత అభివృద్ధి చెందుతుంది అన్న ఆశాభావాన్ని ఎమ్మెల్సీ చిరంజీవి రావు వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్సీ చిరంజీవి రావు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నం నాయుడు, రాష్ట్ర కార్యదర్శి తమ్మి నాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు శంకర్రావు, సర్పంచ్ అప్పలరాజు, నాయకులు శ్రీనివాసరావు, ఈశ్వర రావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి భారీ ర్యాలీ మానవహారం



**తెర్లాం, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** మాదకద్రవ్యాల నిరోధానికి మత్తు పదార్థాల నిషేధానికి పోలీసు యంత్రాంగం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన భారీ సైకిల్ ర్యాలీ మానవ హారం ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలతో చైతన్య పరిచిన పోలీస్ యంత్రాంగాన్ని అభినందించక తప్పదు. పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు సైకిల్ ర్యాలీ జరిపే పోలీసులు మత్తు పదార్థాల పట్ల యువత తమ భవిష్యత్తుని నాశనం చేసుకునే దిశగా వెళుతున్న వారిని చైతన్యపరిచి మేల్కొల్పి వారు అటువైపు వెళ్ళకుండా గట్టి చర్యల నిమిత్తం డిఐజి గోపినాథ్ శెట్టి ఆదేశాల మేరకు శుక్రవారం బొబ్బిలి రూరల్ సిఐ టి నారాయణరావు ఆధ్వర్యంలో పెరిమాలి ఆర్ఆర్ రోడ్డు నుంచి ఆదర్శ పాఠశాల వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యారంగం పోలీసు యంత్రాంగం సంయుక్తంగా చేపట్టే ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకునే రీతిలో అద్వితీయంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో పోలీస్ అధికారులు విద్యాధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు విడనాడాలన్న ఆలోచనతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి యువతని ఆకట్టుకునే రీతిలో నడిపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయుడు మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత చెడిపోవడానికి అనేక మార్గాలు ఉన్న ముఖ్యంగా గంజాయి మత్తు పదార్థాలు వాటిపై దృష్టి కేంద్రీకరించి ఆరోగ్యరీత్యా చెడిపోతూ ఉన్నత భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. అయితే పోలీస్ యంత్రాంగం స్పందించి యువతని చైతన్యపరిచే విధంగా ఈ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి నారాయణరావు మాట్లాడుతూ నేటి తరములో యువత పెడత్రోవ పట్టడానికి ముఖ్య గల కారణాలు సెల్ పరిజ్ఞానం .ఆ సెల్ పరిజ్ఞానం ద్వారా అనేక రకాలైన చెడు అలవాట్లకు లోనై మాదక ద్రవ్యాల పట్ల ఆసక్తి చూపుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే సత్ప్రవర్తన క్రమశిక్షణ అలవర్చుకొని మీ ఆశయ సాధనకై విద్యుపైనే దృష్టి కేంద్రీకరించి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తే మీ తల్లిదండ్రుల కలలను సాకారం చేసిన వారు అవుతారని ఆయన తెలిపారు. అదే విధంగా ఎస్సై సాగర బాబు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల ఎప్పుడైతే గౌరవభావాలు ఉంటాయో అప్పుడే వారు తమ భవిష్యత్తుని ఉజ్వలింగా రాణించుకోగలరని అన్నారు మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ మాట్లాడుతూ యువత భవిష్యత్తు కేవలం విద్యపైనే ఉందని దానిని మీరు సద్విని చేసుకుంటే అన్ని రంగాలలో రాణిస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి జె. త్రినాథ రావు మాట్లాడుతూ ఈ రోజున యువత చైతన్యవంతులై బాల్యవివాహాలు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ముందుకు వచ్చి పదిమందికి ఆదర్శంగా నిలిచే విధంగా తమ భవిష్యత్తును నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి కె అప్పల నరసింహారాజు మండల వైస్ చైర్మన్ ప్రతినిధి పెనుమత్స అప్పలరాజు పోలీస్ అధికారులు విద్యాశాఖ అధికారులు ఆదర్శ పాఠశాల అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పలు గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదులపై దృష్టి పెట్టండి.. పరిష్కారానికి చొరవ చూపండి

**- కార్యదర్శులకు కమిషనర్ నల్లనయ్య ఆదేశం**






**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా చొరవ చూపాలని సచివాలయ కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. 10వ నెంబర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అన్న క్యాంటీన్ పరిశీలించారు. ముందుగా పారిశుద్ధ్య పనితీరును గమనించారు.పారిశుద్ధ్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. రహదారులపై చెత్తాచెదారాలు నిల్వ ఉండరాదని సూచించారు. నిర్ణీత సమయానికి విధులకు హాజరై పనులు ముగించుకోవాలని చెప్పారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, స్వచ్ఛ సచివాలయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రజలలో మరింత అవగాహన తీసుకురావాలని చెప్పారు. అనంతరం అన్న క్యాంటీన్ ను సందర్శించి, ప్రజలకు అందుతున్న ఆహారం వంటి విషయాలు, పారిశుద్ధ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# బాలికలు కష్టపడితేనే భవిష్యత్తులో ఉన్నత ఫలాలు

## కోట్ల ఆర్థిక సహకారంతో కుట్టు మిషన్ల పంపిణీ, మరో రూ.50 వేల ఫర్నిచర్ ఇచ్చేందుకు హామీ





**పూసపాటిరేగ, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** బాలికలు కష్టపడి చదివితేనే ఉన్నత ఫలాలు సాధించవచ్చునన్న ఆశాభావాన్ని జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పూసపాటిరేగ కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశానికి తాసిల్దార్ ఎన్వి రమణ తో కలిసి జనసేన నాయకుడు కోట్ల రఘు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందరరేగా రఘు మాట్లాడుతూ ఎన్డీఏ కోటమి అధికారంలోకి వచ్చాక తల్లికి వందనం పథకం తో పాటు, పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు క ృషి చేస్తున్న విషయాన్ని రఘు గుర్తు చేశారు. విద్యార్థులు ఇప్పటినుంచే కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారన్న ఆశాభావాన్ని రఘు వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాఠశాలకు అవసరమైన రూ.10 వేలు విలువచేసే కుట్టు మిషన్ ను తాసిల్దార్ ఎన్వి రమణతో కలిసి ఆర్థిక సహకారం అందించిన రఘు పాఠశాల అధ్యాపకులకు అందజేశారు. పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు కుర్చీలతో పాటు ప్లాంకులు కొరతగా ఉన్నాయని ప్రిన్సిపాల్ భారతి రఘు ద ృష్టికి తీసుకెళ్లగా రూ.50 వేలు విలువచేసే ఫర్నిచర్ ను వారం రోజుల వ్యవధిలో అందజేయనున్నట్లు రఘు భరోసా ఇవ్వడంతో పాఠశాల యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్





**మెరకముడిదాం, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** మెగా ఈవెంట్స్, మెగా మీటింగ్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందరరేగా మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్లను, తల్లిదండ్రులకు స్థానిక ప్రజాప్రతినిధులలో సమక్షంలో మీటింగ్ నిర్వహించడం విశేషం. మెరకముడిదాం మండలం లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ జూనియర్ కళాశాల సోమలింగాపురంలో మెగా పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశం 3.0 కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశంను ప్రిన్స్ పాల్ పిల్ల. శ్రీనివాస రావు అధ్యక్షన నిర్వహించగా, చినబంటుపల్లి ఎంపీయూపీ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి.రాంబాబులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా తల్లి దండ్రులు పిల్లలకు ఏమి బోధిస్తున్నారో, వాటిని పిల్లలు ఎలా అంచనా వేస్తున్నారు అన్న దానితో పాటు ఇంట్లో తమ పిల్లలకు తల్లి దండ్రులు ఎలా సహాయ పడుతున్నారో ఈ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చర్చకు వస్తాయి. పేరెంట్స్, టీచర్స్ పనితీరు గురించి తెలియజేసే ఒక బహ్రత కార్యక్రమం ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధించే పఠన గ్రహణ శక్తి యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఇంట్లో బోధించుటకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయి. ఇదిలా ఉండగా, చినబంటుపల్లి యంపియూపీ పాఠశాలలో 81 మంది విద్యార్థులు,45 మంది తల్లి దండ్రులు పాల్గొనగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమలింగాపురం జరిగే కార్యక్రమానికి సుమారు విద్యార్థులు 163 మంది తల్లిదండ్రులు 65 మంది హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వము విద్యకిస్తున్న ప్రాధాన్యాన్ని ప్రభుత్వ పథకాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరము విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని అందరూ స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం అయినందుకు కళాశాల ప్రిన్సిపల్ గారు అధ్యాపకులందరినీ అభినందించడం జరిగింది

# 100 శాతం ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తాను : ఎమ్మెల్యే బేబీనాయన



**బాడంగి ,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** బాడంగి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీవెన్స్ దర్బార్ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు మండల-డివిజనల్ స్థాయి 25 శాఖల అధికారులు పాల్గొనడం విశేషం.ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కారానికే మా ప్రథమ ప్రాధాన్యత. అని ప్రతీ అర్జీని మొక్కుబడిగా కాకుండా పరిష్కారం చేస్తామని ఈరోజు వచ్చిన అన్ని అర్జీలపై అధికారులతో ప్రత్యేక రివ్యూ నిర్వహిస్తాను" అని స్పష్టం చేశారు.ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి 88 మంది అర్జీదారులు హాజరై తమ సమస్యలను వివరించారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ 18, గ్రీవెన్స్ రూరల్ డెవలప్మెంట్ (ఎన్ఆర్ఈజీఎస్&ఇతరులు) 12, ఎలక్ట్రిసిటీ 11,రెవెన్యూ శాఖ 15,ఇతర శాఖలు (ఆర్&బి, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆరోగ్యం, ఐసిడిఎస్ , వ్యవసాయం, విద్య, హౌసింగ్ తదితరాలు) -మిగతా అర్జీలు అర్జీలన్నీ వెంటనే పిజిఆర్ఎస్ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేసి సంబంధిత శాఖలకు పంపించామని అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలు 100 శాతం పరిష్కారమయ్యేలా కఠినంగా పర్యవేక్షిస్తానని ఎమ్మెల్యే బేబీనాయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబ, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు ఎల్ సత్యం మరియు పలువురు ప్రజా ప్రతినిధులు తహసిల్దార్ కే వరప్రసాద్ ఎంపీడీవో ఎస్ రామకృష్ణ, తదితర మండల అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల ప్రతినిధులు, పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎన్జీవో కార్యవర్గ సభ్యులు



**లక్క వరపు కోట, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** ఎస్.కోట నియోజకవర్గంలోని కొత్త వలస తాలూకా ఏపీఎన్జిఓ యూనియన్‌కీ కొత్తగా ఎన్నికైన కొత్తవలస కార్య వర్గం సభ్యులు అధ్యక్షులు జెవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని శుక్రవారం ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ని దుస్సాలువాతో సత్కరించారు. అలాగే నూతన కార్యవర్గ సభ్యులకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు తమ ఎన్జిఓ సంఘ సామాజిక భవనము మరమత్తులు కోసం నిదులు కోసం ప్రయత్నించవలసినదిగా కోరటం జరిగింది. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ గౌరవ విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ దృష్టి కీ తీసుకొని వెళ్లి నిధులు కోరుటకు ప్రయత్నిస్తానని చెప్పటం హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో యూనిట్ సభ్యులు జెవి ప్రసాద్, కుమార్, రాధాకృష్ణ, వెంకట్రావు, అప్పారావు, సూర్యారావు, కళావతి, భాగ్యవతి తదితరులు కలిశారు.

# బడి మనది...విద్యార్థుల భాద్యత మనదే

## కలసి కట్టుగా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేద్దాం : సర్పంచ్ లక్ష్మీ




**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** బడి మనదని, విద్యార్థుల అభివృద్ధి చెందేలా భాద్యత కూడా మనమే తీసుకోవాలని నాయుడువలస సర్పంచ్ నడిమింటి లక్ష్మీ అన్నారు. శుక్రవారం పాఠశాలలో బృహత్ తల్లితండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఇంఛార్చ్ ప్రధానోపాధ్యాయులు జె సి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. తల్లి తండ్రులను, ప్రతినిధులను, గ్రామ పెద్దలును, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తరగతి వారిగా విద్యార్థులు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమై విద్యార్థులవిద్యా ప్రగతి, నడవడిక, ఇష్టాలు, లక్ష్యాలు , వెనుకబడి ఉండటానికి కారణాలు , సమగ్ర అభివృద్ధి పత్రాలు, వాటి ప్రాముఖ్యత (హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్) మూల్యాంకనం పుస్తకాలు..వాటి ఆవశ్యకతను తల్లితండ్రులకు వివరించారు. ఈ సమావేశంలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశ నిర్వహించడంలో ప్రభుత్వ ఉద్దే శాన్ని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతినిధులు కలసి కట్టుగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రశానో పాధ్యాయులు జెసి రాజు తెలియచేసారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిపున్ భారత్ మిషన్ ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాల సాధనకు కృషి చేసి విద్యార్థులు సామర్థ్యాలు సాధనకు సహకారం, గౌరవ పెద్దమైన వాతావరణాన్ని కల్పిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. హాజరైన వారందరికి రుచి కరమైన డొక్కా సీతమ్మ మధ్యాన్నం భోజనాన్ని అందించారు. సమావేశంలో ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి, కృష్ణం నాయుడు, రమణ, సచివాలయ సిబ్బంది రామ రాజు, రామకృష్ణ, శేఖర్, ఏఎన్ఎమ్ భవాని, గ్రామ పెద్దలు రవిశంకర్, సింహాచలం, కె.తాత, అంగన్వాడీ కార్యకర్త, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రులకు పేరు తేవాలి : ఎస్ఐ నవీన్ పాడాల్




**లక్క వరపు కోట , డిసెంబర్,05 (మేజర్ న్యూస్) :** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రుల కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎల్ కోట ఎస్ఐ నవీన్ పడాల్ అన్నారు శుక్రవారం ఎల్ కోట జడ్పీ హైస్కూల్‌లో జరిగిన మెగా టీచర్ పేరెంట్స్ డే 3.0 సమావేశం లో ముఖ్య అతిధిగా ఎస్ ఐ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి విద్యార్థులకు ఉచితంగా విద్య, పాఠ్య పుస్తకములు, యూనిఫారంలు, మధ్యాహ్న భోజనాలును అందిస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని, మంచి విద్యాబోధన చేసే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఇక్కడ ఉన్నారని వారిని వినియోగించుకొని విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలని, అలాగే విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు చదివి వారి యొక్క తల్లిదండ్రులు గురువులు గర్వ పడేలా ఉన్నత శిఖరాలను అందుకోవాలని 10 వ తరగతి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని బాగా చదివి మెరుగైన ర్యాంకులు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ మరియు మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాదర్భార్‌లో పాల్గొనున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

**లక్క వరపు కోట, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎల్.కోట మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారం శనివారం ఉదయం ప్రజాదర్భార్ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్య పరిష్కారం సంబంధిత అధికారుల ద్వారా జరిగేలా ఆదేశిస్తారు అని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీ పిల్లలు కలలను సహకారం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

**– తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి – పేరెంట్స్, టీచర్స్ 3.0 ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



**పార్వతీపురం, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి కలలను సహకారం చేయడానికి, వారి విద్యాభివృద్ధి మెరుగుపడటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం పార్వతిపురం మున్సిపాలిటీలో గల కొత్తవలస కెపిఎం హైస్కూల్లో జరిగిన పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధన మెరుగు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఆనందదాయకం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులతో పాటు నాణ్యమైన భోజనాన్ని కూడా విద్యార్థులకు పెడుతుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో అదే మాదిరి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అప్పుడే వారి నుంచి సతాలీతాలు వస్తాయని అన్నారు. రాబోయే పదవ తరగతి ఫలితాల్లో 100కి 100 శాతం సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కష్టపడి, ఇష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తల్లిదండ్రులు పిల్లలకు హితబోధ పలకాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం సారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆన్లైన్లో నిర్వహించిన పోటీ పరీక్షలో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు బహుమతిని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురి ప్రజాప్రతినిధులు, స్థానిక కౌన్సిల్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పిల్లల భవిష్యత్తు కోసం పునరంకితం కావాలి

**– తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసిన ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు – రాష్ట్ర కొప్పల వెలమ కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** పిల్లల భవిష్యత్తు కోసం పునరంకితం కావాలని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు మండల పరిధిలోని నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు పాల్గొన్నారు.

ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభు త్వం పెద్ద ఎత్తున నిధులు వ్యయం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి మౌలిక సదుపాయాలు ఉన్నాయని, అదే విధంగా ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని తెలి పారు. రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు మాట్లాడుతూ దేశానికి ఉపయోగపడే పౌరులను అందించా ల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు ప్రభు త్వ పాఠశాలల్లో విద్యా బోధన మెరు గు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఆనందదాయకమన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులతో పాటు,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ లావేటి గౌరీశ్వరి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలు దోమలకు ఆవాసం కారాదు

**– కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే – వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యదర్శి శశిభూషణ రావు**




**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** దోమలు వ్యాప్తికి నీటి నిల్వ లు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ రంభ శశిభూష ణరావు అన్నారు. మండల పరిధి లోని రావివలస గ్రామంలో శు క్రవారం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. గ్రామ పంచా యతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వ హించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందరరేగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పంచా యతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు మాట్లా డుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివా రణకు అవసరమైన చర్యలు చేపట్ట డం జరుగుతోందని పేర్కొన్నారు. పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచడం జరుగుతుందని వెల్లడించారు. పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతుందని తెలి పారు. పక్కా కాలువల్లో పూడి కలు, తొలగింపు పనులు చేపట్టడం తో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపట్టామని కార్యదర్శి రంభ శశిభూషణరావు చెప్పారు. ఈకార్యక్రమంలో వెలుగు వివోఏ గంట జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది,అంగ న్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాట్సప్ సేవలపై విస్తృత ప్రచారం

**– మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** ప్రజల చేతిలో ప్రభుత్వం అన్న నినాదంతో ప్రజలు తమ పనులు నిమిత్తం ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్ళకుండా ఉండేందుకు ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కి శ్రీకారం చుట్టడం జరిగిందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిధి లోని రావుపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం వాట్సప్ సేవలపై విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామ సచివాలయం సిబ్బంది అంగన్వాడీ సిబ్బందితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అవసరమైన పౌరుషాలను పొందేందుకు ప్రభుత్వ కార్యాల యముకు వెళ్లకుండా ఇందుకు అవసరమైన వాట్సప్ నెంబర్ 9552,300,009 అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొ న్నారు. కేవలం వాట్సాప్ ద్వారానే అన్ని లావాదేవీలను ప్రభుత్వం నిర్వహించడం ఉందని తెలిపారు. దీనిపై అవగాహనకు ఆయా గ్రామాల్లోని సచివాలయ సిబ్బంది ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో పైడితల్లి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తోపాటు అంగన్వాడి సిబ్బంది మద్రాపు సావిత్రి, చింతల అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.శివప్రసాద్



**సీతానగరం డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** మండలం జిఎస్ డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.శివప్రసాద్ నియమితుల య్యారు. ఈ మేరకు ఆయన శు క్రవారం జాయిన్ అవ్వడం జరిగింది. ఈయన జామి మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీని యర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వ హిస్తూ ప్రమోషన్‌పై ఇక్కడ రావడం జరిగిం‌ని తెలుస్తుంది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది తప్పనిసరిగా సమయపాలం పాటించాలని ఎప్పటికప్పుడు సచివాలయం సందర్శించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# సేంద్రీయ వ్యవసాయంతోనే ఆరోగ్యం భద్రం




**చీపురుపల్లి డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా పండిన పంటలను తినడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రకృతి సేంద్రియ వ్యవసాయం డీపీఎం ఆనంద్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో విజన్ బిల్డింగ్ పై శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 15 గ్రామాలలో సేంద్రియ వ్యవసాయం చేయడానికి సర్వే చేసి, సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. మండల వ్యవసాయ అధికారిణి సూర్యకుమారి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయుటకు అవసరమైన సహకారం తమద్వార అందిస్తామని సభ్యులకు తెలిపారు. మండలంలోని గ్రామ ఐక్య సంఘాలన్నీ గ్రామాల అభివృద్ధికి సామాజిక బాధ్యతగా తీసుకావాలని వెలుగు ఏపిఎం ఎన్ అప్పలనాయుడు కోరారు. ప్రధానంగా మహిళా సంఘాల సభ్యులు వారి యొక్క చిన్న చిన్న సంఘాలలోనూ గ్రామ సంఘాలలోనూ రాబోయే ఐదేళ్లకు సంబంధించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని శిక్షణ కాలంలో వివరించామన్నారు. ప్రధానంగా గ్రామ అభివృద్ధికి సంబంధించి కళలు కని వాటిని సాకారం చేసుకోవాడానికి అవసరమైన సూచికలు, వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, వ్యవసాయం, సుస్థిర జీవనోపాదులు, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పులు, సామాజిక భద్రత, సామర్థ్యాల పెంపుదల వంటి అంశాలపై మూడు రోజులు పాటు శిక్షణ కాలంలో సభ్యులకు వివరించడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి తయారుచేసిన ప్రణాళికలను డిఆర్‌డిఏ ద్వారా సర్ఫ్ ఎన్ఆర్ఎల్ఎమ్ వారికి ప్రతిపాదన పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు, వివోఏలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి

### రావుపల్లి పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్

### కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి : జేఈ గోపి గౌరీశంకర్రావు



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి కలలను సాకారం చేసుకునేందుకు అదే విధముగా విద్యాభి వృద్ధిని మరింత మెరుగు పరిచేందుకు కూటమి ప్రభు త్వం కృషి చేయడం జరుగు తుందని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వ హించిన మెగా పేరెంట్స్ మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సర్పంచ్ మహేష్ పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వ హించిన మెగా పేరెంట్స్చ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు మాట్లాడారు. రావుపల్లిలో జరిగిన సమావేశంలో సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన మెరుగు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఆనందదాయకమన్నారు. గరుగు బిల్లి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో మండల ఇంజనీరింగ్ అధికారి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ర్థుల పట్ల ఉపాధ్యాయులు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో అదే మాదిరి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల కళా శాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు రావడంతో పాటు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0




**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నేడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా ఉదయం 9 గంటలకు తల్లిదండ్రులు అతిథులు పూర్వ విద్యార్థులు అధికారు లకు స్వాగతం పలకడం జరిగింది.. తరగతి గదుల్లో తల్లిదండ్రులతో విద్యార్థులు యొక్క ప్రగతి నివేదిక తెలిపి త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనో సూచనలు చేయడం జరిగింది.. అదేవిధంగా తరగతి గదిలో మానసిక ఆరోగ్యము మరియు నైపుణ్య విద్య మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండుటకు సంబంధించిన విషయాలను వీడియోలలో ప్రదర్శించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక వసతుల గురించి పబ్లిక్ పరీక్షల్లో శత శాతమ్ ఉత్తీర్ణత కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించడం జరిగింది.. కళాశాలకు సంబంధించిన ప్రగతి నివేదికను ప్రిన్సిపాల్ గారు వివరించడం జరిగిం . ఈ సమావేశమునకు కళాశాల పూర్వపు విద్యార్థులు సీతంపేట డిగ్రీ కళాశాల మ్యాథమెటిక్స్ లెక్చరర్ ఎస్ రవికుమార్ మరియు బొబ్బిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న పి చిన్నం నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై తమ అమూల్యమైన సందేశాలతో విద్యార్థులను ఉత్తేజపరిచారు.. ఈ సందర్భేగా ముఖ్య అతిథిగా హాజరైన చిన్నం నాయుడు తన తాతయ్య నానమ్మల పేరిట పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు 10,000 మరియు 5000 బహుమతి అందజేస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైలశంకరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు,, గేదెల గోవిందరావు, చంద్రరావు ఇతర అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తల్లిదండ్రులు అధ్యాపకులు విద్యార్థులు తో సహ పంక్తి భోజనం చేయడం జరిగింది. శివానంద రావు మందన సమర్పనతో కార్యక్రమం ముగిసింది.

## మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించిన విద్యార్థినికి పారితోషకం

### - వైసీపీ నాయకులు మావుడి శ్రీనివాసరావు పదివేల రూపాయలు అందజేత



**మక్కువ, డిసెంబర్ 5, (మేజర్ న్యూస్) :** ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించి పలు సమస్యలపై అనర్గళంగా మాట్లాడిన పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ గ్రామానికి చెందిన లెంక సౌమ్య సాయికి వైసిపి నేత మావుడి శ్రీనువాసరావు అభినందిస్తూ నగద పారితోషకం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో తమ ప్రతిభను కనబరిచిన లంక సౌమ్య సాయి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులతో పాటు, విద్యాశాఖ మంత్రివర్యులు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోన్న సంగతి తెలిసిందే. అంతేగాక వారిచే మెడల్ ని అందుకున్న మన మక్కువ అమ్మాయి లెంక సౌమ్య సాయిని అభినందిస్తూ ఇటీవలే స్వర్గస్తులైన తన తల్లి గారైన మావుడి అరుణమ్మ జ్ఞాపకార్థంగి పది వేల రూపాయల నగదును లెంక సౌమ్య సాయికి వైసిపి నేత మావుడి శ్రీనివాసరావు తమ స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య సాయి ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం అందిస్తు, మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలని స్కూల్ శాలువాతో సత్కరించి తన సహచర అధ్యాపక బృందాన్ని అభినందించారు.

### బొబ్బిలి ఐటిఐ ప్రక్కన పర్యాటక శాఖ భూమిని

## ఎవరికి లీజులకు ఇవ్వలేదు : సిపిఎం పార్టీకి తెలిపిన ఆర్డీవో



**బొబ్బిలి, డిసెంబర్ 05: మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ విజయనగరం వారికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శంకర్రావు పర్యటక శాఖకు సంబంధించిన సర్వే నెం.223-2 కు భూమి ప్రైవేటు వ్యక్తికి భదలాయించడమైనదని ఆ భూమి ప్రభుత్వ అవసరాలకు, ప్రజల అవసరాలకు ఉపయోగించాలి కానీ వ్యాపారం పేరుతో ప్రైవేటు వ్యక్తికి అప్పగించరాదని అర్జీ చేయడమైనది. సదరు ఫిర్యాదులో పేర్కొన్న బడిన అంశములు మేరకు తాసిల్దార్ బొబ్బిలి వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఐటిఐ కాలనీ ప్రక్కన పర్యాటక శాఖ వారికి అప్పగించడం అయినదనియు సదరు భూమిపై ఎటువంటి లీజులు ఇవ్వబడలేదనియు తాసిల్దార్ బొబ్బిలి వారు నివేదిక ద్వారా తెలియపరచినందున అదే విషయమును దరఖాస్తుదారులైన పొట్నూరు శంకర్రావు సిపిఎం పార్టీ వారికి ఎండార్స్మెంట్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు తెలియజేసియున్నారు. ఈ విషయంలో ఆర్డీవో రామ్మోహన రావు సదరు స్థలాన్ని ఎవరికి లీజుకు ఇవ్వలేదని తమకు తెలిపారని సిపిఎం నాయకులు తెలిపారు.

## స్క్రబ్ టైఫస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి : డిడిఓ



**చీపురుపల్లి డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** ఇటీవల వ్యాప్తి చెందుతున్న స్క్రబ్ టైఫస్ గ్రామాలలో ప్రభల కుండా అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని డివిజనల్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమసుందరరావు సూచించారు. శుక్రవారం కర్లాం గ్రామపంచాయతీలో గల సంపద తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ప్రత్యేకించి ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది గ్రామాలలో జ్వరాలు పై సర్వే జరిపి పరీక్షలు నిర్వహించాలన్నారు. మండలంలోని కర్లాం గ్రామంలోని (ఎస్ డబ్ల్యూ పీసీ) తడి చెత్త, పొడి చెత్త నిల్వల కేంద్రాన్ని శిక్షణ కేంద్రంగా మార్పు చేయాలని ఆయన అన్నారు. గ్రామాల్లో వీధుల వారీగా సేకరిస్తున్న తడి, పొడి చెత్త నిల్వలను వేరుచేసి, సేంద్రీయ ఎరువులు తయారు చేసే సంపద తయారీ కేంద్రాలుగా మార్చాలని ఆయన కోరారు. గ్రామాలలో ఎక్కడ చెత్త నిల్వలు పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు తొలగించి వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ పాలకవర్గం, సిబ్బందికి సూచించారు. ప్రధానంగా వ్యవసాయదారులకు పురుగులు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. త్వరలోనే తడి, పొడి చెత్త నిల్వ కేంద్రాలు సంపద కేంద్రాల పై శిక్షణ తరగతులు నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న వాట్సప్ గవర్నెన్స్ లో పాల్గొని వాట్సాప్ గవర్నెన్స్ ప్రత్యేకతను ప్రజలకు వివరించారు. ఈ పర్యటనలో డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, రిసోర్స్ పర్సన్ సుప్రియ, గ్రామ పెద్దలు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పండగలా ప్రతి పాఠశాలలో టీచర్ పేరెంట్స్ మీటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్సీ



**లక్క వరపు కోట డిసెంబర్ 5, (మేజర్ న్యూస్) :** మండలంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన టీచర్ పేరెంట్స్ 3.0 మీటింగ్ ప్రతి పాఠశాలలో పండగను తలపించింది ప్రతి పాఠశాలను అందంగా అలంకరించి తల్లి దండ్రులను గౌరవం గా ఆహ్వానిస్తూ అలాగే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం తో అన్ని పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా అన్ని పాఠశాలల కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తల్లి దండ్రులు పాల్గొన్నారు అలాగే ఆయా పాఠశాలల ఎచ్ ఏం లు మండల విద్యాశాఖ అధికారులు పిల్లలకు విద్య యొక్క ఆవశ్యకత చదువు ఇచ్చే గౌరవం హెూదా ల గురించి మంచి పోటీ తత్వం తో చదివి మంచి మార్కులు ఎలా సాధించాలో వివరించారు ఎల్ కోట కేజీ బి వి అలాగే చందులూరు లో జరిగిన సమావేశం లో ఎమ్మెల్సీ ఇందు కూరి రఘు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ పేరెంట్ టీచర్ సమావేశం ద్వారా విద్యార్థి ఇంటి వద్ద ఏ విదంగా చదువు తున్నది తల్లి దండ్రులు ద్వారా ఉపాధ్యాయులు స్కూల్లో ఎలా ఉంటున్నది ఉపాధ్యాయులు ద్వారా తల్లి దండ్రులు తెలుసు కునే అవకాశం ఏర్పడి లోటు పాట్లు సరి దిద్దు కోవాలి అని ప్రభుత్వం ఆలోచన గా ఎమ్మెల్సీ తెలిపారు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని అవకాశాలు వినియోగించుకుని వున్నత స్థానాలకు ఎదగాలి అని ఎమ్మెల్సీ సూచించారు ఈ కార్యక్రమం లో ఏం ఈ ఓ లు కుర్మా రావు శ్రీనివాస్ ఆయా పాఠశాలల ఎచ్ఏంలు సర్పంచ్లు ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరణ



**చీపురుపల్లి డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు గారి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఆశయాలకు అనుగుణంగా ప్రతీ వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు రామ మల్లిక్ నాయుడు కృషి చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజల చెంతకే పాలనను తీసుకువచ్చి, నిస్వార్థ సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

# మెగా పేరెంట్స్ డే విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం : ఎమ్మెల్యే బేబీ నాయన

బాడంగి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగులు విస్తృతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రిన్సిపాల్ కెవి రమణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్ విజయకుమారి, కేజీబీవీలో ప్రిన్సిపాల్ జి హరిత ఆధ్వర్యంలో పండగ వాతావరణం లో నిర్వహించారు ప్రత్యేకించి బాడంగి జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత స్థాయి ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి" అని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకొని చెడు అలవాట్లకు దూరంగా





ఉండాలని, చదువులో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత శ్రీకాకుళం సూపరింటెండెంట్ ఇంజనీర్ నాగిరెడ్డి కృష్ణమూర్తి హాజరై విద్యార్థులతో అనుభవాలు పంచుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే వరప్రసాద్ ఎంపీడీవో ఎస్ రామకృష్ణ టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పిఎ సిఎస్ చైర్మన్లు బొంతు త్రినాధ నాయుడు, ఎల్ సత్యం బాడంగి ప్రజాప్రతినిధులు దేవరపల్లి శ్రీనివాసరావు కండి రమేష్ టీడీపీ నాయకులు, పలు డిపార్ట్మెంట్ కి చెందిన అధికారులు ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసమే మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 మీటింగ్. ఎమ్మెల్యే



**కొత్తవలస డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ డే పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ డే సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు అధ్యక్షతన ఎంఈఓ లు శ్రీదేవి. శ్రీనివాస రావు సమక్షంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సమున్నత లక్ష్యంతో ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక బాధ్యత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలియజేశారు. పాఠశాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు. పాఠశాలలో సాధించిన ప్రగతి విద్యార్థుల అభ్యున్నతికి ఈ పేరెంట్స్ టీచర్స్ మెగా ఈవెంట్లు దోహదపడతాయని తెలిపారు. పాఠశాల కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ విద్యార్థులతో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు ప్రతిజ్ఞ చేపించారు...విద్యా విలువలను పెంపొందించేందుకు చాగంటి కోటేశ్వరరావు గారితో ప్రవచనాలు ఇప్పించామని.. తల్లికి చెప్పలేని పనిని ఎప్పుడూ చేయకూడదని చాగంటి చెప్పారని తెలిపారు. కొత్తగా హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రులకు ఇవ్వనున్నారు.

## మెగా పేరెంట్, టీచర్ మీట్‌లో పాల్గొన్న సర్పంచ్ వసుంధర



**బొబ్బిలి, డిసెంబర్ 05, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, కమ్మవలస, ముత్తావలస పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్, టీచర్ మీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ పిల్లా వసుంధర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముందుగా విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను, టాయిలెట్ నిర్వాహణ కోసం అడిగి తెలుసుకొన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థుల పురోగతి, బలాలు, బలహీనతలు, భవిష్యత్తు ప్రణాళికలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పేటెంట్స్ కమిటీ సభ్యులు చర్చించడానికి ఇది ఒక మంచి అవకాశం అని, పిల్లల పనితీరు, ప్రవర్తన, సబ్జెక్టులలో వారి ఆసక్తి, నైపుణ్యాలు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు ను అడిగి తెలుసుకోవాలని, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు తో పాటు, తల్లిదండ్రుల సహకారం కూడా ఉండాలని ఆకాంక్షించారు., పిల్లలను మొబైల్ ఫోన్ నుండి దూరంగా ఉంచాలని, వీటి వలన పిల్లల జ్ఞాపక శక్తి నసిస్తున్నందని తెలియచేశారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్ పిల్లలు అందరినీ మన ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా నాతో పాటు గ్రామ పెద్దలు, నాయకులు, యువత, తల్లిదండ్రులు, పేటెంట్స్ కమిటీ సభ్యులు అందరం కృషి చేయాలని తెలియచేశారు.. అనంతరం మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో కలిసి కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,పేటెంట్స్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్‌లకి జీతాలు చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే బేబినాయనకు వినతి



**బొబ్బిలి, డిసెంబర్ 05: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు బేబీ నాయనకి సిఐటియు ఆధ్వర్యంలో గ్రామాలు శుభ్రం చేస్తున్నటువంటి గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వాలని పెంచిన హెల్త్ అలవెన్స్ 4 వేలు ఇవ్వాలని బకాయి ఉన్న జీతాలు వెంటనే క్లియర్ చేయాలని కోరుతూ శుక్రవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. శాసనసభ్యులు స్పందిస్తూ బకాయి ఉన్న గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు వెంటనే ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు గ్రీన్ అంబాసిడర్లు కి జీతాలు ఇచ్చిన తర్వాతే పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ఆయన అధికారులకు కళాఖండిగా చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐటియు విజనగరం జిల్లా కమిటీ సభ్యులు ఏ.సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## బిపిఎం స్కూల్‌లో ఘనంగా మెగా పేరెంట్, టీచర్ మీట్



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** నగరంలో బి పిఎంఎం స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీట్ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకుడు గొల్ల కోటి గురునాధరావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సుస్థిర వ్యవసాయ విధానాలపై అవగాహన ఉండాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 5, మేజర్ న్యూస్ :** సుస్థిర వ్యవసాయ విధానాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని గాజులరేగ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డా. వై. సంధ్యారాణి అన్నారు. ప్రపంచ మట్టి దినోత్సవం సందర్భంగా శుక్రవారం సెంచూరియన్ స్కూల్ ఆఫ్ స్మార్ట్ అగ్రికల్చర్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. వై. సంధ్యారాణి వ్యవసాయ విద్యార్థులకు మట్టి ఆరోగ్యం, సంరక్షణ పద్ధతులు, సుస్థిర వ్యవసాయ విధానాలపై విలువైన సూచనలు అందించారు. ఆ తరువాత సోయల్ అడాప్షన్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్యాంపస్‌లోని నిర్దిష్ట మట్టి భాగాలను దత్తత తీసుకుని ప్రతి సీజన్‌లో మట్టి పరీక్షలు నిర్వహించడం, మార్పులను గమనించడం, మట్టి ఆరోగ్యం మెరుగుపడే విధానాలను అమలు చేయడం వంటి పనులను చేపట్టాలన్నారు. అనంతరం సోయిల్ కన్సర్వేషన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ వేద, డాక్టర్ పుష్పలత, డాక్టర్ అనీల్ కుమార్ తోపాటు వ్యవసాయ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి సులభమైన మార్గాన్ని అందిస్తున్న SBER

**విశాఖపట్నం, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** స్బెర్‌బ్యాంక్, రష్యా యొక్క అతిపెద్ద బ్యాంక్‌మరియు JSC ఫస్ట్ అసెట్ మేనేజ్మెంట్ కలిసి ఫస్ట్-ఇండియా అనే కొత్త మ్యూచువల్ ఫండ్‌ను ఆవిష్కరించాయి. ఈ ఫండ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (NSE) యొక్క ప్రధాన సూచిక నిఫ్టీ 50 ఇండెక్స్ (NSEI) పనితీరును అనుసరించే పెట్టుబడి అవకాశాలను అందిస్తుంది. ఈ ప్రారంభాన్ని మిస్టర్ హెర్మన్ గ్రెఫ్, స్బెర్‌బ్యాంక్ సిఇఒ మరియు ఎగ్జిక్యూటివ్ బోర్డు ఛైర్మన్, తన భారత పర్యటన సందర్భంగా NSEలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు అత్యంతగా అనుసరించే ఈక్విటీ సూచికలలో నిఫ్టీ 50 ఒకటి. భారత ఆర్థికవ్యవస్థలోని 15 కీలక రంగాలను ప్రతినిధ్యం చేస్తూ, ఎన్ఎస్ఈలో జాబితా చేయబడిన 50 లార్జ్-క్యాప్, అధిక లిక్విడిటీ గల కంపెనీలు ఈ సూచికలో ఉంటాయి. భారతదేశంలోనే నిఫ్టీ 50ని అనుసరించే 45కిపైగా పాసివ్ ఫండ్లు ఉండగా, అంతర్జాతీయంగా మరొక 22 పాసివ్ ఫండ్లు ఈ సూచికను ట్రాక్ చేస్తాయి. 1996లో ప్రారంభమైన నిఫ్టీ 50, వచ్చే 2026 ఏప్రిల్ 22న తన 30వ వార్షికోత్సవాన్ని జరుపుకోబోతోంది. ఆశిష్ కుమార్ చౌహాన్, MD & CEO, NSE"నిఫ్టీ 50కు అనుసంధానించిన పెట్టుబడి పరిష్కారాలను ప్రారంభిస్తున్న




స్బెర్‌బ్యాంక్‌కు మేము మద్దతు అందిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇవి రష్యన్ పెట్టుబడిదారులకు భారత ఈక్విటీ వృద్ధికి సరళమైన మరియు నమ్మదగిన ప్రాప్తిని అందిస్తూ, రెండు దేశాల మధ్య మూలధన ప్రవాహాలను బలోపేతం చేస్తాయి.ఈ కార్యక్రమం భారత మార్కెట్లపై ఉన్న బలమైన నమ్మకాన్ని ప్రతిబింబించడమే కాకుండా, భారత-రష్యా ఆర్థిక సహకారాన్ని మరింత బలపరుస్తోంది. లిక్విడిటీ మరియు పారదర్శకతను పెంపొందించడంలో, మార్కెట్ కనెక్టివిటీని మెరుగుపరచడంలో.

# మంచినీటి సరఫరాకు ట్యాంకర్ సిద్ధం




**- సేవా దృక్పథం తో ఎంపిహెచ్ డవలపర్స్ అధినేత బామిడి రాజు**

**కొత్తూరు, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామానికి చెందిన సామాజిక వేత్త ఎంపిహెచ్ డవలపర్స్ అధినేత బామిడి రాజు మరోసారి తన ఔదార్యం చాటుకోడానికి రంగం సిద్ధం చేశారు. హైదరాబాద్ లో స్థిరాస్తి వ్యాపారం లో స్థిరపడిన ఆయన తన పుట్టిన స్వగ్రామం పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు. పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, రేషన్ కార్డులు లేనివారికి కార్డులు వచ్చేటట్లు కృషి చేశారు. ఇదిలా ఉండగా మారుమూల నీటి ఎద్దడి గల గిరిజన గిరిజన గ్రామాల్లో మంచినీటి సరఫరా కోసం మంచి నీటి ట్యాంకర్ సిద్ధం చేశారు. వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్యాంకర్ సిద్ధం చేశారు. తన తల్లి స్వర్గీయ సుశీల పేరున నీటి సరఫరా చేయాలని నిర్ణయించి నట్లు రాజు సన్నిహితులు వెల్లడించారు. నీటి ఎద్దడి మారుమూల గ్రామాల దాహా ర్తిని కొంతమేరకు తీర్చాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయం.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం



**మెలియాపుట్టి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** విద్యతోనే అభివృద్ధి సాధించవచ్చునని మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. మెలియాపుట్టి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ డే 3.0 కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు అధిక ప్రాధాన్యత నిచ్చి విద్యాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. తామంతా ఈ పాఠశాలలోనే చదువుకొని ఉన్నతంగా ఎదిగామని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ప్రభుత్వం అమలు చేసే విద్యాభివృద్ధి పథకాలను వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు చదువుకునేందుకు ఆహ్లాదకరమైన తరగతి గదులు, ఫర్నీచర్ ప్రభుత్వాలు సమకూరుస్తున్నాయన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు, మధ్యాహ్న భోజనం, యూనిఫారాలు వంటివి విద్యార్థులకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు వైపు దృష్టిసారించాలన్నారు. ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, జిల్లా ఉన్నతాధికారులుగా, ఉపాధ్యాయులుగా, అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థుల ప్రగతిని గూర్చి ప్రోగ్రెస్ రికార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక తీసుకుంటేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. అలాగే కేజీబీ పాఠశాలలో ఎస్ ఓ. రమ్య,నలంద పబ్లిక్ స్కూల్లో ప్రిన్సిపాల్ జె ఎస్ ప్రతాప్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే సమావేశాలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలో అన్ని పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు, నాయకుల ఆధ్వర్యంలో పిటిఎం సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు జీ. గోవిందరావు, సర్పంచ్ ప్రతినిధి రేఖాన వాసు, ఎంపీటీసీ ప్రతినిధి. పోలాకి జయమునిరావు, బస్వపరమేశ్ రెడ్డి, ఎస్.ఎం.సి చైర్మన్ మల్లిపెద్ది శ్రావణి, వైస్ చైర్మన్ కోట నూకరాజు, దుక్క. శంకర్ రెడ్డి, గాలి రామకృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతిష్టతకు చర్యలు

**- బీజేపీ అనుబంధ విభాగాలైన మోర్చ కమిటీలకు అధ్యక్షులు నియామకం**

**- జిల్లాలో ఆత్మ నిర్భర భారత్ కార్యక్రమం పై విస్తృత ప్రచారం**



**కొత్తూరు, డిశంబర్ 05, మేజర్‌న్యూస్:** జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తన చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగం గా పార్టీ అనుబంధ విభాగాలైన ఏడు మోర్చుల కు పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచనలు మేరకు అధ్యక్షులు నియామానికి శ్రీకారం చుట్టారు వీటిలో మూడు కమిటీలకు అధ్యక్షులను నియమించారు. మహిళా మోర్చ అధ్యక్షురాలుగా ప్రముఖ గైనకాలిజిస్ట్ పైడి సింధూర,జిల్లా ఓ బి సి మోర్చ అధ్యక్షులు గా పలాసకు చెందిన లక్కోజు ధర్మరావు,జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు గా కిల్లి లక్ష్మణరావు ని నియమించారు. మిగిలిన నాలుగు కమిటీలకు అధ్యక్షపదవులు భర్తీ చేయాల్సివుంది. సంస్థాగతంగా మూడింట రెండొంతులు పూర్తి కాగా మిగిలిన మండలాల్లో కన్వీనర్లు ను నియమించారు. పూర్తి చేయాల్సివుంది. జిల్లాలో ఆత్మ నిర్భర భారత్ కార్యక్రమం పై ప్రతీ ఇంటా స్వదేశీ -ఇంటింటా స్వదేశీ అన్న నినాదం కొంత మేరకు ప్రజల్లోనికి తీసుకొని వెళ్ళమన్నా భావం ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమౌతోంది. గతం లో పార్టీ మనుగడ లేని జిల్లాలో చాపక్రింద నీరులా పార్టీ విస్తరించడం నగ్న సత్యం. సిరిపురం జిల్లా పగ్గాలు చేపట్టిన తర్వాత కార్యకర్తలకు నాయకులకు నేనున్నాని భరోసా ఇస్తూ పార్టీ బలోపేతం దిశగా సాగుతోంది. పార్టీ కార్యక్రమాలు కొంత మేర తనదైన శైలిలో ప్రజల్లోనికి తీసుకొని వెళ్లడం గమనార్హం. కూటమి ప్రభుత్వంలో బీజేపీ పాత్ర గూర్చి సిరిపురం తన ప్రచారంలో వివరిస్తున్నారు. సంస్థాగత నిర్మాణం పటిష్టంగా చేపట్టారు.

# వేరుశెనగ విత్తనాలు పంపిణీ



**మెలియాపుట్టి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** రైతులకు అవసరమైన వేరుశనగ విత్తనాలు ప్రభుత్వం సబ్సిడీకి అందజేస్తున్నదని పిఎసిఎస్ సలాన మోహనరావు అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండలం పట్టుపురం గ్రామ సచివాలయంలో రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు రైతులకు సబ్సిడీతో కూడిన వేరుశనగ విత్తనాలు అందజేస్తున్నామన్నారు. రైతుల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు అందిస్తున్నారని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతోపాటు మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, బైరసింగి దినకర్, సయ్యద్ సిలార్, ఏవో ఎస్ దానకర్ణుడు, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురం లో పూడిక తీత పనులు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** మండలంలో హనుమంతు నాయుడుపేట పంచాయితీ సీతారాం పురం గ్రామంలో శుక్రవారం పంచాయతీ సెక్రెటరీ కోట అనిల్ ప్రభాస్ ఆధ్వర్యంలో పూడికి తీత పనులు నిర్వహించారు. మురికి కాలువలో పారిశుద్ధ కార్మికులు పూడికలు తొలగించి సీసీ డ్రైన్ లో బ్లీచింగ్ చల్లారు. పంచాయతీ సెక్రెటరీ ప్రజలతో మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.



# రహదారి ఇరువైపులా ఆక్రమణతో ట్రాఫిక్ సమస్యలు

**– పట్టించుకోని.. పంచాయితీ ఆర్ అండ్ బి అధికారులు**



**పాడేరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో వాహన చోదకులు పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు తొలగించడంలో పంచాయితీ ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రహదారుల సహితం ఆక్రమించుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ రెండు మూడు నెలలు పర్యాటకుల తాకిడి అధికంగా ఉండడంతో మరింత రద్దీ తిరిగి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. వ్యాపారులు రోడ్డు ఇరువైపులా పార్కింగ్ స్థలాలను కూడా వదిలిపెట్టకుండా వారి వ్యాపార సముదాయాలు రోడ్డు మధ్య వరకు వస్తున్న పరిస్థితి నెలకొంది. సినిమా హాల్ సెంటర్ పిఎంఆర్సి జంక్షన్ తదితర ప్రాంతాలలో రహదారి ఇరువైపులా ఉన్న ఆక్రమణను తొలగించినప్పటికీ మరీ మెల్లిమెల్లిగా రహదారి పైన వారి వ్యాపార సముదాయాలు నెలకొల్పుతున్నారు. సాయి లాడ్జికి అనుకొని నాని స్వీట్ షాప్ యజమానికి రెవెన్యూ అధికారులు హెచ్చరించినప్పటికీ రోడ్డు సగానికి ఆయన వ్యాపార సముదాయాన్ని అమర్చుకుని ఉండడం అధికారుల తేటతెల్లమవుతుంది. ట్రాఫిక్ సమస్య నియంత్రణకు పోలీస్ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ ఆక్రమణలు తొలగించకపోవడంతో పార్కింగ్ స్థలాలు లేక లాడ్జిల ముందు హెూటల్స్ వ్యాపార సముదాయాల వద్ద పర్యాటకుల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణలు తొలగించాలని గిరిజన ప్రజా సంఘాలు కోరుతున్నారు.

# క్రీడాకారులకు అండ ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సాయం

**– జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలి**

**: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



**పాడేరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్ శుక్రవారం తన ఛాంబర్ లో అంతర్రాష్ట్ర సీనియర్ ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ?రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారులకు ఈ సాయం అందించడం ద్వారా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి కలెక్టర్ చొరవ చూపారు. ?ఈ అంతర్రాష్ట్ర సీనియర్ ఆర్చరీ పోటీలు ఈ నెల 11 మరియు 12 తేదీలలో తెలంగాణ రాష్ట్ర రాజధానియైన హైదరాబాదులో నిర్వహించబడతాయి. జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి, జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలి అని ఆకాంక్షించారు. ?ఆర్థిక సహాయం అందుకున్న క్రీడాకారులను జిల్లా కలెక్టర్ తో పాటు, డిఎస్డిఓ, ఇతర ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ప్రోత్సాహం క్రీడాకారులకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుందని అధికారులు తెలియజేశారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**– సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**

**– పిజిఆర్ఎస్ కు 95 అర్జీలు : జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 95 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్ , పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో ఎస్ విఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని పాడేరు మండలం పాడేరు పంచాయతీ లోచలి పుట్టు గ్రామానికి చెందిన జి పార్వతి ఇంటి పట్టా ఇచ్చారు కానీ ఇంటి నిర్మాణానికి స్థలం మంజూరు చేయలేదని అర్జీ సమర్పించారు. హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ బొద్ద పుట్టు గ్రామానికి చెందిన టి.రోయిలా పెన్షన్ మంజూరు చేయమని కోరారు. చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయితీ గేర్రెల గడ్డ గ్రామానికి చెందిన జి శ్యామల సర్పంచ్ జి.వెంకటస్వామి, జి రాజేశ్వరి ఆశా వర్కర్ గ్రామానికి నూతన అంగనవాడి కేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ పనగరాయి, సరియాపల్లి గ్రామానికి చెందిన జి. నిర్మల, ఎంపీటీసీ గ్రామంలో విద్యుత్తు డిటిఆర్ పాడైనందున కొత్తది ఏర్పాటు చేయాలని కోరారు. హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జి వలస గ్రామానికి చెందిన మజ్జి హరి, ఎంపీటీసీ, బాకురువలస గ్రామం నుండి సొంటారి పాడు గ్రామం వరకు ఐదున్నర కిలోమీటర్లు రహదారి నిర్మాణం చేపట్టమని విన్నవించారు. పాడేరు మండలం వంజంగి పంచాయతీ పోతురాజు మెట్ట, వైసంపాలు, రాసమెట్టి గ్రామాలకు పాఠశాల నిర్మాణం చేపట్టమని గ్రామాలకు చెందిన కె రాజారావు కే యేసయ్య బాబు, పి కొండయ్య బాబు కోరారు. పాడేరు మండలం జి. ముంచింగి పుట్టు పంచాయతీ కొత్త వీధికి చెందిన పి. పద్మ, వి. కన్యాకుమారి, పి. స్వాతి మంచినీటి కొళాయి మంజూరు చేయమని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణ మూర్తి నాయక్ , జిల్లా మత్స్య శాఖ అధికారి సూర్య రావు, జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి జగన్మోహన్ రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి. రమణా రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, పాడేరు ఐటిడిఏ ఏవో హేమలత పలువురు తాహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలి..



**పాడేరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటి మరియు విద్యాశాఖ మంత్రులు, నారా లోకేష్,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ మీటింగ్ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం పాడేరు మేజర్ పంచాయతీ పాత పాడేరు ప్రైమరీ స్కూల్, గుడివాడ అప్పర్ ప్రైమరీ స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విద్యావ్యవస్థ గవర్నమెంట్ స్కూల్లో పటిష్టం చేయాలని మంచి విద్య మంచి భోజనం మంచి ఆరోగ్యం పిల్లలకు సంబంధించిన అన్ని వసతులు కల్పించిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మాజీ మంత్రి మణి కుమారి, టూరిజం డైరెక్టర్ కిలో రమేష్ నాయుడు, ప్రధాన ఉపాధ్యాయులు, ఫుడ్ కమిటీ ప్రతినిధులు, పేరెంట్స్ కమిటీ మెంబర్లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# BCCI మరియు అడిడాస్ సరికొత్త టీమ్ ఇండియా T20 ప్రపంచ కప్ 2026 జెర్సీని ఆవిష్కరణ




**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** భారత క్రికెట్ జట్టు అధికారిక కిట్ స్పాన్సర్ అయిన అడిడాస్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI)తో కలిసి, రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సరికొత్త టీమ్ ఇండియా T20 ప్రపంచ కప్ 2026 జెర్సీని ఆవిష్కరించింది. ఈ జెర్సీని మొదట భారతదేశం మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగిన వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ సందర్భంగా ఆవిష్కరించారు, దీనిని స్టేడియంలో ఉన్న ప్రజలు చూశారు, దీని కారణంగా స్టేడియం మొత్తం భారత క్రికెట్ వేడుకలో మునిగిపోయింది. అడిడాస్ మరియు BCCI ఈ జెర్సీని ఆవిష్కరించడం వెనుక లక్ష్యం అభిమానులను ఆటకు దగ్గరగా తీసుకురావడం మరియు ఈ జెర్సీని ఆటగాళ్ళు, అభిమానులు మరియు దేశం మధ్య ఐక్యతకు శక్తివంతమైన చిహ్నంగా మార్చడం. ఈ కొత్త జెర్సీ బోల్డ్, రెట్రో డిజైన్‌ను ఆధునిక, అధిక-పనితీరు గల సిల్హౌట్‌తో మిళితం చేసింది. 1990 చారల ఇండియా జెర్సీ నుండి ప్రేరణ పొందిన ఈ కిట్ రెట్రో ట్విస్ట్‌తో ఆధునిక నమూనాలను కలిగి ఉంది. 2024 T20 ప్రపంచ కప్ విజేత జెర్సీ నుండి నెక్‌లైన్ అలాగే ఉంచబడింది. వేడి వాతావరణం కోసం, ఇది అడిడాస్ యొక్క తాజా క్లైమాకూల్ం మెటీరియల్‌తో బాడీ-మ్యాప్ చేయబడిన, 3D-ఇంజనీరింగ్ మెకానికల్ స్ట్రెచ్ ఫాబ్రిక్‌లను కలిగి ఉంటుంది, ఇది చెమటను త్వరగా తుడుచుకుంటుంది మరియు ఆటగాళ్లను ఎక్కువసేపు పొడిగా ఉంచుతుంది. శ్వాసక్రియ కోసం మూడు చిల్లులు గల స్ట్రిప్ టేపులు అందించబడ్డాయి.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

### – మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత

**ఆమదాలవలస, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ అధ్యక్షతన మెగా పేరెంట్స్ 3.0 సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి విద్యార్థికి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందిస్తుందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రతిరోజు భోజనం అమలు చేస్తుందని, విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, రికార్డు మెటీరియల్, ఎంసెట్ ఎగ్జామ్ కు కూడా ట్రైనింగ్ ఇవ్వడమే కాకుండా పుస్తకాలు కూడా ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మంచి మంచి పథకాలతో ముందుకు వస్తామని చెప్పారు. నేటి యువత చెడు దారిన పడకుండా వారి భవిష్యత్తును వారే చక్క దిద్దుకోవాలని, వీటికి కావలసిన పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వం, కళాశాల అధ్యాపకులు అందిస్తున్నారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రాంగణంలో అమర్చిన సైన్స్ ఎగ్జిబిషన్, మెటీరియల్, బుక్స్, ల్యాబ్స్, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాల ఫోటో స్టాల్ తల్లిదండ్రులు సందర్శించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.




## తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న అయ్యప్ప స్వాములు



**ఆమదాలవలస, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నుండి ఈనెల 1వ తేదీ ఇరుముడి కట్టుకొని తమ్మినేని విద్యాసాగర్(తంబి) గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరిన అయ్యప్ప స్వాములు శిష్య బృందం శబరిమలలో వెలసిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఇరుముడులను సమర్పించుకొని, నెయ్యాభిషేకం చేసుకుని అనంతరం శబరిమలతో పాటు పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకుని తిరుపతి బయలుదేరి శుక్రవారం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అవుతున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు సీల్ల మల్లికార్జున రావు, నాగరాజు,ముద్దాడ గోవిందరావు, గోండు రమణమూర్తి, వెంకన్న, కెవి రమణమూర్తి, అన్నెపూ సురేష్, రేగన సత్యనారాయణ, రమణ స్వామి, కన్నిస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి హుండీ ఆదాయం రూ.64,599

**మెళియాపుట్టి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టిలో కొలువైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు చేపట్టారు. దేవా దాయ శాఖ ఈవో వాసుదేవరావు అధ్యక్షతన, ఆలయ అర్చకుడు గోకుల్ కృష్ణ రతో సిబ్బంది, భక్తుల ఆధ్వర్యంలో హుండీ లెక్కించగా 19 నెలలకుగాను రూ. 64, 599 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. టెక్కలి గ్రూప్ పర్యవేక్షకురాలు పి.పి. మనస్వి, తదితరులు ఉన్నారు




## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలో ప్రథమ స్థానం

### – క్రీడాకారులకు అభినందనలు



**ఆమదాలవలస, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి చూపితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలం తోగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి అండర్-19 విభాగంలో శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా శుక్రవారం క్రీడాకారులను అభినందించారు. ఈ విజయానికి కృషిచేసిన బంటుపల్లి అనుష్క, అన్నెపు అనుష, అన్నెపు మనిషా, తమ్మినేని దివ్య, కూన రామ్ చరణ్, కూన కార్తిక్ , తమ్మినేని డిల్లేశ్వరరావు, సతీష్, గుణశేఖర్ లను ప్రోత్సహిస్తూ జ్ఞాపిక, శాలువాలతో సన్మానించి క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.పోలినాయుడు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని తెలియజేస్తూ తొమ్మిది మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనడానికి కృషిచేసిన వ్యాయామ సహాయకులు గురుగుబెల్లి రాజశేఖర్ రావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, విద్యా కమిటీ చైర్మన్ కూన రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లలు తల్లిదండ్రులు పర్యవేక్షణలో ఉత్తమ ఫలితాలు




**కొత్తూరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు తమ పిల్లలు పై పర్యవేక్షణ ఉంటే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని మండల పరిషత్ నేత దేశం నాయుకుడు లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమసవేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల కు పంపించిన తమ బాధ్యత తీరిపోయిందని అనుకోవడం కాదని ఉపాధ్యాయుల కు సహాయ సహకారాలు అందిస్తే పాఠశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సంస్కరణలు తీసుకోనివచ్చి, పేద బడుగు వర్గాల ప్రజలకు నాన్యమైన విద్య అందించే లక్ష్యం తో కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్స్ కార్యక్రమం తీసుకు వచ్చిందని అన్నారు.పిల్లలు పాఠశాల వెళ్లాలని ఉద్దేశ్యం తో డిజిటల్ లెర్నింగ్,ఆహ్లాదకరమైన వాతావరణం లో తరగతి గదులు, స్టూడెంట్ మొనటరింగ్ వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.పిల్లలు పర్యవేక్షణలో తల్లిదండ్రులు కీలకమన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ పడాల కృష్ణవేణి, యంపిపి సవర సావిత్రి,ప్రధానోపాధ్యాయులు వై గోవిందరావు, ఆగతముడి మాధవరావు, ఆగతముడి అరుణ్ కుమార్ , వడమ శ్రీనివాసరావు, ఆనందరాసవు, పడాల వెంకట కృష్ణ, ముగితి లక్ష్మణరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు కెరీర్ ఆప్షన్స్, దెయిర్ ఒపీనియన్స్...




**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "కెరీర్ ఆప్షన్స్, దేయిర్ ఒపీనియన్స్" అనే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులోని నైపుణ్యాలు గుర్తించేలా ఈ కార్యక్రమం చేపట్టిందని, విద్యార్థులను వ్యాపార వాణిజ్య రంగాల్లో ప్రోత్సహించేందుకు, డిగ్రీ స్థాయిలోని విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలో, కెరీర్ ఎంచుకునే అవకాశం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు...



**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎరువులు,పురుగుమందుల దుకాణాల్లో శుక్రవారం శ్రీకాకుళం డివిజన్ ఏ.డి.ఏ, బి. రజిని తనిఖీలు నిర్వహించారు. స్టాక్ నిల్వలను పరిశీలించి, రికార్డులు, మందుల నాణ్యతను తనిఖీ చేశారు. ఎరువులను, పురుగుమందులను అధిక ధరలకు అమ్మినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాకు బోర్డులో ఎరువుల లభ్యత, అమ్మకపు ధరలు ప్రదర్శించాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసే ఎరువులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. ఏవో సూర్యకుమారి పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతికి అధ్యాపకుల కృషి..

### - ప్రిన్సిపల్ ఆర్. వి. కృష్ణ తార..

**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం తామరపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం నందు విద్యార్థుల ఆత్మీయ సమావేశం శుక్రవారం ప్రిన్సిపల్ కృష్ణ తార అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాలలో విద్యార్థులకు అందించిన సదుపాయాలు, విద్యా ప్రగతి మొదలగు విషయాలపై అధ్యాపకులు వివరించారు. విద్యార్థుల ప్రగతికి నిరంతరము అధ్యాపక బృందం కృషి చేస్తుందని, మెరుగైన ఫలితాలు సాధించేందుకు అదనపు తరగతులు నిర్వహణ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని ప్రిన్సిపల్ వివరించారు. తల్లిదండ్రులతో విద్యార్థులు అధ్యాపకులు సహపంక్తి భోజనాలు నిర్వహించారు.



## ఘనంగా జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ వేడుకలు



**డుంబ్రిగుడ, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ గవర్నమెంట్ హై స్కూల్, యు పి. ఎంపీపీ, జిపిఎస్, జూనియర్ కళాశాలలో పేరెంట్స్, టీచర్స్ డే ను ఘనంగా శుక్రవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్పిటిసి సభ్యురాలు సిహెచ్ జానకిమ్మ మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తూ పిల్లలు భవిష్యత్తు బాగుండాలని కోరుతూ తల్లితండ్రులు మిమ్మల్ని పాఠశాల వసతి గృహాల్లో చేర్పించాలని మీరు బాగా చదివి మంచి ఉద్యోగాలు పొంది తల్లితండ్రులను ఉన్నత స్థాయికి గౌరవంగా ఉంచే విధంగా కష్టపడాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు కేహరి, కొర్రాయి పంచాయతీ సర్పంచ్ పి.కొములు, సర్పంచ్ సిహెచ్ వెంకట్రావు, గసభ పంచాయతీ సర్పంచ్ పి సునీత, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అరకులోయలో ఐక్య క్రిస్మస్ వేడుకలు



**అరకులోయ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో ఐక్య క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.స్థానిక వాలీబాల్ గ్రౌండ్‌లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన ఐక్య క్రిస్మస్ వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో విశ్వాసులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.దీంతో ఈ భక్తి రసా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని చెప్పవచ్చు.ఈనెల నాల్గవ తేదీ గురువారం సాయంత్రం నుంచి ప్రారంభమైన ఐక్య క్రిస్మస్ వేడుకల కార్యక్రమం శుక్రవారం వేకువజాము వరకు కొనసాగింది.ఎముకలు కొరికే చలిగాలులను సైతం లెక్కచేయకుండా క్రైస్తవ సోదరీ,సోదరులు వేడుకల్లో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సభకు విశాఖ విశాలాక్షి నగర్ కేంద్రంగా నిర్వహిస్తున్న, తొమ్మిది వేల మందికి పైగా విశ్వాసులు గల మిరాకిల్ సెంటర్ చర్చ్ పాస్టర్ సామ్యూల్ కర్మోజి ముఖ్య అతిథిగా హాజరై దైవ వర్తమానం అందించారు. ఐక్య క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో భాగంగా ఐక్యవేదిక 2026వ సంవత్సరం నూతన క్యాలెండర్స్ విడుదల, క్రిస్మస్ కేక్ కటింగ్,క్యాండిల్ సాంగ్ ప్రదర్శన వంటి అనేక ఆధ్యాత్మిక,సాంస్కృతిక తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కర్మోజి మాట్లాడుతూ తన చిన్ననాటి జీవితం అరకులోయలో గడిచిందని,ఈ నేపథ్యంలో అరకులోయపైన తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది నా మొదటి క్రిస్మస్ సెలబ్రేషన్‌ను ఇక్కడ గిరిజన ప్రాంతంలో ఆరంభించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. పాస్టర్ కర్మోజి సతీమణి సుస్మిత కర్మోజి క్రైస్తవ సంఘాలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కుమార్తె శ్రేష్ట కర్మోజి ప్రత్యేక క్రిస్మస్ గీతాలతో విశ్వసులను ఆకట్టుకుంది.అదే విధంగా శ్రేష్ట కర్మోజి భర్త,కాకినాడకు చెందిన పాస్టర్ నిశ్చల్ సైతం ఈ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ సందేశం అందించారు.స్థానిక సిబీఎం ఫీల్డ్ డైరెక్టర్ వెయిన్ జోసెఫ్ ప్రత్యేక అతిథిగా విచ్చేసి క్రిస్మస్ గ్రీటింగ్స్ అందజేశారు. ఐక్య క్రిస్మస్ వేడుకలను దిగ్విజయంగా నిర్వహించిన ఐక్యవేదిక నాయకత్వాన్ని సంఘం పెద్దలు,విశ్వాసులు అభినందించారు.

## విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి..




**– పాఠశాల ప్రధానోపాధ్యాయులు.. విశ్వప్రసాద్..**

**పాడేరు, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు మీ మీ బాలురు, బాలికలు ఏవిధంగా చదువుతున్నది ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లంగి విశ్వప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించారు.విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు వైస్ చైర్మన్ ఉమాదేవి , సూర్యకుమారి, దిలీప్ కుమార్ నాగేంద్ర,ప్రజా ప్రతినిధులు, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన పిల్లలు ఏ విధంగా చదువుతున్నది అదేవిధంగా ఉపాధ్యాయులు ఏ విధంగా పిల్లలకు చదువు చెబుతున్నది ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు పర్యవేక్షించాలని అన్నారు. వివిధ తరగతులకు సంబంధించిన విద్యార్థులు చదివిన సబ్జెక్టులపై మార్కులు ఏ విధంగా వచ్చినవి తల్లిదండ్రులు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు చదివిన సబ్జెక్టులకు మార్కులు సరిగ్గా రాని యెడల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవచ్చని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ప్రభుత్వ నిబంధన ప్రకారం పక్కాగా అమలు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**పాడేరు, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి డా. కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి, అదనపు డిఎంఈ మరియు ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. హేమలతాదేవి, వైస్ ప్రిన్సిపల్స్ డా. పాపారత్నం, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. టి. నరసింహారావు, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. డా. హేమలతాదేవి మాట్లాడుతూ చదువుతో పాటు మానవత్వం, నైతిక విలువలు, సేవాభావం, కరుణ అలవర్చుకోవాలని సూచించారు. ర్యాగింగ్‌కు తావులేని వాతావరణం ఉండాలన్నారు. ముఖ్య అతిథి డా. సంధ్యాదేవి మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలని, వైఫల్యాలను విజయంలోకి మార్చుకోవాలని ప్రోత్సహించారు. పాడేరు కళాశాలకు ఆంధ్ర మెడికల్ కాలేజీ మెంటరింగ్ సంస్థగా పూర్తి సహకారం అందిస్తుందని, భవిష్యత్తులో పాడేరు కళాశాల నెంబర్ వన్ స్థాయికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## అరకులోయలో బడి పండుగ విజయవంతం



**అరకులోయ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో శుక్రవారం నిర్వహించిన బడి పండుగ విజయవంతమైంది. కూటమి ప్రభుత్వం విద్యాసంస్థల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ మీట్ ఇక్కడ జయప్రదమైంది. ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సఖ్యత నెలకొల్పేందుకు రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారుల సూచనలతో ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని దిగ్విజయంగా నిర్వహించి అందరి అభినందనలు అందుకున్నారు.మండల పరిధిలోని 14 పంచాయతీలలో గల అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణంలో వైభవంగా మెగా పేరెంట్ టీచర్ మీట్ జరిగింది.మండల కేంద్రం అరకులోయకు ఆనుకుని ఉన్న రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీట్ లో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి,విద్యార్థుల భవిష్యత్తు,పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు.అంతేకాకుండా సమాజంలో విద్యకు ఉన్న ప్రాధాన్యత,గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ అందిస్తున్న సదుపాయాలు, విద్యార్థుల సమగ్ర అభ్యున్నతి కి తల్లితండ్రుల పాత్ర తదితర అంశాలపై ఆమె సుదీర్ఘంగా ప్రసంగించారు.భవిష్యత్తులో విద్యారంగానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గిరిజన ప్రజా ప్రతినిధులు సహకార అందించాలని తిరుమణి శ్రీ పూజ అన్నారు.ఈ సందర్భంగా ఆదివాసీ పరిరక్షణ సమితి (ఏపీఎస్) వ్యవస్థాపకుడు చట్టు. మోహన్,గిరిజన న్యాయవాది మొష్య.బుజ్జిబాబులకు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ కేంద్రీకృత ఆశ్రమోన్నత బాలుర పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు పాల్గొనగా, చినలబుడు పంచాయతీ,తు రాయిగుడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సమావేశంలో మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం.చాణక్య పాల్గొన్నారు.కొత్త భళ్ళుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు శెట్టి.బాబురావు కళావేదిక నిర్మాణానికి 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు.పాఠశాల ప్రాంగణంలో కళావేదిక నిర్మాణానికి గాను ఆర్థిక సాయం చేసిన శెట్టి. బాబురావుకు ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.మెగా పేరెంట్ టీచర్ మీట్ కార్యక్రమంలో మండల గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి కూడ. వెంకటరమణ,పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,మండల విద్యాశాఖ నెంబర్ 2 అధికారిణి పి. భారతిరత్నం,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు, ప్రధానోపాధ్యాయులు ఎల్బి. దయానిధి,టి.పద్మావతి,టి. నాగేశ్వరరావు,పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోవిందపురం కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

**- వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం పూండి గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కి కృషి చేస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.శుక్రవారం జాతీయ సేవ పథకం 5వరోజు లో భాగంగా జెమ్స్ ఆధ్వర్యం లో మెగా వైద్య శిబిరం ను ఆమె ప్రారంభించారు.ముందుగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ సేవ పథకం ద్వారా గత 5 రోజులు గా గ్రామాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించి,మెగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషించ దగ్గ విషయం అని అన్నారు.వాలంటరీ గ్రామాల్లో స్వచ్ఛభారత్ ఆధ్వర్యం లో రోడ్డు లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం,మురుగు శుభ్రం చేయడం,బ్లీచింగ్ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం తాను ప్రతీ రోజు పత్రికలలో చూస్తున్నానని అన్నారు.ఎన్ఎస్ఎస్ ద్వారా వాలంటరీ లు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అనేవి సామాజిక బాధ్యత పెరుగుతుందని అన్నారు.సేవ భావం,నాయకత్వ లక్షణాలు కూడా వీటి ద్వారా వస్తాయని అన్నారు.అనంతరం స్థానిక నాయకులు కళాశాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందించి వచ్చే అసెంబ్లీ సమావేశంలో సంబంధిత మంత్రులు తో మాట్లాడి కళాశాల నూతన భవనం కోసం కృషి చేస్తానని అన్నారు.ప్రహరీ గోడ వివిధ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే శిరీష హామి ఇచ్చారు.వాలంటరీ లకు ఓటు హక్కు,వినియోగం, కుటీర పరిశ్రమలు కోసం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి కె రమణ, ప్రిన్సిపాల్ రమేష్, ఎన్ఎస్ఎస్ పీవో ఎస్ రూప్ సుందర్, అధ్యాపకులు కేశవరావు, ఝాన్సి, రాంబాబు, శోభారాణి, భాగ్యవతి, అలెఖ్య, సౌజన్య, వాణి, రమణ, పున్నయ్య తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి

**- నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు**



నరసన్నపేట డిసెంబర్ 5 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలం ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించిన విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో నరసన్నపేట మండలం విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు శుక్రవారం పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో నిర్వహించామని, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమై విద్యార్థుల ప్రగతికి అవసరమైన సలహాలు సూచనలు స్వీకరించారని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషిని వివరించి, పాఠశాలల భలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలను, కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించడం జరిగిందని ఎంఈఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదుల వలస ఏపీ మోడల్ పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ చైర్పర్సన్ రోనంకి కృష్ణ నాయుడు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యంత నాణ్యతతో కూడిన కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని, తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు ప్రోత్సహించాలని సూచించారు. పోలాకి పిఎసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కరరావు, మండల టిడిపి నాయకులు మిరియా పల్లి అప్పలనాయుడు, పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎం నీలం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల మాక్ డ్రిల్ ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కర్ర సాము పలువురిని ఆకర్షించాయి.

## విద్యతోనే రాష్ట్రం పురోగతి



**మెలియాపుట్టి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో యువ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని విద్యాభివృద్ధితోనే రాష్ట్రం పురోగతి సాధిస్తుందని పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు అన్నారు. విద్యార్థుల పురోగతి వారి విద్యా ప్రమాణాలు పాఠశాలల సమస్యలు తదితర అంశాలపై చర్చించి పిల్లల చదువుల్లో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం మెలియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటిఎం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల పురోగతి వారి విద్యా ప్రమాణాలు పాఠశాలల సమస్యలు తదితర అంశాలపై చర్చించి పిల్లల చదువుల్లో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పాఠశాల అభివృద్ధికి ,విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచేందుకు తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకొని వాటిని క్రోడీకరించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ కు వివరించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యాభివృద్ధికి పలు పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. ఈ సమావేశములో తాసిల్దార్ బి .పాపారావు, ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, ఎంఈఓ లు.ఎస్ దేవేంద్రరావు, ఎం పద్మనాభరావు, చైర్మన్ బూరగాని చిన్నబాబు, టిడిపి నాయకులు. ఎరుసు శ్రీనివాస్ రెడ్డి, బైరసింగి దినకర్, బసవ పరమేశ్వర రెడ్డి, సయ్యద్ సిలార్, పొట్నూరు మోహనరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి దర్శనం సర్వ పాప నాశనం

**- ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు**



**పలాస, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** జ్యోతి దర్శనం సర్వపాప నాశనం అని పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు అన్నారు.ఆత్మీయ ఐకమత్యం- మనమంతా ఒక్కటే అనే నినాదంతో,2025 ఆగస్టు 17 న ప్రశాంతి నిలయంలో అఖండ జ్యోతి ప్రయాణం మొదలై దేశ నలు దిశలా తిరుగుతూ 2026 ఏప్రిల్ 24న స్వామివారి ఆరాధనా దినోత్సవం సరికి తిరిగి ప్రశాంతి నిలయం చేరుకొనే దివ్య ప్రణాళికలో బాగంగా శుక్రవారం ఒరిస్సా రాష్ట్రం పర్లాకిమిడి నుండి శ్రీకాకుళం జిల్లా పలాస మండలం రామకృష్ణాపురం గ్రామంలో వున్న శ్రీ సత్యసాయి విద్యావిహార్ కు చేరుకున్నారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో శ్రీ సత్యసాయి విద్యావిహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,ఉప అధ్యక్షులు తాలసు శ్రీనివాస్,ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరీ,ఇప్పిలి తిరుమల,పొట్నూరు కొండలరావు,మద్ది కామేశ్వరరావు, తాలాసు సూర్యప్రకాశ్,డోకి జగదీష్, తాలసు దుర్గా,డాక్టర్ పాడి,శేషగిరి గుప్తా,శ్రీ సత్యసాయి విద్యావిహార్ పర్లాకిమిడి, అధ్యక్షులు నారాయణమూర్తి,సెక్రటరీ సిందిరి మురళీ పాల్గొన్నారు.ఈ జ్యోతి దర్శనము సర్వ పాప నాశనము అని,ఈ అఖండజ్యోతి రానన్న 3 రోజుల పాటు స్కూల్ వద్దనే ఉంటుంది అని ట్రస్ట్ చైర్మన్ రామేశ్వరరావు తెలియచేస్తూ దర్శనానికి భక్తులకు ఆహ్వానించినారు.

## ముఖ్యమంత్రి ని కలసిన జిల్లా అధ్యక్షులు కలమట



**కొత్తూరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లా భామిని మోడల్ స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుతెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కలమట వెంకట రమణ మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు.హెలిప్యాడ్ వద్ద కు వెళ్లి ఆయనకు స్వాగతం చెబుతూ మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. కలమట యోగ క్షేమాలు ముఖ్యమంత్రి అడిగి తెలుసు కొన్నారు. కలమట కలిసిన వెంటనే ఆప్యాయం పిలిచి పలకరించారు.

## పాఠశాలల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ కీలకం



**ఆమదాలవలస, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ ఎంతో కీలకమని సర్పంచ్ ఎన్ని రామచంద్ర రావు అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యుల పేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు ప్రముఖ పాత్ర వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తును సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే రైతులు మిల్లర్లకు ధాన్యం అందించాలి

– జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



**శ్రీకాకుళం, డిశంబరు 5, మేజర్‌న్యూస్:** ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే రైతులు మిల్లర్లకు ధాన్యం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. పైడిభీమవరంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా PTలో గురువారం పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుతో సమావేశం నిర్వహణ అవశ్యకత, ముఖ్య ఉద్దేశ్యం పై చర్చించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ఆయన పరిశీలించారు. అనంతరం మండలంలోని వల్లభరావుపేట, సంచాం, కొండములగం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఆయా కేంద్రాల సిబ్బందితో ధాన్యం సేకరణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే రైతులు మిల్లర్లకు ధాన్యం అందించాలని, ప్రభుత్వం వెంటనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతోపాటు నైపుణ్యాలను అందించాలి

- పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు



**హిరమండలం/ఎల్ఎన్ పేట, డిశంబరు 5, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విద్య తో పాటు నైపుణ్యాలను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శుక్రవారం హిరమండలం కేజీబీవీ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కేజీబీవి పాఠశాలకు అధనపు గదులు, కంప్యూటర్, లైబ్రరీ రూమ్ లు,కాంపౌండ్ వాల్ నిర్మాణంకు 63.35 లక్షలు, కళాశాల అదనపు తరగతి గదులకు 1కోటి60లక్షలు సమగ్ర శిక్ష నిధులతో నిర్మించిన వాటికి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాలను అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతీ బాలికకు ఉత్తమ విద్యా వాతావరణం అందించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేజీబివి పాఠశాల కళాశాల వసతులు మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల భవిష్యత్ బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మెగా పేరెంట్ మీటింగ్ అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో ఉన్న వసతులు, బోధన నాణ్యత ప్రమాణాలపై చర్చించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపి ప్రతినిధి తిరుపతిరావుజడ్పిటిసి పొగిరి బుచ్చిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి రామక్రిష్ణారావు, ఎంపీడీవో కాళీప్రసాదరావు టిడిపి పట్టణ అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, కెజీ బివీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణవేణి, యాళ్ల నాగేశ్వరరావు,మండల టిడిపి అధ్యక్షులు ధారపు డిల్లేశ్వరరావు, పలువురు ఎంపీటీసీలు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు,సర్పంచులు,కేజీబీవి పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యారునిల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు



**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నరసన్నపేట టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసు పల్లి కృష్ణబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరిపల్లి మధు, టిడిపి నాయకులు కేలం చిరంజీవి. మబగాం గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యేను టిడిపి నాయకులు సన్మానించారు.

# అత్యంత ఘనంగా మెగా పేరెంట్ మీటింగ్



**ఎల్ఎన్‌పేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మెగా పేరెంట్ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల నందు జరుగుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థి - విద్యార్థినీలు ల విద్యా నైపుణ్యం స్థాయిలు, మధ్యాహ్నం భోజనం కార్యక్రమం, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి చర్చించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గా ప్రధానోపాధ్యాయులు బి. రమాదేవి, ముఖ్య అతిథిలు గా ఎం. పి. డి. ఓ. శ్రీనివాసరావు, ఎం. ఇ. ఓ.చంద్రమౌళి పాఠశాల కమిటీ చైర్మన్ భవానీ శంకర్ పాణిగ్రాహి,విద్యా కమిటీ సభ్యులు మరియు విద్యావేత్త ఓనామో పాణిగ్రాహి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుబీలయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ లయన్.డా.ఎం.కె.మిత్రో, ఎం.పి.టి.సి. శిమ్మ మోహన్ రావు, లక్ష్మీ నర్సు పేట సాయి రాం ట్రస్ట్ ఫౌండర్, ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.షణ్ముఖరావు, ఉపాధ్యాయులు ఎన్.రామరావు, లక్ష్మణరావు, ఉపేంద్ర, సి. ఆర్. పి. అచ్యుతరావు, గ్రామ పెద్దలు పి. సవరాజు, వి. ఫకీరు, సామంతులు భద్రయ్యబీఇప్పిలి భద్రయ్య, కె. ఈశ్వర రావు, సచివాలయం సిబ్బంది లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రావు, నీలిమ, రోజా, అంగన్వాడీ టీచర్లు ఆరుద్ర, విజయ లక్ష్మి, సక్షం జిల్లా సభ్యులు తిరుపతి పాణిగ్రాహి, ఆశా కార్యకర్త కె.లక్ష్మి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల రోల్ ప్లే మరియు టి. ఎల్. ఎం. మరియు నో-బ్యాగు డే మెటీరియల్స్ అందరి దృష్టిని ఆకర్షించింది.ఈ సందర్భంగా విద్యార్థి - విద్యార్థినీలు, తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు కలిసి మధ్యాహ్నం భోజనం చేసారు.ఈ సందర్భంగా నిపుణ్ భారత్ మరియు బాల్య వివాహాలు నిరోధక సంబంధించి ప్రతిజ్ఞ లు నిర్వహించారు

# ఐఐఐటీలో ఉత్కంఠభరితంగా ఇంటర్ క్యాంపస్ క్రీడలు

– మహిళల వాలీబాల్‌లో శ్రీకాకుళం విజయం



**ఎచ్చెర్ల, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నాలుగు క్యాంపస్‌ల విద్యార్థుల కోసం శ్రీకాకుళం ఐఐఐటీ ప్రాంగణంలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మకమైన 'ఇంటర్ క్యాంపస్ స్పోర్ట్స్ టోర్నమెంట్' రెండవ రోజూ ఉత్సాహంగా కొనసాగింది. ఆర్జీయూకేటీ స్పోర్ట్స్ బోర్డు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మెగా టోర్నమెంట్‌లో ఆర్.కె. వ్యాలీ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ప్రాంగణాల విద్యార్థులు వాలీబాల్, చెస్ వంటి క్రీడాంశాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. రెండవ రోజు జరిగిన కీలక మహిళల వాలీబాల్ పోరులో శ్రీకాకుళం జట్టు నూజివీడు జట్టుపై విజయకేతనం ఎగుర వేసి ఉత్కంఠకు తెర దించింది. అంతకుముందు రోజు జరిగిన మ్యాచ్‌లలో నూజివీడు జట్టు విజయం సాధించగా, మరొక మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టు ఆర్.కె. వ్యాలీపై ఏకపక్షంగా గెలుపొందింది. ఈ క్రీడా పోటీలలో పురుషులు, మహిళల విభాగాలలో శ్రీకాకుళం, ఒంగోలు, ఆర్కే వ్యాలీ, నూజివీడు జట్ల మధ్య పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకటధనబాలాజీ, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెలతో పాటు స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు దిలీప్ కుమార్, కృష్ణంరాజు, ఇతర క్యాంపస్‌ల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో వీక్షించారు.

# కొరికాన సేవలు మరువలేనివి



**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం సుడాచైర్మన్ గా కొరికాన రవికుమార్ ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్ఎన్ పేట జంక్షన్లో జనసైనికులు,పలువురు అభిమానులు కేక్ కట్ చేసి సుడా చైర్మన్ రవి కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో కొరికాన రవికుమార్,జనసేన నాయకురాలు కొరికాన భవాని చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఇప్పటికే పలు గ్రామాల్లో మంచినీటిని ట్యాంకర్లద్వారా అందజేయటం,నిరుద్యోగులకు ఉపాది, మెగా డీస్సీలో ఉచితంగా శిక్షణలు ఇవ్వటం,ఆపదలో ఉ న్నవారికి ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేయడంపై ప్రజల్లో మమేకమై మంచి గుర్తింపుగా నిలిచారన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యమాలు చేపట్టాలని పలువురు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో జనసైనికులు, ఏఎంసి డైరెక్టర్ పి.నగేష్, ఉపాధ్యక్షులు రాంబాబు, రాకేష్, బాలకృష్ణ, రాజేష్, భీమసేన, గణేష్ ,కృష్ణ, వెంకీ, దుర్గ, రామమూర్తి, శంకర్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న విధానాలతో విద్యాభివృద్ధి...

**- తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు రావడ గణపతి రావు**



**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేశవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు రావాడ గణపతి రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, విద్యార్థుల విద్యా అభివృద్ధికి వినూత్న విధానాలతో కూటమి సర్కార్ కృషి చేస్తుందని, ఇంగ్లీష్ మీడియం విద్యతోపాటు, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ, నాణ్యత కలిగిన యూనిఫామ్, అన్ని రకాల పుస్తకాలు సకాలంలో విద్యార్థులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యాసంస్కరణలు మొదలయ్యాయని, నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అందే నాణ్యమైన విద్యను పొందాలని విజ్ఞప్తి చేశారు. మెరుగైన ఫలితాలు సాధనకు తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు సహకరిస్తూ విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రావు, మొయ్యి హరికిషన్, బలగ ప్రహర్ష, ఇతర కూటమి నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యం

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ 3.0 సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది అని ఒకే రోజున 2 కోట్ల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వం నిర్వహించడం విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు...ఇలా అందరినీ ఒక చోటుకు ప్రభుత్వం తీసుకొస్తోందని అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది మూడో కార్యక్రమం అని తెలిపారు .తల్లిదండ్రులు ప్రభుత్వంతో అభిప్రాయాలను మరియు సూచనలను పంచుకోవడానికి కూడా వీలు కల్పిస్తు ఈ రోజంతా జరిగే కార్యక్రమంలో పాఠశాల మౌలిక సదుపాయాలు, బోధనా నాణ్యత మరియు విద్యార్థుల సంక్షేమంపై చర్చలు ప్రధాన వేదికగా ఉంటాయని అన్నారు. ఈ చొరవ విద్యా సంస్కరణల పట్ల ప్రభుత్వ నిబద్ధతను బలోపేతం చేయడమే కాకుండా, పాఠశాల వ్యవస్థలో భాగస్వామ్య పాలనలో జాతీయ ప్రమాణాన్ని నిర్దేశిస్తుందని తెలిపారు . అదే విధంగా పాఠశాల లో ప్రతి ఒక్క తరగతి గదికి నేరుగా వెళ్లి విద్యార్థులు యొక్క లిప్ యాప్ యాప్ను ఎలా ఉపయోగించాలో తెలిపారు అదే విధంగా నేరుగా పిల్లల వద్ద నుంచి సమస్యలు తెలుసుకుని పిల్లలతో ముచ్చటించారు. పిల్లలు తయారుచేసిన ఎగ్జిబిషన్లో తిలకించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , అడపా చంద్రశేఖర్ గ,పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు ,రావాడ కృష్ణారావు, రావాడ గణపతిరావు గారు, పల్లి శంకర్ , శిమ్మ లక్ష్మణరావు, కింజరాపు రామారావు ,కాయ రవి, బగ్గు రవి ,కోల తిరుమల మరియు డిప్యూటీ తహశీల్దార్ ఎంపీడీవో , వ్యవసాయ శాఖ ఏడి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు మరియు సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమేనా సంక్షేమం?

**- పింఛన్ల పంపిణీలో పక్షపాతం**

**- తమ పార్టీ సానుభూతిపరులైతేనే కూటమి సర్కారు కరుణ దక్కుతుంది..**




**పాతపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పింఛన్ల మంజూరు మరియు పంపిణీలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి మండిపడ్డారు. ముఖ్యంగా గత 18 నెలలుగా కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా నిలిచిపోవడం, పంపిణీలో రాజకీయ ప్రచారం చేసుకోవడం, అనర్హులను ఏరివేసే పేరుతో అర్హుల పింఛన్లను తొలగించడం దారుణమన్నారు. ఒకవైపు అర్హుల దరఖాస్తులను తొక్కిపెడుతూ, మరోవైపు పంపిణీ పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమాలను చేయడం సిగ్గుచేటు. తెలుగుదేశం ప్రధాన కార్యాలయం నుంచి ఆదేశాల మేరకు టీడీపీ నేతలు, సచివాలయ ఉద్యోగులతో కలిసి పింఛన్ల పంపిణీలో పాల్గొని ఫోటోలు దిగి ప్రచారం చేస్తున్నారు. పాత పింఛనుదారులకే ఇప్పుడే కొత్తగా ఇచ్చినట్లు హడావుడి చేస్తున్నారు. లబ్ధిదారుల ఏరివేతలో భాగంగా దివ్యాంగులు సైతం మళ్లీ వైద్య పరీక్షలు చేయించుకొని సర్టిఫికెట్లు సమర్పించాలని హుకుం జారీ చేయడం అమానవీయం. వలంటీర్ల వ్యవస్థను రద్దు చేయడంతో మళ్లీ అవ్వాతాతల కష్టాలు మొదలయ్యాయి. సచివాలయ సిబ్బంది ద్వారా వీధిలో ఒక చోట కూర్చొని పంపిణీ చేస్తుండడంతో పింఛను తీసుకునేందుకు పండుటాకులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2019కు ముందు కేవలం రూ. 500 పింఛను కోసం రోజంతా పంచాయతీ కార్యాలయాల వద్ద, రచ్చబండ వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేది. కార్యదర్శి రాకపోతే మళ్లీ మళ్లీ తిరగాల్సి వచ్చి, ఎంతోమంది వడదెబ్బ తగలడం, అనారోగ్యం పాలవడం వంటి సమస్యలు ఎదుర్కొనేవారు. పింఛను తీసుకున్న వెంటనే, వాటిలో నుంచి రూ. 100, రూ. 50 మామూళ్ల కింద చెల్లించాల్సి వచ్చేది. జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే పింఛన్లు మంజూరు చేసేవారు. తొలి నెల పింఛన్లను గ్రామంలోని టీడీపీ నాయకుడికి నైవేద్యంగా సమర్పించుకోవాల్సిన దుస్థితి ఉండేది. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెలా ఒకటో తేదీన వేకువజామునే వలంటీర్ల సహాయంతో ఇంటి వద్దకే పింఛన్లను అందజేసి దేశ చరిత్రలోనే నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. వలంటీర్ ఇంటికే వచ్చి, ప్రేమగా పలకరించి, ఒక్కపైసా ఆశించకుండా పింఛను మొత్తాన్ని అందజేసేవారు. ఎవరైనా ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే అక్కడకెళ్లి పింఛను ఇచ్చే సదుపాయం కల్పించారు. ప్రతి ఆరు మాసాలకొకసారి కొత్త పింఛన్లు మంజూరు చేసేవారు. అవ్వాతాతలు తమ పాత రోజులను గుర్తుకు తెచ్చుకొని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకొని, కొత్త పింఛన్ల దరఖాస్తుకు పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని మరియు తొలగించిన అర్హుల పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## అభిమాన నాయకుడికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



**నరసన్నపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మబగాం ఎమ్మెల్యే స్వగృహంలో నరసన్నపేట టిడిపి నాయకులు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరము కృషి చేస్తున్న శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కారించి, కేకు కటింగ్ నిర్వహించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ రావాడ కృష్ణ ,పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు,నీటి సంఘం అధ్యక్షులు శిమ్మ లక్ష్మణ్ రావు , నియోజకవర్గతెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి, సభ్యులు బగ్గు రవికుమార్ , కోల తిరుమల , మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



**కోటబొమ్మాళి, డిసెంబరు 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశము మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి గోవిందరావు ఆధ్వర్యంలో పిటిఎం నిర్వహించగా, టిడిపి మండల అధ్యక్షుడు బోయిన రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉన్నతమైన విద్యను అందించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సమన్వయం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిని వినియోగించుకొని మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థుల సమగ్ర అభ్యున్నత కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వము కల్పిస్తుందని వాటిని మనం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సి. హెచ్. వాసుదేవరావు, వెంకట్రావు, గణేష్, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల ఎస్. ఎం. సి. ఛైర్మన్ బోయిన. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి వార్షికోత్సవ సౌరభం కమనీయ భరితం

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఏ ఎస్ ఆర్ కలెక్టర్ దినేష్ కుమార్**



**పరవాడ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** స్పెక్టకల్ సంస్కృతి పేరుతో సంస్కృతి గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం ను శుక్రవారం రాత్రి పాఠశాల ప్రాంగణంలో వైభవంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంనకు ప్రముఖ వైద్యరాలు (డయాబెటాలజిస్ట్) ఎ.మైథిలి గారు ముఖ్యఅతిధి హాజరై జ్యోతిప్రజ్వలన తో ప్రారంభించారు తరువాత తను మాట్లాడుతూ ఆహ్లాదకరమైన ఆశ్రమ వాతావరణం సాగుతున్న మీ చదువులో పరిపూర్ణత ఉంది అని నేను గమనించాను అని ఎందుకంటే మీ సంస్థ లో బహుముఖ అభిరుద్ది ఉంది అనుటను మీ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి వార్షిక విజయాల పట్టిని చుస్తే అర్థం అవుతుంది అని తెలిపారు. అంతకు ముందు స్వాగతనృత్యం ఆశీనులైన సంస్కృతి విద్యాసంస్థ శ్రేయోభిలాషులు, విద్యార్థుల తల్లిదండ్రులు కాంతారా, పీకాక్,ట్రైబల్,చార్లిచాప్లిన్,భంగ్రా, దశవతారం, షేక్స్పియర్ ఇంగ్లీష్ డ్రామా,ఇంక్రిడిబ్లె ఇండియాలు వంటి విభాగలలో చిన్నారుల ప్రతిభ ను తిలకించారు. వీటితో పరిఢవిల్లింది సంస్కృతి, ఝల్లుమనే జానపదం, గిరిపుత్రుల జీవన వైవిధ్యం చూపరుల గుండెను తాకింది. దేశభక్తిని ప్రేరేపించే నృత్యాలు ఓ వైపు.. దైవభక్తితో ఉత్తేజపరిచే ప్రదర్శనలు మరోవైపు... తో సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రాంగణం కమనీయ భరితమైనది. ఎరియు ఇంతటి మహత్తర కార్యక్రమంను విజవంతం చేయుటకు కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు సీఈఓ కె. నిశాంత్ లు అభినందనలు తెలిపారు. మరియు పాఠశాల డైరెక్టర్ పి. ఉదయనాగశ్రీ గత విద్యా సంవత్సర ఉత్తమ విద్యార్థులకు సత్కరించారు. ఈ కార్యక్రమను పాఠశాల చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డి, కుమార్,పాడేరు ఎమ్. ఎల్. ఎ విశ్వేశ్వర రాజు, ఎమ్.ఎల్.సి వరుదు కళ్యాణి, ఎ.ఎస్. ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,వైజాగ్ ప్రొఫైల్ అధినేత వి. కృష్ణ రావు, ఆర్. కె హాస్పిటల్ అధినేత వి. కృష్ణమూర్తి, శ్రీష్టి విద్యాసంస్థ అధినేత పి.సుశీలరాణి,డాక్టర్ యామిని లు తిలకించారు.

# ఎనిమిది నుంచి గీతంలో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్"




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఎనిమిది నుంచి గీతంలో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" వర్చ్యువల్ గా ప్రారంభించనున్న ప్రధాని నరేంద్రమోడి దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఇ) జాతీయ స్థాయిలో ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" ఫైనల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిధ్యం ఇవ్వనున్నది. గీతంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలలో గల మరో 50 విద్యాలయాలలో, ఐఐటిలలో జరిగే ఈ స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌ను దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఈ నెల 8వ తేదీన ఉదయం వర్చ్యువల్‌గా ప్రారంభించనున్నారు. గీతంలో జరిగే స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు పాల్గొనున్నాయని, 171 యువతీ యువకులు ఫైనల్ పోటీలకు హాజరవుతున్నారని విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న గీతం విడిసి కోచ్ బి.రాజ్‌కుమార్ తెలిపారు. స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌లో 271 అంశాల పై విద్యార్థుల నుంచి నూతన పరిష్కారాలను, ఆలోచనలను ఆహ్వానించగా గీతం పోటీలలో పాల్గొనే జట్లు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) మరియు ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) కి సంబంధించిన 5 అంశాలపై పరిష్కార మార్గాలు సూచించవలసి ఉంటుందన్నారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ జట్ల ఆలోచనలను పరిశీలించి విజేతలను ప్రకటిస్తామన్నారు.

**స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ విశిష్టత:** కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ గత ఏడు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ముందుగా కేంద్ర ప్రభుత్వ మరియు ఇతర శాఖలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనాల్సిందిగా సూచిస్తారు. ఉత్తమ పరిష్కారం తెలిపే జట్లను గుర్తించి ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్%-%25 పోటీలలో పాల్గొనే జట్లకు 58 కేంద్ర ప్రభుత్వ శాఖలు, 15 రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలు, 7 ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న 271 సమస్యలను పరిష్కారం తెలపాల్సిందింగా సూచించారు. వివిధ రాష్ట్రాలలో నిర్వహించిన పోటీలలో విజేతలను ఎంపిక చేసి సంబంధిత జట్లను జాతీయ స్థాయిలో ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు జరిగే ఫైనల్ పోటీలకు ఎంపిక చేశారు. స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్-25 ఫైనల్ పోటీలకు దేశంలోని 60 విద్యా సంస్థలను నోడల్‌సెంటర్‌లుగా గుర్తించారు. ఈ విధంగా గీతంనోడల్ సెంటర్‌లో జరిగే పోటీలకు 171 మంది విద్యార్థులు 14 రాష్ట్రాల నుంచి తరలి రానున్నారు. ఈ పోటీలకు సంబంధించిన గోడ పత్రికను గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, విశాఖ నోడల్ సెంటర్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ రాజేశ్వరరెడ్డి, విద్యార్థి కోఆర్డినేటర్‌లు వివేక్, అభితేజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో పెరుగుతున్న డిమెన్షియా వ్యాధిగ్రస్తులు

## - గీతంలో డెమ్‌కాన్-25 సదస్సులో నిపుణుల ఆందోళన

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** డిమెన్షియా (చిత్త వికల్యం ) వ్యాధితో దేశంలోని 88 లక్షల పైగా వృద్దులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని భవిష్యత్తులో ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని, ప్రభుత్వాలు దీని పై తక్షణ దృష్టి సారించాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని జిమ్‌సర్ ఆసుపత్రి వేధికగా శుక్రవారం ప్రారంభమైన డెమ్‌కాన్-2025 జాతీయ సదస్సులో నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. డిమెన్షియా నివారణ, చికిత్స మరియు అవగాహన కోసం పనిచేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ డిమెన్సియా ఇండియా అలయన్స్ మరియు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(జిమ్‌సర్) ఆసుపత్రి, స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్, నిమ్‌హేన్సు-సెంటర్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్కెడ్ సైన్సెస్, ప్రభుత్వ మానసిక ఆరోగ్య సంస్థ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. సదస్సును ప్రారంభించిన డిమెన్సియా ఇండియా అలయన్స్ (డిఐఎ) అధ్యక్షురాలు డాక్టర్ రాధా ఎస్.మూర్తి మాట్లాడుతూ దేశంలో డిమెన్షియా పట్ల అవగాహనతో పాటు బాధితలకు చికిత్స అందించే వస్తృత యంత్రాంగం అవసరమన్నారు. డిఐఎ తరుపున స్వచ్ఛంద సంస్థలకు, వివిధ రంగాల వారికి ఎప్పటికప్పుడు శిక్షణ అందిస్తున్నామని తద్వారా అవగాహన పెంచాలన్నది తమ లక్ష్యం అన్నారు. డిఐఎ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఎస్.రాజు మాట్లాడుతూ దేశంలో దాదాపు 90 శాతం మంది డిమెన్షియా రోగులు ఏవిధమైన చికిత్స లేకుండా ఉన్నారని తెలిపారు. ఇటీవలి అధ్యయనం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో డిమెన్షియా ప్రాబల్యం 7.7శాంతం ఉందని ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ అని 2036 నాటికి రాష్రంలో దాదాపు 8 లక్షల మంది డిమెన్షియా బారిన పడే అవకాశం ఉందని తెలిపారు.ఈ పెరుగుతున్న భారం ముదుస్తు రోగ నిర్ధారణ, శిక్షణ పొందిన నిపుణుల అవసరాన్ని, జిల్లా మానసిక ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున హాజరైన నోడల్ అధికారిణి డాక్టర్ నీలిమా సూరపనేని మాట్లాడుతూ డిమెన్షియా సమస్యను రాష్ట్ర ఆరోగ్యశాఖ నిశితంగా గమనిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, జిమ్‌సర్ ఆపరేషన్స్ అధిపతి డాక్టర్ కార్తిక్, డాక్టర్ సాంబశివరావు, సీనియర్ న్యూరాలజిస్ట్,జాతీయ నిపుణురాలు డాక్టర్ రాజిందర్ కె.ధమిఆ, ఎస్. ప్రేమకుమార్ రాజు, డాక్టర్ వి.శ్రీదర్ తదితరలు పాల్గొన్నారు. డెమ్‌కాన్-2025 జాతీయ సమావేశాలకు దేశం లోని వైద్యులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, విద్యార్థులు, ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, సంరక్షకులు మరియు వృద్దుల సంరక్షణ సంస్థలతో సహ దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరయ్యారు.






# గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**ఆనందపురం, డిసెంబర్ 5 , మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గడ్డి మందు తాగి ఒక వ్యక్తి మృతి వివరాల్లోకి వెళితే వేములవలస గ్రామానికి చెందిన పతివాడ రామ నాయుడు వయసు 69 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితం పై విరక్తితో లక్ష్మివారం తమ పొలానికి ఉపయోగించే గడ్డి మందు తాగాడు విగతజీవిగా పడి ఉన్న తన భర్త రామనాయుడును గమనించిన మృతుడు భార్య తమ కొడుకు అప్పలరాజుకు తెలపగా చికిత్స కోసం ఎన్నారై హాస్పిటల్ కి చేర్చగా ఇంకా మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కెజిహెచ్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుడు కుమారుడు పతివాడ అప్పలరాజు ఫిర్యాదు మేరకు ఎస్సై జి సంతోష్ కేసు నమోదు చేసుకొని ఈ కేసును ఏ ఎస్ ఐ ఎం.వి.రమణ దర్యాప్తు చేస్తున్నారు.

# బంటుపల్లి కల్లాలు పాఠశాలలో మెగా పేరెంట్ సమావేశం



**అనంతపురం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని వేములవలస బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పాఠశాలలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ సమావేశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు విద్యార్థులు యొక్క తల్లిదండ్రులతో సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు రౌతు .నాగరాజు, బంటుపల్లి గ్రామపంచాయతీ టిడిపి ప్రెసిడెంట్ బంటుపల్లి గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి షేక్ షమ్ము, బంటుపల్లి. లక్ష్మణరావు ఉపాధ్యాయులు కేశవరావు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్ లో రోబోటిక్ శాస్త్ర చికిత్సలు




**ఆరిలోవ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆరిలోవ హెల్త్ సిటీలో గల కేర్ హాస్పిటల్ కేవలం 18 నెలల వ్యవధిలో నిర్దేశించుకున్న వెయ్యి జీర్ణకోస శస్త్రచికిత్సలు జరిపి లక్ష్యాన్ని చేరింది. శస్త్ర చికిత్సలలో క్లిష్టమైన జీర్ణకోశ సర్జరీలను అత్యాధునిక రోబోటిక్ సాంకేతిక నైపుణ్యంతో అతి కచ్చితత్వంతో సురక్షితంగా జరిపినట్లు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ బి బి దాస్ తెలిపారు.సహస్ర జీర్ణకోస రోబోటిక్ సర్జరీ లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా హెల్త్ సిటీలో కేర్ హాస్పిటల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించింది.డాక్టర్ బి బి దాస్ మాట్లాడుతూ 50 ఏళ్ళ మహిళలకుసూది గుచ్చినంత పోర్టుల ద్వారా రోబోటిక్ సాయం తో పిత్తాశయము తొలగింపు, హిస్టరెక్టమి చేసామన్నారు. అలాగే హెర్నియాతో బాధపడుతున్న 63 యాళ్ల రోగికి లోతైన మెష్ అమర్చామన్నారు. కీ హెూల్ పోర్టులతో సంక్లి ష్టమైన ప్యాంక్రియాటోజేజుస్టమిని,ప్రాణాంతక ప్లిహ రక్త స్రావంతో బాధపడుతున్న 15 ఏళ్ల బాలుడుకు స్ప్లినెక్టమి ని రోబోటిక్ సాయంతో విజయవంతంగా జరిపామన్నారు., కేర్ హాస్పిటల్స్ సీఓ ఓ సుఖేష్ రెడ్డి మాట్లాడుతూ తూర్పు భారతదేశంలో అత్యాధునిక చికిత్స అందించడంలో కేర్ ముందంజలో ఉందన్నారు .కేర్ వైద్య బృందం డాక్టర్ దుర్గా భవాని,కేర్ మెడికల్ సూపరింటెంట్ శోదన్ కుమార్ తదితరులు పాల్గున్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులతో ఆత్మీయ సమ్మేళనం

**- 56వార్డ్ ఆర్.పి.పేట జీవీఎంసీ హై స్కూల్**

**తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో గణబాబు**





**గోపాలపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రులు ది కీలకపాత్ర అన్నా ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిలో తల్లితండ్రుల పాత్ర చాలా కీలకమని ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు పేర్కొన్నారు. గౌరవ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగులు జరుగుతున్న నేపథ్యంలో జీవీఎంసీ ఆర్పి పేట ఉన్నత పాఠశాలలో వేడుకలకు గణబాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గణబాబు గారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు మౌలిక వసతులు కల్పన, సాంకేతికతతో కూడిన బోధన ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో కల్పించడం జరిగిందన్నారు ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం,సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు తదితర వాటిని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గణబాబు గారు పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్సభిషన్ ప్రదర్శనను తిలకించి హర్షం వ్యక్తం చేశారు,అనంతరం విద్యార్థులు,పైరెంట్స్ ఉపాధ్యాయులతో పాటు కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ సరగడం రాజశేఖర్,మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ డి.దివాకర్, హెచ్ఎం రాజ్యలక్ష్మి తో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వసహకారంతో విద్యార్థులు విజేతలు కావాలి -భీశెట్టి బాబ్జి



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చక్కటి సహకారంతో విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు లో విజేతలు కావాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శుక్రవారం పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలేజీ ప్రిన్సిపాల్ వి.కె.వి.కృష్ణారావు అధ్యక్షత న జరిగిన తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కి ఆయన ముక్య అతిధిగా విచ్చేసి ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ చిత్రపటాలకు నివాళులు అర్పించి ప్రసంగించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్యా విధానం లో మార్పులు తీసుకువచ్చి విద్యార్థులు విజేతలు కావడానికి తగిన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే డొక్కాసీతమ్మ పేరుతో భోజనం అందించడం,విద్యార్థులకి పుస్తకాలు,మంచినీరు,మౌలిక సదుపాయాలు అందచేస్తుందని అన్నారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేద విద్యార్థులకు చదువు ఉచితంగా అందటానికి తగిన చర్యలు తీసుకుంటున్నారని,ప్రతి తరగతి గదిలో ఐఎఫెల్ ప్యానెల్ స్క్రీన్ లు ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో విద్యను అందిస్తున్నారని సంకల్ప్ 2025 వల్ల కాలేజీలో ఉత్తీర్ణత శాతం పెరిగిందని ప్రిన్సిపాల్ కృష్ణారావు తెలిపారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థి మిత్రా పథకం తో నోటు పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు ప్రభుత్వమే అందిస్తుందని భీశెట్టి అన్నారు,విజయనగరం పట్టణంలో 2008 లో ప్రారంభమైన జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత 82 శాతం నమోదైందని, అదనపు తరగతి గదులు,టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది అవసరం కూడా ఉందని జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్,ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్తానని భీశెట్టి తెలిపారు మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు ఈ సమావేశంలో విశ్రాంత ఆర్జెడీ రెడ్డి మోహనరావు,సోషల్ వెలిఫేర్ అధికారి ఆర్.అప్పారావు, ఎస్.టి.ఓ.ఎమ్.నూకరాజు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నేషనల్ టి 10 ఛాంపియన్ ట్రోఫీ 3వ స్థానంలో ఆంధ్రా జట్టు..




**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** టి-10 టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యం లో జరిగిన రెండవ జూనియర్ నేషనల్స్ లో ఆంధ్రప్రదేశ్ మూడోవ స్థానంలో నిలిచింది. హిమాచల్ ప్రదేశ్ హమీర్ పూర్ లో జరిగిన ఈ టి-10 టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ లో 16 రాష్ట్రాల నుండి 16 టీం లు పాల్గొన్నాయి. బెస్ట్ అఫ్ త్రి గా నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో ఆంధ్రప్రదేశ్ మూడోవ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ జట్టులో అత్యధికంగా ఉన్న క్రీడాకారుల్లో బాబా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉండడం గర్వకారణమని బిట్స్ వైజాగ్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. శ్రీలక్ష్మి , ప్రిన్సిపాల్ డా. ఎం.రంజాన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ లక్ష్మి మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం ఇస్తూ వారిని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే విధంగా కృషిచేస్తామని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ జట్టు ని మూడోవ స్థానంలో నిలిపిన కెప్టెన్, వైస్ కెప్టెన్ టి.హవిష్ నాయుడు, ఎం. పవన్, కోచ్ కె.విజయకుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జట్టు లో పాల్గొన్న క్రీడాకారులు ఎస్వీర్, రోహిత్, బాలు, సంతోష్, ఆకాష్, సాయి, వినోద్, హేమంత్, యోగి, శ్రీను, మధు, మౌళి, రాజు కుమార్, విష్ణు లను అభినందించారు.



# విశాఖ వేదికగా 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**- 11 విభాగాలుగా పోటీల నిర్వహణ**

**- 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం**

**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మకమైన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు విశాఖ నగరం వేదికగా ప్రారంభం కానున్నాయి. ఈ నెల 15వ తేదీ వరకు ఈ పోటీలకు విశాఖ నగంర ఆతిధ్యం ఇస్తున్నట్లు ఏపి రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జె. సుధాకర రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డులోని విఎంఆర్‌డిఏ పార్క్‌లో స్కేటింగ్ రింక్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 15వ తేదీ వరకు 10 రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరవుతున్నారన్నారు. 11 విభాగాలలో జరిగే పోటీలకు 4000 మంది వరకు స్కేటర్లు పాల్గొని తమ ప్రదిభను చాటుతారన్నారు. రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఆర్.ఎస్.ఎఫ్.ఐ) సౌజన్యంతో, భారత ప్రభుత్వ క్రీడా-యువజన మంత్రిత్వ శాఖ సహకారంతో ఈ కార్యక్రమం



నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఏపి రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ థామస్ చౌదరి మాట్లాడుతూ విశాఖ నగరంలో మూడు ప్రాంతాలలో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉడాపార్క్ స్కేటింగ్ రింక్, శివాజీ పార్క్ స్కేటింగ్ రింకుతో పాటు, కైలాసగిరి, బోయపాలెం స్కేటింగ్ రింక్‌తో పోటీలను నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల స్కేటర్స్ నగరానికి చేరుకుని ముమ్మర సాధన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎఫ్.ఐ జనరల్ సెక్రటరీ డాక్టర్ డి.భగీరథ్, తదితరులు పాల్గొంటారన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో ఈ



కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అతి తక్కువ సమయంలో విఎంఆర్‌డిఏ, జీవీఎంసీ, జిల్లా యంత్రాంగం తమ సొంత నిధులతో స్కేటింగ్ రింక్‌లను ఆధునీకరించి క్రీడలకు అనుకూలంగా తీర్చిదిద్ది అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖకు, ట్రాఫిక్ పోలీసులకు, మీడియాకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. స్కేటింగ్ క్రీడలో దేశ యువతను ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు యార్లగడ్డ రవి, శీలం లక్ష్మణ్ తదితరులు ప్రసంగించారు.

### నగరానికి అంతర్జాతీయ క్రీడాకారులు...

విశాఖ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో రోలర్ స్కేటింగ్‌లో రాణిస్తున్న క్రీడాకారులు విచ్చేస్తున్నారు. ఇటీవల ప్రసంచ స్థాయిలో బంగారు పతకం సాధించిన వి.ఆనంద్ కుమార్‌తో పాటు పెద్దసంఖ్యలో పతకాలు సాధించిన పలువురు క్రీడా కారులు విచ్చేస్తున్నారు. వీరు విశాఖలో తమ అత్యుత్తమ ప్రదర్శనలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. నగరానికి చెందిన క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల ప్రదర్శనలు నూతన ఉత్తేజాన్ని, స్ఫూర్తిని అదించనున్నాయి. దాదాపు 6 సంవత్సరాల అనంతరం విశాఖ వేదికగా నిర్వహిస్తున్న ఈ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నగరవాసుల పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని, క్రీడలను వీక్షించి, స్కేటర్ల ప్రతిభను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేసారు.

### పోటీల విభాగాలు....

నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు స్పీడ్, ఆర్టిస్టిక్, రోలర్ హాకీ, ఇన్‌లైన్ ఫ్రీ స్టైల్, ఇన్‌లైన్ ఆల్పైన్, ఇన్‌లైన్ డైన్ హిల్, రోలర్ డెర్బి, రోలర్ ఫ్రీ స్టైల్,స్కేట్ బోర్డింగ్,స్కూటర్ వంటి 11 విభాగాలలో పోటీలను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా వయసుల వారీగా టైనీ టాట్స్, క్యాడేట్స్, సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్, మాస్టర్స్ గా 6 కేటగిరీలుగా పోటీలు జరుగుతాయి.

# నేల సారాన్ని పెంచుకోవాలి -ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** పుడమి తల్లిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ వ్యక్తిపైన ఉందని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలు, పర్యావరణ శాస్త్ర విభాగం డైమండ్ జూబ్లీ సంవత్సారలను పురస్కరించుకుని బీచ్ రోడ్డులో వరల్డ్ సాయిల్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ నేల సారాన్ని పెంచుకోవడం, సంరక్షించుకోవడం ఎంతో ప్రధానమన్నారు. మానవ జీవనం, మనుగడ నేలతో ముడిపడి ఉందనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ఎంతో ప్రధానమన్నారు. మనిషి యాంత్రికంగా మారిపోయి, పర్యవసానాలను గుర్తించడం లేదు అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన రూపకం, పాటలు ఎంతో ఆలోచింప చేస్తున్నాయన్నారు. మట్టిని ఆధారంగా చేసుకుని అనేక జీవులు మనుగడ సాగించేవని, నేడు అవన్నీ కనుమరుగైపోతున్నాయన్నారు. మానవుడు తమ స్వార్థాన్ని విడిచిపెట్టి పుడమి పరిరక్షణకు నడుబిగించాలన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి. ఆర్ రాజు మాట్లాడుతూ నేలను సంరక్షించుకునే అవసరం, బాధ్యత ప్రతీ పౌరుడిపైన ఉందన్నారు. నెలకు అత్యధికంగా మానవుల నుంచే ముప్పు పొంచి ఉందన్నారు. నేలను కలుషితం చేయడం వలన మనం తీసుకునే ఆహారం కలుషితం అవుతోందని, ఇది భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని సైతం ప్రభావితం చేస్తోందన్నారు. మానవుడి జీవన ప్రమాణం, ప్రయాణం ఆరోగ్యకరమైన ఆహారంపైనే ఆధారపడి ఉంటుందని, దీనికి సారవంతమైన నేల ఎంతో అవసరమన్నారు. కృత్రిమ రసాయనాలను వినియోగించడం వలన నేలలో పోషకాలు క్షీణత జరుగుతోందన్నారు. రసాయన రహితంగా సేంద్రీయ విధానాలలో వ్యవసాయాన్ని పెంచడం ఎంతో అవసరమన్నారు. విభాగాధిపతి ఆచార్య పి.సుభాషిణి దేవి మాట్లాడుతూ నగరవాసుల్లో చైతన్యం పెంచుతూ పర్యావరణం ఆవశ్యకతను పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేలలో సహజసిద్ధమైన పోషకాలు, సారాన్ని పెంచే విధానాలపై దృష్టిసారించడం, ప్రతీ వ్యక్తి పర్యావరణ హితంగా జీవనం సాగించడం అలవాటు చేసుకోవాలన్నారు. విశ్రాంత ఆచార్యులు ఏ.జె సాల్మన్ రాజు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నేల.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండిస్తుందన్నారు. కార్యక్రమంలో విభాగ విశ్రాంత ఆచార్యులు టి.బైరాగి రెడ్డి, ఇ.యు.బి రెడ్డి, ఆచార్యులు డీ. విజయ్ కుమార్, డా. ఎమ్. సుమంత్ కుమార్, డా.ఎస్. శ్రావణ్ కుమార్, పరిశోధకులు, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేల సంరక్షణ అవసరాన్ని తెలిపే విధంగా ప్రదర్శించిన రూపకం, ఆలపించిన పాటలు అందరినీ ఆలోచింపజేసాయి.

# పద్మనాభంలో మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్

**- జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహణ**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక తహశీల్దార్, ఎంపిపి**





**పద్మనాభం, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిషజ్జిల్లా పరిషత్ హై స్కూల్ పద్మనాభంలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ ఎంతో ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ కాకర ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాల ఉపాధ్యాయులును తల్లిదండ్రులను కలుపుతూ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది చరిత్రలో ఏప్పుడు కనీ విని ఎరుగని గొప్ప ఆలోచన అని, కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం అని, అలాగే ప్రతి విద్యార్థి పుస్తకాల జ్ఞానంతో పాటు దేశభక్తిని, సమాజం పట్ల గౌరవాన్ని, క్రమశిక్షణ మరియు నైతిక విలువలను అలవర్చుకోవాలనీ, ఈ విలువలు వారిని మెరుగైన పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. స్థానిక ఎంపిపి కంటుబోతు రాంబాబు మాట్లాడుతూ మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం మంచి ఆలోచనని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాల లో ఉన్న ఉపాధ్యాయుల కన్నా, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఎంతో అనుభవం కలిగిన వారని, కావున తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు. పిల్లలు ఉన్నత లక్ష్యాలను అవరోదించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత ముఖ్యమో, తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలమణి, స్థానిక సర్పంచ్ తాలాడ పాప, స్థానిక ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, స్థానిక నాయకులు తాలాడ పద్దు కంటుబోతు ఎర్రినాయుడు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సచిపాలయ్య కార్యదర్శిలు, స్థానిక నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న ఏయూ సీఈ పూర్వవిద్యార్థుల సమావేశం

**- రూ 4.5 కోట్లతో హాస్టల్ నిర్మించి అందించిన పూర్వ విద్యార్థులు**

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం తమ 11వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని డిశంబరు 7వ తేదీన డా వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అద్యక్షులు ఐ.వి.ఎన్.ఎస్.కె విశ్వనాథ రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సంఘం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి విశిష్ట అతిథి గా, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ గౌరవ అతిథిగా హాజరవుతారు. ఈ కళాశాల లో మొట్టమొదటి బ్యాచ్ 1959 వ సంవత్సరం విద్యార్థులు మెదలుకొని నూతనంగా పట్టభద్రులైన పూర్వ విద్యార్థులు పెద్దసంఖ్యలో ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఇంజినీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది కూడా అధిక సంఖ్య లో పాల్గొంటారు. పూర్వవిద్యార్థులు తమ ప్రయాణాన్ని, ప్రగతిని, అనుభవాలను, అనుభూతులను ఈ సందస్భంగా పంచుకుంటారు. అదే విధంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు, వారి తల్లిదండ్రులకు ఆత్మీయ సత్కారం చేస్తామన్నారు. సర్ ఎం. విశ్వేస్వరయ్య హాస్టల్ భవనాన్ని రూ.3.5 కోట్ల వ్యయంతో సంఘం సభ్యులు స్వయంగా నిర్మించి వర్సిటీకి బహూకరించడం జరిగిందని, తాజాగా మరొక రూ 1.2 కోట్లతో అదనపు అంతస్థు నిర్మిస్తున్నామన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులు అందించిన విరాళాలతో ఈ హాస్టల్ నిర్మాణం జరిపినట్లు తెలిపారు.విశాఖ నగరం పరిసర ప్రాంతాలలో ఉన్న పూర్వవిద్యార్థులంతా ఈ నెల 7వ తేదీ ఆదివారం జరిగే పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరు కావాలని పూర్వవిద్యార్థుల సంఘం తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నాము. శతాబ్ది వేడుకలు జరుపుకుంటున్న తరుణంగా ఈ సమావేశం ఒక మధుర అనుభూతిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము.కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఆచార్య కె. రాంబాబు, కోశాధికారి బి. భాస్కర రావు, ఉపాధ్యక్షులు ఎం.జి మాధవ బాబు, సీనియర్ సభ్యులు వి. ఆర్ రావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# "విశాఖ కళాభారతి లో హాస్య నాటికల ఉత్సవం"



**విశాఖ కల్చరల్, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** శాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాభారతి గత కొన్ని దశాబ్దాలుగా ప్రతి నెల మొదటి శుక్రవారం రెండు నాటికలు గాని ఒక నాటకం గాని ప్రదర్శింపజేస్తూ నాటకాల్ని ప్రోత్సహిస్తోంది. ఈరోజు మొదటి శుక్రవారం నాడు ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి రెండు హాస్య నాటికలు ప్రదర్శింప చేయడం జరిగింది. ముందుగా కళాభారతి, కార్యదర్శి 'శ్రీరామదాస' డాక్టర్ రాంబాబు, కోశాధికారి శ్రీ పైడా కృష్ణ ప్రసాద్, నేటి నాటికల డైరెక్టర్ వెంకటేశ్వరరావు, బాలమురళి కృష్ణ, నాంచారయ్య జ్యోతి వెలిగించి ప్రారంభం చేశారు. తర్వాత ప్రదర్శించిన "పాప దొరికింది" మొదటి నాటికలో అద్భుతమైన హాస్యాన్ని పండించారు. ఆహూతులందరూ ఆసాంతం వినోదభరితులైయ్యారు.కథాసంగ్రహం : సుందరి సుబ్బారావు దంపతులు. సుందరి తండ్రి నీలకంఠం ఒకరోజు ఒక బుట్టలో ఒక పాపను పడుకోబెట్టి దాంతో పాటు ఒక లెటర్ పెట్టి దానిని సుబ్బారావు ఇంటిముందు పెట్టి, కాలింగ్ బెల్ కొట్టి కనపడకుండా వెళ్ళిపోతాడు ఒక వ్యక్తి. ముగ్గురు బుట్టలో ఉన్న పాపను చూస్తారు. సుందరికి సుబ్బారావు మీద అనుమానం వచ్చి సుబ్బారావు తో మాట్లాడటం మానేసి సుబ్బారావుకు విడాకులు ఇస్తానంటుంది. సుబ్బారావు ఎలాగైనా పాపని వదిలించుకోవాలని ఎవరు చూడకుండా పాపని బుట్టతో సహా పార్కులో వదిలేయబోయి పోలీసులకు చిక్కుతాడు. దానితో సుందరికి అనుమానం ఎక్కువౌతుంది. సుబ్బారావు ఆ లెటర్ లో తన పేరు లేదు కాబట్టి ఆ పని చేసినవాడు నీలకంఠం అని నమ్మిస్తాడు. సుందరి కూడా తండ్రి నీలకంఠం మీద అనుమానపడి నిజం తేలేదాకా ఇంటికి రాను అని పాపను తీసుకుని బయటకి వెళ్ళపోతుంది. ఇంతలో ఛానెల్ చలపతి వచ్చి తమ ఛానెల్ ప్రోగ్రామ్ సంసారంలో సరిగమపాప అనే పోటీలో మీరే గెలిచారు అని చెపుతాడు. ఇంట్లో ఇంత గొడవకు కారణమైన చలపతిని కొట్టి బుద్ధి చెపుతారు. తరువాత పెళ్లయిన 20 సంవత్సరాలకు నిజంగా ఒక పాప రాబోతుందని తెలిసి హ్యాపీ గా ఫీలవుతారు. రెండవ నాటిక మరీ "అంత వద్దు" ఇది మరొక హాస్య నాటిక. పాతకాలంలో ఉమ్మడి కుటుంబాలు అందరూ ఒకరి మీద ఒకరికి ఆప్యాయంగా ఉండేవారు. ప్రస్తుతం డబ్బు కోసం ఒకరికొకరు చంపుకోవడం మొదలయ్యింది. ఇటువంటి పరిస్థితుల్లో చక్కని సందేశం ఇస్తూ మంచి హాస్యాన్ని పండిస్తూ "మరీ అంత వద్దు" నాటికను కళాకారులు ప్రదర్శించి ప్రేక్షకుల



ఆదరాభిమానాలను పొందారు. కార్యదర్శి రాంబాబు చివర్లో మాట్లాడుతూ ప్రస్తుతం చాలా నాటికల్లో ఎప్పుడూ ఒక సీరియస్ నెస్ ఉంటుందని కానీ ఈరోజు ప్రదర్శించిన ఈ రెండు నాటికలు చక్కటి హాస్యాన్ని పండించి అందరి మన్ననలు పొందినందువల్ల వారికి అదనంగా ఒక వెయ్యి రూపాయలు పారితోషికం ఇస్తున్నామని ప్రకటించారు.కళాభారతిలో జరిగే తదుపరి కార్యక్రమం డిసెంబర్ 20 శనివారం నాడు ప్రఖ్యాత సాహితీవేత్త మహా మహోపాధ్యాయ బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ గారి ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం 'భాగవతము - దశమస్కంధం" అనే అంశంపై సోదాహరణ ప్రసంగం ఉంటుందని, ప్రతివారు భాగవతం చదవాలి అందులో సారాంశం తెలుసుకోవాలి అని అందరూ అధికంగా వచ్చి ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని అందరిని ఆహ్వానం పలికారు.

# మామిడివాడ ఎం.పి.యు.పి. పాఠశాలలో మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్



**అచ్చుతాపురం, డీసంబర్ 5, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల మధ్య బంధం బలోపేతం: తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మరియు పాఠశాలకు మధ్య బలమైన సంబంధాన్ని, సానుకూల సంభాషణను ఏర్పరచడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి: కేవలం విద్యాపరమైన మార్కులే కాకుండా, విద్యార్థుల ప్రవర్తన, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, శారీరక ఆరోగ్యం వంటి సమగ్ర వికాసంపై చర్చించారు. హెూలిస్టిక్ (ప్రోగ్రెస్ కార్డులు) పంపిణీ: విద్యార్థుల యొక్క సమగ్ర ప్రగతి నివేదికలను హెూలటికెక్ట్ (ప్రోగ్రెస్ కార్డ్స్) తల్లిదండ్రులకు అందజేసి, వారి పిల్లల పురోగతిని వివరించారు. అసెస్‌మెంట్ బుక్‌లెట్‌ల వివరణ: కొత్తగా ప్రవేశపెట్టిన అసెస్‌మెంట్ బుక్‌లెట్‌ల ద్వారా పరీక్షలలో విద్యార్థుల పనితీరును, వారు ఏ నైపుణ్యాలలో వెనుకబడి ఉన్నారో తల్లిదండ్రులకు స్పష్టంగా తెలియజేశారు. ఆరోగ్య కార్డులు మరియు సంరక్షణ: విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ కార్డులను (హెల్త్ కార్డ్స్) పంపిణీ చేసి, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వాటికి తగిన చికిత్స అందించడానికి ఆరోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకునేలా అవగాహన కల్పించారు. లీప్ యాప్ వినియోగంపై సూచనలు: తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో లీప్ యాప్ ఇన్‌స్టాల్ చేయించి, దాని ద్వారా పిల్లల హాజరు, పురోగతి వివరాలను తెలుసుకునే విధానాన్ని వివరించారు. సామాజిక అంశాలపై అవగాహన: గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంటింగ్, మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన వంటి వీడియోలను తల్లిదండ్రులకు చూపించి, వారి పిల్లల భద్రత మరియు మంచి పెంపకం గురించి దిశానిర్దేశం చేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం: పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ ఏం సి) సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలు మరియు ప్రజాప్రతినిధులను ఈ సమావేశానికి ఆహ్వానించి, పాఠశాల అభివృద్ధికి వారి సహకారం కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ నెట్టెం సత్యనారాయణ సర్పంచ్ మట్టా అప్పలనర్స , సామాజిక సేవకులు కన్నం రమణారావు నారాయణరావు ఆంగన్‌వాడీ టీచర్ తులసి గారు, ఎ ఎన్ ఏం రేష్మా అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరై కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు.

## పండగ వాతావరణం లో మెగా పేరెంట్స్ టీచర్స్ డే



**రావికమతం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ గోకివాడ రమణ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, విద్యా స్థాయి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు దృష్టికి పాఠశాల సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిటీ సహపంక్తి భోజనాలు చేశారు.

# విద్యార్థులకు మొదటి గురువు తల్లిదండ్రులే..

**– ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

**– ప్రభుత్వ పాఠశాలల్లో అట్టహాసంగా ఆత్మీయ సమావేశాలు**

**– ఉత్సాహంగా విద్యార్థుల ఆటపాటలు**

దేవరాపల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ : విద్యార్థులకు ఉపాధ్యాయుల కంటే మొదటి గురువులు తల్లిదండ్రులేనని వారి భవిష్యత్తు పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు అట్టహాసంగా నిర్వహించారు. తెనుగుపూడి గురుకుల పాఠశాల, దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ సమావేశాలకు ఎమ్మెల్యే బండారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సహకారం అవసరమన్నారు. తమ పిల్లలు ఏ రంగంలో రాణిస్తారో గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించినట్లయితే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినట్లు అవుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులు మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలలకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది అపూర్వ స్వాగతం పలికారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల



విద్యార్థులు చేసిన నృత్యరూపకం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీ. లక్ష్మీదేవి,ఎస్ ఐ వి. సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ ఉమా,వి. ఉషారాణి, ఈఓ అనంత ఉమాదేవి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి రాధ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, చల్లా నానాజీ, విద్య కమిటీ చైర్మన్ లు వారధి దేముళ్ళు, వంజంగి సూర్యనారాయణ, గుల్లిపల్లి మురళి, బంధం అప్పలరాజు, గుల్లిపల్లి అర్జునరావు, కిలాడీ జ్యోలా, చల్లా తాతయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు పట్ల ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి



**వి మాడుగుల, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో తాటిపర్తి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలిక ల 3. 0 మెగా పేరెంట్స్ మీటింగ్ లో ఎంపీడీవో కొంకే అప్పారావు హెచ్ఎం ఎస్ రమాదేవి స్కూల్ కమిటీ చైర్మన్ ఓనుము రాజ్యలక్ష్మి వార్డెన్ గంగాభవాని పాఠశాల సిబ్బంది విద్యార్థి తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శి ఏ ఎన్ ఎం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ రమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా పిల్లలకు చదువు పట్ల బాధ్యత వహించాలని ఆమె అన్నారు విద్యార్థుల ప్రవర్తన సామాజిక నైపుణ్యాలు బావో ద్వే గ సమతుల్యత శారీరిక ఆరోగ్యంవంటి సమగ్ర వికాసం పై చర్చించారు పిల్లలు బాగా చదువు కొని ఉన్న త స్థాయికి ఎదగాలని ఆమె అన్నారు పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థి తల్లిదండ్రుల సహకారం కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ మెంబర్స్ తల్లిదండ్రులు సచివాలయం సిబ్బంది టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రికార్డుల్లో తప్ప భౌతికంగా కనిపించడం లేదా...

**– రాంబిల్లి ఎం.పి.డి.ఓ. పై చర్యలు తీసుకోవాలి...**

**– విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ నారాయణమూర్తికు – నానేపల్లి సన్యాసిరావు ఫిర్యాదు...**



అచ్చుతాపురం డీసంబర్ 5 మేజర్ న్యూస్.. అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం పంచాయతీ ప్రభుత్వ రికార్డుల్లో తప్ప భౌతికంగా కనిపించడం లేదా విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ నారాయణమూర్తికు దీనిపై విచారణ జరిపాలంటూ రాంబిల్లి మండలం, అప్పారాయుడుపాలెం గ్రామస్తులు నానేపల్లి సన్యాసిరావు ఈ మేరకు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నానేపల్లి సన్యాసిరావు మాట్లాడుతూ 2020లో మా అప్పారాయుడుపాలెం గ్రామం, భోగాపురం గ్రామం అధికారికంగా అప్పారాయుడుపాలెం పంచాయతీగా ఏర్పడినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యాలయం లేదు, పంచాయతీ కార్యదర్శి నియామకం లేదు, కనీసం పంచాయతీ కార్యాలయం పేరుతో బోర్డు కూడా లేదని అన్నారు. అప్పారాయుడుపాలెం గ్రామ పంచాయతీ ప్రాథమిక స్థాపన, నిర్వహణ పట్ల రాంబిల్లి అధికారుల నిర్లక్ష్యం కారణమని ఆరోపించారు. అప్పరాయుడుపాలెం పంచదార్ల పంచాయతీ నుండి విభజించబడిందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 13-01-2020 తేదీన ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ జీవో కూడా జారీ చేసిందని అన్నారు. 2020 సంవత్సరం నుండి అప్పారాయుడుపాలెం ప్రత్యేక పంచాయతీగా అన్ని రికార్డులలో పరిగణించబడుతోంది, ప్రత్యేక గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతా అచ్యుతాపురంలోని యూనియన్ బ్యాంక్ 04-12-2021 తెరవబడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 15వ ఆర్థిక సంఘం కింద గ్రాంట్లతో సహా ఈ బ్యాంక్ ఖాతాకు జమ చేయబడ్డాయని, 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి అప్పారాయుడుపాలెం పంచాయతీ కోసం ఆడిట్-నివేదికలు తయారు చేయబడ్డాయని అన్నారు. పైన చెప్పిన ఈ అధికారిక చర్యలు కాగితంపై ఉన్నప్పటికీ, పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని అన్నారు. పంచాయతీ ఏర్పాటు కానీ, పూర్తి స్థాయి కార్యదర్శి నియామకం చేపట్టలేదని, కనీసం పంచాయతీ పేరుతో బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం అత్యంత దయనీయమని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో, పంచాయతీ కార్యదర్శి నియామకంలో పంచాయతీ నేమ్ బోర్డ్ను ఏర్పాటు చేయడంలో తీవ్రమైన పరిపాలనా నిర్లక్ష్యం వహించినందుకు రాంబిల్లి ఎం.పి.డి.ఓ. పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అప్పారాయుడుపాలెం పంచాయతీని అభివృద్ధి చేసే విధంగా చూడాలని విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి వారిని కోరునట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఈఓ నారాయణమూర్తి మాట్లాడుతూ తొందరగా పంచాయతీ సెక్రెటరీ, నేమ్ బోర్డ్ ని, పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విధంగా చూడాలని రాంబిల్లి ఎంపీడీవోకి తెలిపారు.

## మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




**పాయకరావుపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆత్మీయ సమావేశంలో పెద్దలు విద్యార్థులకు విలువైన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు,జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు, కక్కల శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు,పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగం చిన్న,విద్యార్థుల తల్లి తండ్రులు,విద్యావేత్తలు పాల్గొన్నారు.

# మాతా,శిశు మరణాలపై త్రైమాసిక సమీక్షా సమావేశం

**– డీఎం అండ్ హెచ్ఓ హైమావతి**



**అనకాపల్లి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎం. హైమవతి ఆధ్యక్షతన మాతాశిశు మరణాలపై త్రైమాసిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1 ఆగష్టు 2025 నుండి 31 అక్టోబర్ 2025 వరకు జిల్లాలో జరిగిన మాత్రు మరణాలు, శిశు మరణాలు, 1 –5 సంవత్సరాల లోపు పిల్లల మరణాల పై సబ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండవ త్రైమాసికానికి సంభందించి 4 మాతృ మరణాలు, 6 శిశు మరణాల పై సమీక్ష నిర్వహించగా మాతృ మరణాలకు గల కారణాలు, గర్భదారణ కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదకర లక్షణాలను ముందుగా గుర్తించలేకపోవుటగా గుర్తించామన్నారు. నవజాత శిశు సంరక్షణ, బాలింత సంరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి, ప్రజల ప్రాణాల భాద్యత వైద్యాధికారుల పైవున్నదని, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారిణి హైమావతి సూచించారు. దీనికి సంబంధించిన జిల్లాలోని వైద్యాధికారులు, క్షేత్రస్తాయి సిబ్బంది హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డీఐఓ డాక్టర్ చంద్ర శేఖర్ దేవ్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వీర జ్యోతి, డీపీఎంఓ డాక్టర్ ప్రశాంతి, జిల్లా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ కృష్ణారావు, గణాంక అధికారి రామచంద్ర రావు, కేజీహెచ్ నుండి గైనకాలజిస్ట్, పీడియాట్రీషన్, ప్రైవేటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముసగపాక లో భూసార పరీక్షలు




**మునగపాక, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ( ఆత్మ ),వ్యవసాయ శాఖ నానోయూరియా పై శిక్షణ కార్యక్రమం శుక్రవారం మండల వ్యవసాయ అధికారిని జోష్నా కుమారి అధ్యక్షతన నిర్వహించారు,ఈ కార్యక్రమానికి అతిథిగా వ్యవసాయం సహాయ సంచాలకుల సిహెచ్. సుబ్రమణ్యం మాట్లాడుతూ ఒక ఎకరాకు 500 చొప్పున నానో యూరియా స్ప్రే చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైతులు ఈ నానో యూరియా స్ప్రే చేసుకోవడం వలన వరి పొలం పైరు పచ్చగా ఉంటుందని తెలిపారు, ఈ నానో యూరియా స్ప్రే చేయడం వలన వరి పొలం వేపుగా పెరుగుతుందని ఈ నానో యూరియా 500 ఖరీదు 225/–రూపాయలని తెలిపారు, ఈ నానో యూరియా ని అన్ని రకాల పంటలకు వాడుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ నానో యూరియా పశుగ్రాసం మరియు గడ్డి కి స్ప్రే చేయడం వలన గడ్డి పచ్చగా వేపుగా పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ మాట్లాడుతూప్రతి రైతు కూడా భూసార పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు, మనిషికి రక్త పరీక్ష ఎంత అవసరమో భూమికి భూసార పరీక్ష కూడా అంతా అవసరమని తెలిపారు, భూసార పరీక్ష చేసుకోవడం వలన భూమిలో ఉన్న పోషకాలు విలువలు తెలిస్తే అని తెలిపారు, భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు యాజమాన్యం చేపట్టివచ్చని ఈ సందర్భంగా తెలిపారు మండల వ్యవసాయ అధికారి జోష్నకుమారి మాట్లాడుతూ.. రబీ పంటకు కావలసిన మినుములు, పెసలు మీ దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న రాయితీలు,పథకాల గురించి రైతులకు వివరించారు. పతి రైతు రబీ ఈ పంట నమోనా తప్పనిసరిగా చేసుకోవాలని, ఈ పంట నమోదు వలన రైతుకు చాలా ఉపయోగాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు,. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పద్మిని, గ్రామ వ్యవసాయ సహాయకులు లలిత కుమారి, గ్రామ రైతు నాయకులు నాగ సుర అప్పారావు, విల్లూరి నర్సింగరావు, గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లితండ్రుల భాగ్యస్వామ్యం కీలకం

**నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు**



**నర్సీపట్నం, డిసెంబరు 6, మేజర్‌న్యూస్:** విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు అన్నారు. నాతవరం మండలం మర్రిపాలెం కస్తూరిబాయి బాలికల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల చదువు, ప్రవర్తన, హాజరు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో తల్లిదండ్రులు పాఠశాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. బాలికల విద్యకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేసినప్పుడు ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాలను సాధించగలడని చెప్పారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ భవాని, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం లో ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్

**– ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు**

**– ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్**

**నర్సీపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ గారి ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సిబ్బంది సమక్షంలో ఈ రోజు ఉదయం నర్సీపట్నం టౌన్ పరిధిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం పట్టణంలో నిర్వహించారు. ప్రజల రాకపోకలు సాఫీగా, సురక్షితంగా ప్రమాదాలు జరగకుండా సుఖ ప్రయాణం సాగేందుకు మైక్ ద్వారా మరియు ప్రత్యక్ష అవగాహన సదస్సుల ద్వారా క్రింది సూచనలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ తెలియజేశారు. ప్రజలు రోడ్లపై వాహనాలు ఎక్కడబడితే అక్కడ నిలపరాదు అని తెలిపారు.నర్సీపట్నం టౌన్ లో ట్రాఫిక్ కు అంతరాయం కలిగే విధంగా కార్లు, ఆటోలు, బైకులను రోడ్డుపై నిలపరాదు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా సంబంధిత వాహనాలను సీజ్ చేసి, తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భారీ వాహనాల ప్రవేశ నిషేధం ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ వాహనాలు నర్సీపట్నం టౌన్ లోకి ప్రవేశించుటకు అనుమతించబడవు తెలిపారు. ఇది ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా తప్పనిసరిగా అమలు పరచడం జరిగిందని తెలిపారు .ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బైక్‌పై ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్పులు చేసి అధిక శబ్దం చేసే వాహనాలు అటు వంటి ప్రమాదకర డ్రైవింగ్ చేసినా వారి వాహనములు సీజ్ కేసులు నమోదు చేస్తామని తల్లిదండ్రులు పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు.పట్టణంలో రోడ్లపై ఇరువైపులా విచ్చలవిడిగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని వాటి వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు తెలిపారు. తోపుడు బళ్ళ యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మెయిన్ రోడ్లపైకి పెట్టి అమ్మరాదు. అలాగా అమ్మి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. నర్సీపట్నం టౌన్ పోలీసు శాఖ ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా భావిస్తూ ఈ చర్యలను అమలు పరుస్తోంది. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసు శాఖకు సహకరించగలరని నర్సీపట్నం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ ప్రజలకు మనవి. చేశారు



# పిల్లల భవిష్యత్తు కోసం తల్లితండ్రులు రోజుకు పది నిమిషాలైనా కేటాయించండి

**: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**




**నర్సీపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ బిజీ లైఫ్ లో కూడా కనీసం రోజుకు పది నిమిషాల సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హితవు పలికారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా, గోలుగొండ మండలం, జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన “మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మనిషి జీవితంలో విద్య చాలా ముఖ్యమని, చదువు ఉన్నవాడికి, లేనివాడికి ఆలోచనా విధానంలో చాలా తేడా ఉంటుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డలు చదువులో రాణించాలన్నదే తన తపన అని, అందుకే నర్సీపట్నంలో 1983 నుండే హైస్కూళ్లు, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వంటి విద్యాసంస్థలను తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. పిల్లల చదువు బాధ్యత కేవలం టీచర్లదే కాదని, టీచర్లు 50 శాతం విద్యాబుద్ధులు నేర్పిస్తే, మిగతా 50 శాతం బాధ్యత తల్లిదండ్రులదేనని ఆయన స్పష్టం చేశారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలను స్కూల్ కు పంపించి తమ బాధ్యత తీరిపోయిందని అనుకుంటున్నారని, అది సరైన పద్ధతి కాదన్నారు. తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా, ఉదయం లేదా సాయంత్రం పిల్లలను దగ్గర కూర్చోబెట్టుకుని.. చదువు ఎలా సాగుతోంది? ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు? అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇంట్లో పిల్లలు చదువుకునే సమయంలో టీవీలు చూడవద్దని కోరారు. విద్య అంటే కేవలం మార్కులు, ర్యాంకులు కాదని.. మంచి విలువలతో కూడిన బాధ్యతను నేర్పించడమే నిజమైన విద్య అని అన్నారు. మార్కులు పరీక్షలను పాస్ చేయిస్తాయి, కానీ విలువలు జీవితాన్ని పాస్ చేయిస్తాయని హితవు పలికారు. పిల్లలపై ఒత్తిడి తీసుకురావద్దని, వారికి డాక్టర్, ఇంజనీర్, టీచర్, స్పోర్ట్స్ ఇలా ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగంలోనే ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులకు శారీరక దృఢత్వం కూడా ముఖ్యమని, ఇందుకోసం స్థానికంగా ఉన్న 8 హైస్కూల్స్ లో ప్లే గ్రౌండ్స్అ భివృద్ధికి, క్రీడా సామగ్రికి అవసరమైన సహాయం అందిస్తానని స్పీకర్ గారు హామీ ఇచ్చారు. నేటి విద్యార్థులు అమెరికా, లండన్ వంటి దేశాల్లో రాణిస్తున్నారని, మన పిల్లలు కూడా ప్రపంచ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను స్పీకర్ గారు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర, ఎమ్మార్వో రామారావు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అడిగర్ల నాని బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ వేణు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో వాహనాలు తనిఖీలు



**దేవరాపల్లి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో కాశీపురం వద్ద ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం వాహన తనిఖీలు జరిగాయి. సిబ్బందితో కలిసి ఎస్ఐ వాహనదారుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు.ఎస్ ఐ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని. రహదారి నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

# తల్లిదండ్రుల కన్న కలలు నెరవేర్చండి

**- పాతర్లపల్లి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం పాతర్లపల్లి జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ఎచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజల్వన చేసి అక్కడ ఉన్న దేశ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంకల్ప బలం ఉంటే సాధించలేనిది ఏమి లేదుని, ఆ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలని, తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేసేలా విద్యార్థులు గొప్పగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డి సి ఎం స్ చైర్మన్ అవినాష్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గురజాపు రాము, పిన్నింటి బానోజీ నాయుడు,బస్వా గోవిందరెడ్డి, అనంత్ మహంతి, దన్నాన రవీంద్ర,మైలపల్లి పోలీస్, సుంకర ధనుంజయ్,గొర్లె సాయిదీప్, మీసాల మౌళిశ్వరరావు, మీసాల చిన్నప్పయ్య,కరాటే లక్ష్మణ్,సూరాడ రాముడు, ఎంపీడీఓ, తహసీల్దార్, మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే మోడల్ స్కూల్లో ఘనంగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం



**పరవాడ, డిసెంబర్ 5 ,మేజర్‌న్యూస్:** విద్యార్థుల చదువు గురించి తల్లిదండ్రులు తెలుసుకోనేందుకు టీచర్స్, పేరెంట్ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ మల్లిక అన్నారు. శుక్రవారం మండలంలో గల పెద ముసిడివాడ ఆర్కే మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో టీచర్స్ పేరెంట్స్ 3.0 మీటింగ్ ఘనంగా నిర్వహించారు. టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా పాఠశాలను వివిధ ఆకృతులతో అలంకరించి ఆహుతులను అలరించే విధంగా చక్కటి బోర్డులను ఏర్పాటు చేసి వాటిపై చిత్రాలతో విద్యార్థులు అలంకరించారు. పాఠశాల ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం విద్యార్థుల తల్లిదండ్రులు ను ఎంతగానో ఆకర్షించింది. విద్యార్థులు వివిధ కళాకృతులను తయారు చేయటానికి పాఠశాల ఉపాధ్యాయులు చేసిన కృషిని అందరూ అభినందించారు .తమ విద్యార్థులకు అత్యున్నత విద్యాబోధన అందిస్తున్న ఆర్కే మోడల్ స్కూల్ యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్ మల్లికకు పలువురు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. టీచర్స్ పేరెంట్స్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పిన ప్రతి విషయాన్ని ఉపాధ్యాయులు నమోదు చేసుకుని వాటిని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. చదువులో వెనకబడిన విద్యార్థుల ను మరింతగా ముందుకు తీసుకువెళ్లేందుకు తాము చేస్తున్న ప్రతిపాదనలను వారికి ప్రత్యేకంగా నేర్పిస్తున్న విద్యాబోధనపై ఉపాధ్యాయులు సమావేశానికి హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఏ జోష్ణ, ఎం శైలజ, బి మంగ, బి సంజీవిని, బి దీపిక, ఇ ఇందు, ఎస్ గణపతి, రాజ్ కుమార్, ఎం సుగుణ, ఈ జాహ్నవి ,జగదీష్ చంద్ర దాస్, జి ప్రత్యూష, బి జాన్ డేవిడ్ తదితరులతో పాటు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య చట్టం 2002” సమర్థవంతమైన అమలుపై శిక్షణ



**విజయనగరం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా పూల్‌బాగ్ ఫారెస్ట్ కాంప్లెక్స్‌లోని వనచేతన సమావేశ మందిరంలో 2025 డిసెంబర్ 5వ తేదీ ఉదయం నుండి సాయంత్రం వరకు జీవవైవిధ్య నిర్వహణ కమిటీ సభ్యులు మరియు ఇతర భాగస్వాములకు “జీవవైవిధ్య చట్టం 2002” సమర్థవంతమైన అమలుపై ఒక రోజు శిక్షకుల శిక్షణ టి ఓటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు చైర్‌పర్సన్ నీలయపాలెపు విజయకుమార్ మరియు సభ్య కార్యదర్శి పి. రామకృష్ణ. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, జీవవైవిధ్య నిర్వహణ కమిటీ బిఎంసిసభ్యులు మొత్తం 100 మందికి పైగా పాల్గొన్నారు. గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో జీవవైవిధ్య సంబంధిత నిర్వహణ అంశాలు, విధులు మరియు బాధ్యతలు, కార్యాచరణ ప్రణాళికలు, వాటి అమలు, ఔషధ మొక్కలు, వ్యాపార యోగ్యమైన జీవ వనరులు, సంరక్షణ చర్యలు మొదలైన అంశాలపై వక్తలు పాల్గొని ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో బి. జానకి రావు, రిటైర్డ్ డి ఎఫ్ ఓ ప్రాంతీయ జీవవైవిధ్య సమన్వయకర్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు. ఎల్. భీమయ్య, రిటైర్డ్ పీఎఫ్ ఓ ప్రాంతీయ జీవవైవిధ్య సమన్వయకర్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు. ఆర్. శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ, రాజమహేంద్రవరం. కె.వి.వి.ఎల్.ఎన్. దేవి, సైన్స్ టీచర్, జెడ్.పి. హైస్కూల్, విజయనగరం. డాక్టర్ కె. తేజేశ్వర రావు, ప్రధాన శాస్త్రవేత్త, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిశోధనా కేంద్రం, వీరితో పాటు, ప్రాంతీయ జీవవైవిధ్య సమన్వయకర్త, రాజమహేంద్రవరం వి. సత్యప్రసాద్ గారు మొత్తం కార్యక్రమాన్ని సమన్వయం చేసి, విజయవంతం చేయడంలో భాగమయ్యారు. పాల్గొన్న సభ్యుల నుండి అభిప్రాయం చాలా బాగుంది. మరియు భాగస్వామ్య ధృవపత్రాలు ఆర్ కొండల రావు జిల్లా అటవీ అధికారి, విజయనగరం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి. జానకి రావు,రిటైర్డ్ డీఎఫ్ ఓ/ప్రాంతీయ జీవవైవిధ్య సమన్వయకర్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు-అమరావతి, విశాఖపట్నం తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 79 వ వార్డులో డ్రై డే ఫ్రైడే

**పరవాడ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** 79 వ వార్డు పరిధి లంకెలపాలెం గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు డ్రై డే ఫ్రైడే వల్ల ఉపయోగాలు తెలియపరిచారు. ముఖ్యంగా మన ఇంటిలో చెత్తను క్లాక్ వెహికల్ కు ఇవ్వాలని, పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫార్మాసిటీ కార్మికులకు అద్దెకి ఇచ్చే ఓనర్స్ తమ ఇంటిని పర్యవేక్షణలో ఉంచుకోవాలని, తడి పొడి మరియు ప్రమాదకరమైన చెత్తను వేరు చేసి ఇవ్వాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వలు లేకుండా డెంగీ దోమ తయారు కాకుండా నివారించాలని అలాగే మరుగుదొడ్ల నుండి బయటకు వెళ్లే నీరు పైపులకు దోమ బయటకు రాకుండామెస్సులు ఏర్పాటు చేసుకోవాలని, వాడిన కొబ్బరి బొండాలు, టైర్లు పరిసరాల్లో లేకుండా చూసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ కోటేశ్వరావు , మలేరియా ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు , వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు , గ్రామ నాయకులు ఎర్ర కోటేశ్వరరావు , దాసరి రామారావు , సెలబ్రిటీ రామారావు , సర్వసిద్ధి సన్యాసి రాజు , గుర్రం నాయుడు, గుర్రం శంకర్రావు , సురపునేని శ్రీనివాసరావు , గౌరుపూటి దేవుడు గారు, అధిక సంఖ్యలో మహిళలు, సానిటరీ సిబ్బంది, మలేరియా సిబ్బంది, సచివాలయాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనానికి వంట షెడ్ నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది శ్రీ కేఏడి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారీకి అనువైన వంటశాల ను నిర్మించాలని భోజన నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వడ్డాది విచ్చేసిన ఎమ్మెల్యే రాజుని మధ్యాహ్నం భోజనం కార్మికులు కలిసి వినతి పత్రం సమర్పించారు.వర్షాకాలంలో వంటలు తయారు చేయడానికి ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇటు హైస్కూలు అటు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భోజనాలను తయారు చేస్తున్నామన్నారు.వంట షెడ్డు లేక ఆరుబయటే వంటలు తయారు చేస్తున్నామన్నారు.తరచూ ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యేకి మొరపెట్టుకున్నారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే రాజు విశాఖ డెయిరీ యాజమాన్యంతో మాట్లాడి వంటకు అనువైన రీతిలో రేకుల షెడ్డు నిర్మాణం చేపడతామని వారికి హామీ ఇచ్చారు.

## ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

**- ఎమ్మెల్యే రాజు**

**- భారీగా పార్టీలోకి వలసలు**



**రావికమతం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో హాబీలు ఇచ్చినా సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నామని చోడవరం ఎమ్మెల్యే కే జె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండలంలో చిన పాచిల గ్రామంలో నూతనంగా నిర్మించిన తరగతి బాణం ప్రారంభించేందుకు ఆయన శుక్రవారం రాత్రి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఉచిత బస్సు ప్రయాణం, పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. విడతల వారీగా కాకుండా ఒక్కసారే వెయ్యి రూపాయలు పెంచి 4వేల రూపాయలు పెన్షన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో టిడిపి కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ గ్రామంలో అభివృద్ధికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం చిన పాచిల పంచాయతీలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 52 మంది కార్యకర్తలు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు ఆధ్వర్యంలో టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నట్టు ప్రకటించారు వీరందరికి ఎమ్మెల్యే రాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండ నాయుడు చిన పాచిల సహకార సంఘం అధ్యక్షులు నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.